ప్రో॥ యెనుముల చిరంజీవి
8985919087
8096949006
9133886993
YVR ఫామ్స్ నాటుకోళ్ళు & కౌజు పిట్టలు
హోల్‌సేల్ వ్యాపారం
ఆసిల్ నాటుకోడి పిల్లలు, కడక్‌నాథ్ గిన్నెకోడి, కౌజు పిట్టలు, టర్కి పిల్లలు అమ్మబడును.
యూనియన్ బ్యాంక్ ఎదురు, పొన్నపల్లి, చెరుకుపల్లి (మం), బాపట్ల జిల్లా.
కె.వి.పి. కాలనీ ఎదురు, లాల్‌పురం రోడ్, చుట్టుగుంట, గుంటూరు.
పవర్ గ్రిడ్ ప్రక్కన, మటన్ షాపుల దగ్గర, నున్న, విజయవాడ.
ఆర్డరుపై డోర్ డెలివరి సౌకర్యం కలదు.

ప్రజా చైతన్యమే...
# లక్ష్యం
తెలుగు దినపత్రిక

లక్ష్యం విలేఖరులు కావలెను లక్ష్యం TV NEWS
లక్ష్యం దిన పత్రిక 13 వసంతాలు పూర్తిచేసుకొని 14 వ వసంతంలో అడుగిడిన నేపథ్యంలో " తెలుగు రాష్ట్రాల్లో అపార అభిమానం పొంది ఎందరో పాఠకుల మానస పుత్రికగా వెలుగొందుతున్న లక్ష్యం తెలుగ దిన పత్రికకు"
తెలుగు రాష్ట్రాల్లో జిల్లా వారీగా బ్యూరో ఇంచార్జీలు కావలెను.
లక్ష్యం మాస పత్రికకు & లక్ష్యం టీవి కి జిల్లాలవారీగా బ్యూరో ఇంచార్జీలు కావలెను.
ప్రజా చైతన్యమే... లక్ష్యం తెలుగు దినపత్రిక
జనరల్ మేజర్, లక్ష్యం గ్రూప్ ఆఫ్ మీడియా
సంప్రదించవలసిన మొబైల్ నెంబర్ : 7093410700

ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010
Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.
సంపుటి:1 సంచిక:223 సోమవారం 6-10-2025 పేజీలు : 8 వెల: 3/-

LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only

## రాష్ట్రంలో నకిలీ మద్యాన్ని
# ఉపేక్షించేది లేదు



- ప్రజల ప్రాణాలకు చేటు చేసే నకిలీ మద్యంపై ఉక్కుపాదం మోపండి
- ములకలచెరువు నకిలీ మద్యం వ్యవహారంలో నిందితులపై కఠిన చర్యలకు సీఎం చంద్రబాబు ఆదేశం
- నిష్పక్షపాతంగా దర్యాప్తు జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్న సీఎం

**అమరావతి, అక్టోబరు 5 : లక్ష్యం న్యూస్**

రాష్ట్రంలో నకిలీ మద్యాన్ని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని, ప్రజల ప్రాణాలకు చేటు చేసే నకిలీ మద్యంపై ఉక్కుపాదం మోపాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు ఆదేశించారు. అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లి నియోజకవర్గం ములకలచెరువులో నకిలీ మద్యం వ్యవహారంలో నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులకు స్పష్టం చేశారు. ఈ వ్యవహారంలో నిష్పక్షపాతంగా దర్యాప్తు చేయాలని ఆదేశించారు. నకిలీ మద్యం వ్యవహారంపై ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా, ఎన్‌ఫోర్సుమెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ, ఎక్సైజ్ కమిషనర్ శ్రీధర్‌తో ఆదివారం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సమీక్షించారు. ఇందులో భాగంగా ములకలచెరువు నకిలీ మద్యం వ్యవహారంపై అధికారులు ముఖ్యమంత్రికి వివరాలు తెలిపారు. ములకలచెరువులో జరిపిన ఎక్సైజ్ శాఖ తనిఖీల్లో ముందుగా కొందరు వ్యక్తులు నకిలీ మద్యం బాటిళ్లతో పట్టుబడ్డారని..., వారిని విచారించి సేకరించిన సమాచారం అధారంగా ములకలచెరువు గ్రామంలో సోదాలు నిర్వహించామని అధికారులు సీఎంకు వివరించారు. ములకలచెరువు సమీపంలోని కదిరినత్తునికోట గ్రామంలో నిర్వహించిన తనిఖీల్లో నకిలీ మద్యం తయారీ కేంద్రం బయటపడిందని అధికారులు సీఎంకు తెలియజేశారు. నకిలీ మద్యం తయారు చేస్తున్న 14 మందిని గుర్తించి 10 మందిని అరెస్టు చేశామని అధికారులు తెలిపారు. అలాగే, ఫేక్ లేబుల్స్, వివిధ బ్రాండ్ల నకిలీ మద్యం బాటిళ్లను కూడా స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. ఎ1గా అద్దేపల్లి జనార్ధన్ రావు అనే వ్యక్తిని గుర్తించామని అతనికి విజయవాడలో ఒక బార్ లైసెన్సు ఉందని ముఖ్యమంత్రికి తెలిపారు. నకిలీ మద్యం దందాకు ములకలచెరువుకు వచ్చాడని తెలిపారు. ఇక్కడ తయారైన మద్యాన్ని పెద్దతిప్పసముద్రంలోని ఆంధ్రా వైన్స్, ములకలచెరువులోని రాక్ స్టార్ వైన్స్‌లో విక్రయించినట్టు తెలిపారు. ఈ నకిలీ మద్యం తయారీలో ఇతనే ప్రధాన నిందితుడని, తమిళనాడుకు చెందిన నలుగురు వ్యక్తులను, ఒడిశాకు చెందిన వారిని కూడా నియమించుకున్నాడని తెలిపారు. నకిలీ మద్యం సరఫరాకు ఓ డ్రైవర్‌ను కూడా నియమించుకున్నట్టు వివరించారు. అద్దేపల్లి జనార్ధన్ రావు సూచనల మేరకు నకిలీ మద్యం తయారు చేస్తున్న అంశాన్ని మిగతా నిందితులు అంగీకరించారని సీఎంకు తెలియజేశారు. నకిలీ మద్యాన్ని విక్రయించిన రాక్ స్టార్ లైసెన్స్ టి రాజేష్ అనే వ్యక్తి పేరిట ఉందని, రాజేష్‌కు సంబంధించిన వాహనంలోనే నకిలీ మద్యం రవాణా చేస్తుంటే తాము పట్టుకున్నట్టు తెలిపారు. రెండు వైన్ షాపులపైన సోదాలు నిర్వహించి, సీజ్ చేశామని తెలిపారు. ప్రధాన నిందితుడు జనార్ధన్ రావు ప్రస్తుతం విదేశాల్లో ఉన్నట్టు గుర్తించామని అధికారులు వివరించారు. ఈ వ్యవహారంపై పూర్తిస్థాయి దర్యాప్తు చేస్తున్నామని ఎక్సైజ్ అధికారులు సీఎంకు తెలిపారు. స్థానిక నాయకుడు జయచంద్రారెడ్డి పాత్రపై కూడా సమగ్ర విచారణ చేస్తున్నామని పోలీసులు తెలిపారు. ఒక ప్రణాళికతో అద్దేపల్లి జనార్ధన్ రావు ఏర్పాటు చేసిన ఈ లిక్కర్ తయారీ కేంద్రానికి కొందరు స్థానికుల సహకారం కూడా ఉన్నట్టు గుర్తించామని అధికారులు వివరించారు. ఏ1 జనార్ధన్ రావు, ఏ2 కొట్టూరాజు, ఏ5 పి రాజేష్, ఏ12 కె శ్రీనివాసరావులును అరెస్టు చేయాల్సి ఉందని అధికారులు వివరించారు. ఆర్థిక లావాదేవీలతో పాటు నకిలీ మద్యాన్ని ఎక్కడెక్కడకు సరఫరా చేశారన్న అంశాన్ని లోతుగా దర్యాప్తు చేస్తున్నామని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ దీనిపై అన్ని కోణాల్లో విచారణ జరిపి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నిందితులు ఎంతటి వారైనా వదలొద్దని సీఎం స్పష్టం చేశారు.

## మాస్టర్ ప్లాన్ తో దివ్య క్షేత్రంగా
# శ్రీశైలం ఆలయ అభివృద్ధి



- తిరుమల తరహాలో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేలా ప్రణాళికలు
- ఆలయ అభివృద్ధికి 2 వేల హెక్టార్ల అటవీ భూమి కేటాయించేలా కేంద్రానికి విన్నవించాలని నిర్ణయం
- శ్రీశైలం దేవాలయ సమగ్ర అభివృద్ధి ప్రణాళికలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష
- సమీక్షలో తన ఆలోచనల్ని పంచుకున్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- రాష్ట్ర పర్యటనకు రానున్న ప్రధాని మోదీతో ఆలయ అభివృద్ధిపై చర్చించనున్న ముఖ్యమంత్రి

**అమరావతి, అక్టోబరు 5 :లక్ష్యం న్యూస్**

శ్రీశైలంలోని శ్రీ భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి దేవస్థానాన్ని సమగ్రమైన మాస్టర్ ప్లాన్ తో దివ్య క్షేత్రంగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దేవాదాయశాఖ అధికారులను ఆదేశించారు. ఏటా లక్షల సంఖ్యలో భక్తులు వస్తున్నందున వారికి మెరుగైన సౌకర్యాలు కల్పించే ప్రణాళికలపై దేవాదాయ, అటవీశాఖ అధికారులతో సీఎం చర్చించారు. ఆదివారం క్యాంపు కార్యాలయంలో శ్రీశైలం దేవాలయ అభివృద్ధి ప్రణాళికలపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, దేవాదాయశాఖ, అటవీ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. జ్యోతిర్లింగం, శక్తి పీఠం రెండూ కలిగిన దివ్య క్షేత్రంగా వెలుగొందుతున్న శ్రీశైలం ఆలయ సమగ్రాభివృద్ధి పై సీఎం చర్చించారు. తిరుమల తరహాలోనే శ్రీశైల క్షేత్రాన్ని అభివృద్ధి చేసేలా కార్యాచరణ చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ సహా దేశవ్యాప్తంగా వేర్వేరు రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు ఈ క్షేత్రానికి వస్తున్న నేపథ్యంలో రద్దీకి తగ్గట్టు వారికి సౌకర్యాలు కల్పించాల్సి ఉందని ముఖ్యమంత్రి అన్నారు. దేవాలయ అభివృద్ధి కోసం 2 వేల హెక్టార్ల అటవీ భూమిని దేవాదాయశాఖకు కేటాయించేలా కేంద్ర అటవీ మంత్రిత్వశాఖకు విజ్ఞప్తి చేయాలని నిర్ణయించారు. అలాగే ఈ నెల 16 తేదీన ప్రధాని మోదీ శ్రీశైల మల్లిఖార్జున స్వామిని దర్శించు కొనేందుకు శ్రీశైలం రానున్న దృష్ట్యా ఆయనతో ఆలయ అభివృద్ధిపై చర్చించాలని సమీక్షలో నిర్ణయం తీసుకున్నారు. శ్రీశైల క్షేత్రానికి జాతీయ రహదారులను సైతం అనుసంధానించేలా ప్రణాళికలు చేయాలని సీఎం సూచించారు. డోర్నాల, సుండిపెంట, ఈగలపెంట తదితర ప్రాంతాల సమీపంలో ఉన్న జాతీయ రహదారులను దేవాలయానికి కనెక్టు చేసేలా చూడాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఆధ్యాత్మికంగా పర్యాటక ప్రాంతంగా, పర్యావరణ పరంగా శ్రీశైలాన్ని అభివృద్ధి చేసేలా ప్రణాళికలు ఉండాలని సీఎం పేర్కొన్నారు. దీనిపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందిస్తూ భక్తుల సంఖ్య ఏటేటా పెరుగుతున్న కారణంగా ఆలయ సమగ్ర అభివృద్ధికి సత్వర చర్యలు అవసరమని అన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి పెద్దఎత్తున భక్తులు వస్తున్న నేపథ్యంలో సౌకర్యాలను విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. అటవీ ప్రాంతంలో ఉన్న శబరిమల లాంటి దేవాలయాల్లో భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలను అధ్యయనం చేసి శ్రీశైల క్షేత్రాన్ని అభివృద్ధి చేద్దామని డిప్యూటీ సీఎం ప్రతిపాదించారు.

**రాష్ట్రంలో రెండో అతిపెద్ద దేవాలయంగా శ్రీశైలం అభివృద్ధి**

రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాలన్నీ అటవీ, గిరులపైనే ఉన్నాయని వారసత్వంగా వచ్చిన ఈ ఆలయాలను అభివృద్ధి చేసుకోవాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. తిరుమల తర్వాత అతిపెద్ద ఆలయంగా శ్రీశైలం అభివృద్ధి చెందుతున్న దృష్ట్యా భక్తులకు విస్తృతమైన సౌకర్యాలను కల్పించాల్సి ఉందని అన్నారు. ప్రస్తుతం శ్రీశైలంలో సరైన పార్కింగ్ సదుపాయాలు కూడా లేవని అన్నారు. భూమి అందుబాటులో లేకపోతే పెద్ద ఎత్తున వచ్చే భక్తులకు సరైన సౌకర్యాలను కల్పించలేమని.. ఈ నేపథ్యంలో అధికారుల బృందం ఢిల్లీ వెళ్లి అటవీ మంత్రిత్వశాఖకు ఈ అంశాలను వివరించాలని సూచించారు. ఆయా ఆలయాల పరిసర ప్రాంతాల్లో ఉన్న అటవీ ప్రాంతాలను కూడా రాష్ట్రప్రభుత్వం సంరక్షిస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. పచ్చదనం పెంపు, అటవీ ప్రాంతాల అభివృద్ధిపై ఇప్పటికే కార్యాచరణ అమలు చేస్తున్నామని అన్నారు. ఆలయ అభివృద్ధితో పాటు పర్యావరణ పరిరక్షణ కూడా సమాన స్థాయిలో చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. శ్రీశైలం పులుల అభయారణ్యంలో పులుల సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలని దీనికి ఓ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని సీఎం అటవీశాఖ అధికారులను ఆదేశించారు.

# ఏం స్కెచ్ వేశావ్ బాబూ..?



**తాడేపల్లి: లక్ష్యం న్యూస్**

అన్నమయ్య జిల్లాలో కల్తీ మద్యం సిండికేట్ వ్యవహారంపై వైయస్‌ఆర్‌సీపీ అధినేత వైయస్ జగన్ స్పందించారు. కల్తీ మద్యం కేసులో అసలు సూత్రధారులను కాపాడేందుకు సీఎం చంద్రబాబు స్కెచ్ వేసి.. ఆయన ఆదేశాల మేరకు రాత్రికి రాత్రే కేసు మార్చేశారని ఆరోపించారు. టీడీపీ నేతల సొంత ఆదాయాలకోసం ఇలా ప్రజల ఆరోగ్యంతో చెలగాటం న్యాయమేనా?' అని ప్రశ్నించారు. నకిలీ లిక్కర్ వ్యవహారంలోనూ రాష్ట్రాన్ని నంబర్ వన్‌గా తీర్చిదిద్దాలని చంద్రబాబు కంకణం కట్టుకున్నట్టున్నారు అంటూ విమర్శించారు.

**వైయస్‌ఆర్‌సీపీ అధినేత వైఎస్ జగన్ ట్విట్టర్ వేదికగా..**

'చంద్రబాబు.. మద్యానికి బ్రాండ్ అంబాసిడర్‌గా మారిన మీరు, ఇప్పుడు నకిలీ లిక్కర్ వ్యవహారంలోనూ రాష్ట్రాన్ని నంబర్ వన్‌గా తీర్చిదిద్దాలని కంకణం కట్టుకున్నట్టున్నారు. అన్నమయ్య జిల్లా ములకలచెరువులో మీ పార్టీ నాయకులు ఏకంగా కల్తీ మద్యం తయారీ ఫ్యాక్టరీయే పెట్టి సప్లై చేసిన ఘటన రాష్ట్రంలో మద్యం అక్రమాలకు నిదర్శనంగా నిలుస్తోంది. రాష్ట్రానికి సంపద పెరగడం సంగతేమోకాని, లిక్కర్ సిండికేట్లతో, నకిలీ మద్యం తయారీల ద్వారా, ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి మీ పార్టీ నాయకులు గడించిన అక్రమ సంపాదనను పైనుంచి కింది వరకూ వీరంతా పంచుకుంటున్నారు. వ్యవస్థీకృతంగా ఈ దందా కొనసాగుతోంది. మీ లిక్కర్ సిండికేట్లకు, గ్రామస్థాయి వరకూ విస్తరించిన బెల్టుషాపుల మాఫియాలకు, కల్తీ మద్యం వ్యాపారానికి అడ్డు రాకూడదనే ఉద్దేశంతోనే ఒక వ్యూహం ప్రకారం మీరు ప్రభుత్వ మద్యం దుకాణాలపై విష ప్రచారం చేశారు. ఉద్దేశపూర్వకంగా వాటిని తీసివేసి, వాటి స్థానంలో మీ సిండికేట్లకు అప్పగించారు. మద్యం దుకాణాలు టీడీపీ వాళ్లవే. బెల్టు షాపులు టీడీపీ వాళ్లవే. ఇల్లీగల్ పర్మిట్ రూమ్‌లు టీడీపీ వాళ్లవే. అక్రమ మద్యం తయారీ దారులు కూడా టీడీపీ నేతలే. వాళ్లు తయారుచేస్తారు, ఆ తయారు చేసిన దాన్ని మీ వాళ్లే, మీ షాపులద్వారా, మీ బెల్టు షాపుల ద్వారా అమ్ముతారు. అలా వచ్చిన డబ్బును వాటాలు వేసుకుని పంచుకుంటారు. రాష్ట్రంలో ప్రతి మూడు బాటిళ్లలో ఒకటి కల్తీ మద్యమేనన్న వార్తలు దిగ్భ్రాంతిని కలిగిస్తున్నాయి. లిక్కర్ వ్యవహారంలో మీ వ్యవస్థీకృత నేరాల ద్వారా ప్రజల ప్రాణాలకు తీవ్ర ప్రమాదం ఏర్పడ్డమే కాదు, ప్రభుత్వ ఖజానాకు రావాల్సిన డబ్బును మీరు దోచుకుంటున్నారు.

# కురుపాం, అనంతపురం ఘటనలపై
## మంత్రి సంధ్యారాణి, అధికారులతో
## మాట్లాడిన ముఖ్యమంత్రి చంద్రబాబు

**అమరావతి, అక్టోబరు 05: లక్ష్యం న్యూస్**



-కురుపాం గిరిజన బాలికల గురుకులంలో విద్యార్థులకు అస్వస్థతపై మంత్రితో మాట్లాడిన సిఎం చంద్రబాబు
- పదుల సంఖ్యలో విద్యార్థులు అనారోగ్యం పాలయిన ఘటనపై అధికార యంత్రాంగం తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్న ముఖ్యమంత్రి
- సిఎం ఆదేశాల మేరకు విశాఖ కేజీహెచ్ లో చికిత్స పొందుతున్న విద్యార్థుల వద్దకు వెళుతున్న మంత్రి సంధ్యారాణి
- పార్వతీపురం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకునేందుకు జిల్లా కలెక్టర్ తో పాటు గిరిజన సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు వెళుతున్నట్లు సిఎంకు వివరించిన మంత్రి సంధ్యారాణి
- అనంతపురంలో శిశు సంరక్షణ కేంద్రంలో పసిబిడ్డ మృతిపై మంత్రి సంధ్యారాణితో మాట్లాడిన సిఎం చంద్రబాబు
- రెండు ఘటనలపై విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశం

## సీఎం చంద్రబాబు చేతుల మీదుగా
# స్వచ్ఛతా అవార్డులు

- **21 కేటగిరిల్లో మున్సిపాలిటీలు, పంచాయితీలు, పారిశుద్ధ్య కార్మికులకు అవార్డులు ప్రదానం**
- **విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో స్వచ్ఛతా అవార్డుల ప్రదాన కార్యక్రమం**

**అమరావతి, అక్టోబరు 05: లక్ష్యం న్యూస్**

స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబు స్వచ్ఛతా అవార్డులు ప్రదానం చేయనున్నారు. స్వచ్ఛాంధ్ర లక్ష్యాల్లో ఉత్తమ పనితీరు కనపరిచిన సంస్థలు, వ్యక్తులు, ప్రభుత్వ శాఖలకు ఈ అవార్డులను ప్రదానం చేయనున్నారు. తుమ్మలపల్లి కళాక్షేత్రంలో రేపు సాయంత్రం 5 గంటలకు నిర్వహించనున్న స్వచ్ఛాంధ్ర అవార్డుల కార్యక్రమంలో భాగంగా వీటిని అందించనున్నారు. రాష్ట్రస్థాయి నుంచి గ్రామ స్థాయి వరకూ స్వచ్ఛతను పాటించటంలో అగ్రస్థానంలో ఉన్న మున్సిపాలిటీలు, గ్రామ పంచాయితీలకు అవార్డులు సీఎం చేతుల మీదుగా అందచేయనున్నారు. మొత్తం 21 కేటగిరీల్లో రాష్ట్రస్థాయిలో 69 అవార్డులను ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రదానం చేయనున్నారు. జిల్లా స్థాయిలో 1,257 అవార్డులు విజేతలకు అందించనున్నారు. స్వచ్ఛ మునిసిపాలిటీలు, స్వచ్ఛ గ్రామ పంచాయతీలు, స్వచ్ఛ స్కూల్స్, స్వచ్ఛ ఆసుపత్రులు, స్వచ్ఛ కార్యాలయాలు, స్వచ్ఛ రైతు బజార్లు, స్వచ్ఛ బస్ స్టేషన్లు, స్వచ్ఛ పరిశ్రమల కేటగిరీల్లో ఈ అవార్డులు ఇవ్వనున్నారు. ఈ స్వచ్ఛ ఆంధ్ర అవార్డులకు గానూ రాష్ట్ర స్థాయిలో 6 మున్సిపాలిటీలు, 6 గ్రామ పంచాయతీలు ఎంపికయ్యాయి. మంగళగిరి -తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్, తాడిపత్రి, బొబ్బిలి, పలమనేరు, ఆత్మకూరు, కుప్పం మున్సిపాలిటీలు సీఎం చేతుల మీదుగా అవార్డులు అందుకోనున్నాయి. స్వచ్ఛ గ్రామ పంచాయితీలుగా ఎంపికైన అనకాపల్లి జిల్లా చౌడువాడ, ప్రకాశం జిల్లా ఆర్ఎల్ పురం, కోనసీమలోని లొల్ల, కృష్ణా జిల్లాలోని చల్లపల్లి, కడప జిల్లాలోని చెన్నూరు, చిత్తూరు జిల్లాలోని కనమకులపల్లె సీఎం చేతుల మీదుగా అవార్డులు అందుకోనున్నాయి. స్వచ్ఛతకు పెద్దపీట వేసిన పారిశుద్ధ్య కార్మికులు, గ్రీన్ అంబాసిడర్లు, స్వయం సహాయక సంఘాలకు కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు అవార్డులు అందించనున్నారు.

# ఆటో డ్రైవర్లకు చంద్రబాబు మార్కు మోసం



**తాడేపల్లి:లక్ష్యం న్యూస్**

అధికారంలోకి వస్తే బ్యాడ్జి ఉన్న ప్రతి ఒక్క ఆటో డ్రైవర్, లారీ, టిప్పర్ డ్రైవర్ లకు రూ. 15వేలు ఇస్తామని చంద్రబాబు, లోకేష్ హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక దారుణంగా మోసగించారని వైయస్ఆర్‌సీపీ ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు పూనూరు గౌతమ్‌రెడ్డి ధ్వజమెత్తారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ వాహనమిత్ర పథకం కింద వైయస్ జగన్ ఆటో డ్రైవర్లకు రూ.10వేలు ఇస్తుంటే, తాము అధికారంలోకి వస్తే రూ.15వేలు ఇస్తానని చెప్పిన చంద్రబాబు, 15 లక్షల మంది లబ్ధిదారులుంటే కేవలం 2.90 లక్షల మందికే జమ చేసి 80 శాతం మందికి వెన్నుపోటు పొడిచాడని ధ్వజమెత్తారు. ఎన్నికలకు ముందు చంద్రబాబు చెప్పిన మాటలకు, ఇప్పుడు చేసే పనులకు పొంతన ఉండటం లేదని అన్నారు. పైగా ఎన్నికల్లో హామీ ఇవ్వకపోయినా పథకాన్ని అమలు చేస్తున్నట్టు చంద్రబాబు పచ్చి అబద్ధాలు చెప్పుకోవడం సిగ్గుచేటని గౌతమ్ రెడ్డి ఎద్దేవా చేశారు. ఆటో డ్రైవర్లకు అండగా వైయస్ఆర్‌సీపీ పోరాడుతుందని, ఈనెలలోనే వారితో సమావేశం నిర్వహించనున్నట్టు ఆయన ప్రకటించారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేరకు అర్హులైన ప్రతి ఒక్క ఆటో కార్మికుడికి రూ.15 వేలు జమ చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
ఆయన ఇంకా ఏమన్నారంటే...

**- కార్మిక వ్యతిరేకినని చంద్రబాబు నిరూపించుకున్నాడు**

16 నెలల కూటమి పాలనంతా మోసం, దగా, వెన్నుపోటు, అబద్ధాలకి ప్రతిరూపంగా నిలుస్తోంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు వేరు, అమలు చేస్తున్న తీరు వేరు, అమలు చేశామని చెప్పుకునే విధానం అంతకన్నా వేరుగా ఉంది. 8 గంటల పనిదినం కోసం ప్రపంచవ్యాప్తంగా ఉద్యమాలు జరిగి ఎంతో మంది కార్మికులు అసువులుబాశారు. కానీ 8 గంటల పని విధానాన్ని 10 గంటలకు పెంచేలా కేంద్రం తీసుకున్న నిర్ణయానికి వత్తాసు పలికి తాను కార్మికుల వ్యతిరేకినని చంద్రబాబు మరోసారి నిరూపించుకున్నాడు. టెంపరరీ, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల కోసం వైయస్ జగన్ ఆప్కాస్‌ను ఏర్పాటు చేస్తే కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక చంద్రబాబు దాన్ని నిర్వీర్యం చేశాడు. ఫైబర్ నెట్, ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ ఉద్యోగులను తొలగించారు. అన్యాయంగా వారి కుటుంబాలను రోడ్డున పడేశారు. గతంలోనూ ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబు 53 ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటుపరం చేశాడు. గతంలో వేతనాలు పెంచమని అడిగిన నాయీ బ్రాహ్మణులకు తోకలు కత్తిరిస్తామని బెదిరించింది కూడా ఈ చంద్రబాబే. చంద్రబాబు చేతిలో మోసపోయిన వారి జాబితాలో కొత్తగా ఆటో డ్రైవర్లు కూడా చేరిపోయారు. 'ఆటో డ్రైవర్ల సేవలో..' కూటమి ప్రభుత్వం అని చెప్పి తీరా అమలులోకి వచ్చేసరికి కొందరికే పథకాన్ని అమలు చేసి బురిడీ కొట్టించారు. మేనిఫెస్టోను యథాతథంగా ఏనాడూ అమలు చేయని చంద్రబాబు మరోసారి తన ట్రాక్ రికార్డును కొనసాగించాడు. విశాఖ ఉక్కు విషయంలోనూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ద్వంద్వ వైఖరి అవలంభిస్తోంది. రాష్ట్రంలో స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకం అని చెబుతారు, కానీ టీడీపీ సపోర్టుతో కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రైవేటీకరణకి చకచకా అడుగులు ముందుకేస్తున్నా అడ్డు చెప్పడం లేదు.

**- 15 లక్షల మందిలో 2.90 లక్షల మందికే..**

2024 ఎన్నికల ముందు బ్యాడ్జి ఉన్న ప్రతి డ్రైవర్‌కు ఏడాదికి రూ.15 వేలు ఆర్థిక సహాయం చేస్తామని టీడీపీ-జనసేన-బీజేపీ ఉమ్మడి మేనిఫెస్టోలో హామీ ఇచ్చారు. వైయస్ జగన్ ఆటో డ్రైవర్లకు రూ. 10వేలే ఇస్తున్నాడు, కూటమి ప్రభుత్వం వస్తే ఏడాదికి రూ. 15వేలు ఇస్తానని యువగళం పాదయాత్రలో పదేపదే నమ్మబలికాడు. బ్యాడ్జి ఉన్న డ్రైవర్లు 13 లక్షల మంది ఉన్నారని తమ పార్టీ అధికారంలోకి వస్తే వారందరికీ పథకాన్ని అమలు చేస్తామని నారా లోకేష్ 2023లోనే ప్రకటించారు. ఈ రెండేళ్లలో డ్రైవర్ల సంఖ్య మరో 2 లక్షలు పెరిగి 15 లక్షల మంది అయ్యారని రవాణా శాఖ అధికారులే చెబుతున్నారు. అంటే 15 లక్షల మంది ఆటో డ్రైవర్లకు రూ. 15వేల చొప్పున పథకం అమలు చేయాలంటే ఏడాదికి రూ.2250 కోట్లు కేటాయించాలి. కానీ ఆటో డ్రైవర్ల సేవలో.. పథకానికి సంబంధించి అర్హత నిబంధనల పేరుతోనే ఏకంగా 10 లక్షల మందికి కోత విధించారు. ఇక దరఖాస్తు చేసిన 3,21,531 మందికి కూడా పథకాన్ని వర్తింప చేయలేదు. వారిలో కూడా 2,90,669 మందినే అర్హులుగా ప్రకటించారు. దాంతో ఈ పథకం కింద ఆర్థిక సహాయం రూ.436 కోట్లకే సరిపెట్టారు. ఇస్తామని ఎన్నికల్లో చెప్పింది రూ.2,250 కోట్లు కాగా, ఇచ్చింది కేవలం రూ.436 కోట్లే. అంటే ఇచ్చిన హామీలో 80 శాతం కోత విధించారన్నది స్పష్టమవుతోంది. అదీ చంద్రబాబు మార్కు బురిడీ అంటే అని మరోసారి రాష్ట్ర ప్రజలకు తెలిసేలా చేశారు.

**- గ్రీన్ ట్యాక్స్ చేస్తానని పట్టించుకోవడం లేదు**

ఆటో డ్రైవర్లకు కొత్త బ్యాటరీ ఆటోలు కొనిస్తానంటూ చంద్రబాబు ఎన్నికలకు ముందు హామీలు గుప్పించారు. అధికారంలోకి వచ్చాక కొత్తగా ఆటో కొనుగోలు చేస్తే 5 శాతం సబ్సిడీ ఇస్తానని చెప్పిన చంద్రబాబు ఆ సంగతే మర్చిపోయాడు. అధికారంలోకి వచ్చిన ఏడాది తర్వాత తూతూమంత్రంగా పథకాన్ని అమలు చేయడమే కాకుండా ఎన్నికల్లో హామీ ఇవ్వకుండానే అమలు చేశామని చంద్రబాబు గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటు. మహిళలకు ఉచిత బస్సు తరహాలోనే ఆటో డ్రైవర్లకు వెన్నుపోటు పొడిచాడు. కూటమి ప్రభుత్వంలో ఫిట్‌నెస్ సర్టిఫికెట్ రావాలంటే రూ.3650 లు చెల్లించాలి. ఫిట్‌నెస్‌కి వెళ్లినప్పుడు రూ. 860లతో ఛలానా తీయాలి. ఫిట్‌నెస్ టెస్టులో ఫెయిలైతే మరో రూ.660 లు చెల్లించాలి. అధికారంలోకి వస్తానే జీవో నెంబర్ 21 రద్దు చేస్తానని హామీ ఇచ్చాడు. హిట్ అండ్ రన్ కేసుల్లో విధించే సెక్షన్ 601, 602 రద్దు చేస్తానని నమ్మబలికాడు. గ్రీన్ రద్దు చేస్తానని చెప్పినా దాన్ని పట్టించుకోలేదు.

**- ఆటో డ్రైవర్లకు అండగా నిలచిన వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వం**

వైయస్ జగన్ పాదయాత్రలో ఉండగా తనని కలిసిన ఆటోడ్రైవర్లకు వాహనాల మెయింటినెన్స్, ఇన్సూరెన్స్, ఫిట్‌నెస్ నిమిత్తం ఏడాదికి రూ. 10వేలు ఇస్తానని మచిలీపట్నంలో మాటిచ్చారు. ఏలూరు సభలో ఆ మేరకు హామీ కూడా ఇచ్చారు. పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు మొదటి ఏడాది అని ఎగురవేయకుండా వైయస్ఆర్‌సీపీప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వాహన మిత్ర పథకాన్ని అందించింది. సొంత ఆటో, ట్యాక్సీ, మ్యాక్సి కేబ్, రేషన్ వాహనాలు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికీ ఏడాదికి రూ.10వేలు చొప్పున వారి అకౌంట్‌లలో జమచేశాం. చివరి ఏడాది ఎన్నికల నియమావళి అని సాకుతో తప్పించుకోలేదు. ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం అంటే ఏమిటో వైఎస్ జగన్ చేతల్లో చేసి చూపించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 15 లక్షల మంది ఆటో డ్రైవర్లకి పథకాన్ని వర్తింపజేయాలి. ఆటో డ్రైవర్లతో వైయస్ఆర్‌సీపీ ఆధ్వర్యంలో ఈనెల 15 లేదా 17 తేదీల్లో సమావేశం ఏర్పాటు చేస్తున్నాం. ఈ సమావేశంలో కార్యాచరణ ఏర్పాటు చేస్తాం. ఏ రాజకీయ పార్టీలతో సంబంధం లేని ఆటో యూనియన్లు అన్నింటినీ ఒకే తాటిపైకి తీసుకొస్తాం. బ్యాడ్జి ఉన్న ప్రతి ఆటో డ్రైవర్ కి పథకాన్ని అమలు చేసేదాకా వైయస్ఆర్‌సీపీవారి పక్షాన నిలబడి పోరాడుతుంది. ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. కార్మిక చట్టాలను పటిష్టంగా అమలు చేయాలి.

**- జర్నలిస్టుల ప్రశ్నలకు సమాధానాలు**

ఆటో డ్రైవర్లకు వెన్నుపోటు పొడిచిందే కాకుండా ఉబెర్, ఓలా తరహాలో కొత్త విధానాన్ని తీసుకొస్తానని ముఖ్యమంత్రి చెప్పడం వారిని మరింత వంచించడమే. ఆ విధంగా రవాణా రంగాన్ని కూడా ప్రైవేటీకరణ చేసే కుట్ర జరుగుతోంది. రాష్ట్రంలో నకిలీ మద్యం దందాకి చంద్రబాబే సూత్రధారి. రాష్ట్రంలో గుట్టురట్టవుతున్న కల్తీ మద్యం రాకెట్ లో నిందితులంతా టీడీపీ నాయకులే ఉంటున్నారు. సీబీఐతో విచారణ చేయిస్తే జైళ్లకు వెళ్లేవాళ్లంతా టీడీపీ నాయకులే ఉంటారు. ప్రతి 50 ఇళ్లకు ఒక వలంటీర్ సేవలందిస్తుంటే వారిని తీసేసి గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల మీద పనిభారం మోపి ఒత్తిడి పెంచి వేధిస్తున్నారు. గ్రామ సచివాలయ ఉద్యోగుల ఉద్యమానికి వైయస్ఆర్‌సీపీ మద్దతు ఉంటుంది. వైయస్ఆర్‌సీపీ అధికారంలో ఉన్న ఐదేళ్లలో చివరి ఏడాది మినహా ఎక్కడా ఉద్యమాలు లేకుండానే చర్చలు ద్వారా సమస్యలు పరిష్కరించడం జరిగింది. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాకుండానే విద్యార్థులు, ఉద్యోగులు, అంగన్‌వాడీలు, టీచర్లు, డాక్టర్ యూనియన్లు, కాంట్రాక్టు వర్కర్లు, మున్సిపాలిటీ వర్కర్లు, రైతులు, వ్యాపారులు.. ఇలా అన్ని వర్గాల వారు ప్రభుత్వ నిర్ణయాలను వ్యతిరేకిస్తూ సమ్మెబాట పడుతున్నారంటే ఈ ప్రభుత్వం ఫెయిలైందని చెప్పడానికి ఇంతకన్నా నిదర్శనం ఇంకోటి అవసరం లేదు.

# ఏం స్కెచ్ వేశావ్ బాబూ..?

(మొదటిపేజీ తరువాయి )

మీరు అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ మద్యం దుకాణాలను రద్దుచేసి విచ్చలవిడిగా మద్యం విక్రయాలను పెంచారు. మార్ట్‌లు పెట్టారు, తిరిగి మళ్లీ ఇల్లీగల్ బెల్టుషాపులు తెరిచారు, ప్రతి వీధిలోనూ పెట్టారు, రాత్రిపగలు తేడాలేకుండా లిక్కర్ అమ్మడం మొదలుపెట్టారు. ఇల్లీగల్ పర్మిట్ రూమ్‌లు తెరిచారు.ఇంత విచ్చలవిడిగా తాగిస్తున్నా సరే, %జూా+% నివేదికల ప్రకారం 2024-25 ఆర్థిక సంవత్సరంలో మొదటి ఐదునెలల్లో, అంటే ప్రభుత్వ మద్యం దుకాణాల ద్వారానే లిక్కర్ అమ్మకాలు ఉన్నప్పుడు రాష్ట్ర ఎక్సైజ్ ఆదాయం ?6,782.21 కోట్లు కాగా, 2025-26 ఆర్థిక సంవత్సరంలోని మొదటి ఐదు నెలల్లో, విచ్చలవిడిగా లిక్కర్ అమ్మినా సరే ఆదాయం ?6,992.77 కోట్లు మాత్రమే వచ్చింది. కేవలం 3.10% వృద్ధి మాత్రమే. ఎక్కడైనా ప్రతిఏటా సహజంగా వచ్చే 10% పెరుగుదల కూడా రాలేదు. అంటే దీని అర్థం, ప్రభుత్వ ఖజానాకు రావాల్సిన ఆదాయాన్ని, సిండికేట్ల రూపంలో, కల్తీ లిక్కర్ తయారీ రూపంలో మీ ముఠా కొట్టేస్తున్నట్టేగా అర్థం.కల్తీ లిక్కర్ వ్యవహారాలు కొన్ని నెలలుగా రాష్ట్రవ్యాప్తంగా వెలుగుచూస్తున్నాయి. ఉత్తరాంధ్రలోనూ, గోదావరి జిల్లాల్లోనూ, ఇప్పుడు రాయలసీమలోనూ ఈ ఘటనలు బయటకు వచ్చాయి. కాని విచారణ, దర్యాప్తు తూతూమంత్రంగానే సాగుతున్నాయి. కారణం, ఈ అక్రమాల వెనుక ఉన్నది మీ బినామీలు అయిన మీ టీడీపీవాళ్లే. దీన్ని అరికట్టాలన్న చిత్తశుద్ధి ఉండి ఉంటే, ఇవాళ ములకలచెరువు ఘటన తర్వాత సప్లై చేసిన మద్యం షాపుల్లోనూ, బెల్టు షాపుల్లోనూ విస్తృతంగా తనిఖీలు జరిగి, కల్తీ బాటిళ్లను పట్టుకునేవారు. కాని అలా జరగలేదు.పైగా దీనికి కారకులైన వారిని రక్షించే ప్రయత్నం చేశారు. అన్నమయ్య జిల్లా స్థాయి ముఖ్యనేత, టీడీపీ ఇన్‌ఛార్జి కనుసన్నల్లో ఈ కల్తీ మద్యాన్ని తయారు చేస్తే, వీరిని తప్పిస్తూ తూతూ మంత్రంగా కేసు నమోదు చేశారు. ఈ కేసులో నిందితుడు, టీడీపీ ఇన్‌ఛార్జి అనుచరుడు మద్యం దుకాణంవైపు అధికారులెవ్వరూ కన్నెత్తిచూడలేదు. ఈ నేరాన్నంతటినీ విదేశాల్లో ఉన్న మరో వ్యక్తిపైకి తోసేసే ప్రయత్నం చేస్తున్నారు. అసలు సూత్రధారులను కాపాడేలా స్కెచ్ వేసి, మీరు ఇచ్చిన ఆదేశాల మేరకు, మీ కార్యాలయ డైరెక్షన్‌లో రాత్రికి రాత్రే కేసు మార్చేశారు. దీనికి కారణం, ఈ దందాకు మీ నుంచి, మీ చెప్పు చేతల్లో ఉన్న వ్యవస్థల నుంచి పూర్తి సహాయ సహకారాలు ఉన్నాయి కాబట్టే. మీ సొంత ఆదాయాలకోసం ఇలా ప్రజల ఆరోగ్యంతో చెలగాటం న్యాయమేనా?' అని ప్రశ్నించారు.

# ఎన్ బ్రాండ్ పేరుతో ప్రభుత్వ ఆధ్వర్యంలో నకిలీ మద్యం

**ప్రొద్దుటూరు: లక్ష్యం న్యూస్**

రాష్ట్రంలో ఎన్ బ్రాండ్స్ పేరుతో యధేచ్ఛగా నకిలీ మద్యం ఏరులై పారుతుందని వైయస్ఆర్‌సీపీ అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రొద్దుటూరులోని తన క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ... ములకలచెరువు వద్ద ఏకంగా జాతీయరహదారికి అనుకుని భారీ ఎత్తున ఎక్సైజ్ అధికారులకు తెలియకుండా నకిలీ మద్యం తయారవుతుందా అని నిలదీశారు. ఈ కల్తీ మద్యం వల్ల గడిచిన 16 నెలలుగా రాష్ట్రంలో ఇప్పటికే ప్రతీ నియోజకవర్గంలోనూ పదుల సంఖ్యలో ప్రాణాలు కోల్పోతున్నారన్న రాచమల్లు.. ఇవి ముమ్మాటికీ ప్రభుత్వ హత్యలేనని తేల్చి చెప్పారు. నకిలీ మద్యం తయారీ వెనుక ఉన్న అధికార పార్టీ నేతల వివరాలను ప్రభుత్వం బయటపెట్టాలని డిమాండ్ చేశారు. ఇంకా ఆయన ఏమన్నారంటే...

**-నకిలీ మద్యంతో ప్రభుత్వ హత్యలు...**

కూటమి పాలనలో రాష్ట్రంలో నకిలీ మద్యం తాగి.. పెద్ద సంఖ్యలో ప్రాణాలు కోల్పోతున్నారు. పోలీసులు కేసు నమోదు చేయడానికి వీలులేని హత్యలవి... వాస్తవానికి ఇవి ప్రభుత్వం చేస్తున్న హత్యలు. నకిలీ మద్యం సేవించిన చాలా మందికి ఆరోగ్యం క్షీణించి లివర్ పాడై, పిచ్చి చేష్టలు చేస్తూ చనిపోతున్న పరిస్థితి. ఈ ప్రభుత్వం వచ్చిన రెండు నెలల తర్వాత నుంచి ఇదే పరిస్థితి. ప్రభుత్వ సంపూర్ణ సహకారంతో ఎన్ బ్రాండ్ పేరుతో టీడీపీ నాయకులు అండదండలతో ధనార్జనే ధ్యేయంగా సాగిస్తున్న మారణకాండ ఇది. ప్రభుత్వ అధికారులు తూతూ మంత్రంగా తనిఖీలు చేస్తూ టీడీపీ నాయకులకు సహకరిస్తున్నారు. ఫలితంగా అత్యంత బహిరంగంగా నకిలీ మద్యం తయారు చేస్తున్నారు. జాతీయ రహదారులకు అనుకున్న దాబాల్లో కాఫీ, టీలు దొరికే చోట ఏకంగా నకిలీ మద్యం తయారవుతుందంటే.. రాష్ట్రంలో పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. రాష్ట్రంలో ఏ మూలకు పోయినా నకిలీ మద్యం తయారవుతుంది. మద్యం సేవించేవాళ్లకు చేతులెత్తి మొక్కుతున్నాను. చంద్రబాబు హయాంలో బ్రాందీ షాపుల్లో మీరు తాగేది మద్యమే కాదు... మీకు మత్తునిచ్చి మీ శ్రమను మర్చిపోవడానికి తాగుతున్నామని మీరనుకుంటున్నారు. కానీ మీరు తాగేది విషం. మీ కుటుంబ సభ్యులను అనాథలను చేయడానికి, మీ ఇంటి ఇల్లాలు తాళిబొట్టు తెగిపడడానికే మీరు ఈ నకిలీ మద్యం తాగుతున్నారు. ఈ ఎన్ బ్రాండ్ మద్యం తాగడం వల్ల రానున్న ఐదేళ్లలో లక్షలాది మంది ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉంది. మిగిలిన వాళ్లు అనారోగ్యాలతో ఆసుపత్రుల చుట్టూ తిరగాల్సిన దుస్థితి. మద్యం సేవించే సోదరులు జాగ్రత్తగా ఉండాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రజల ప్రాణాలను బలిగొనే మందును విచ్చలవిడిగా తయారు చేసి తెలుగుదేశం పార్టీ నాయకులు అమ్ముతున్నారు. ప్రభుత్వ అధికారులు ఏమాత్రం చర్యలు తీసుకోవడం లేదు.

**-మద్యం పేరుతో విషం అమ్ముతున్న చంద్రబాబు...**

రాష్ట్రంలో ఉన్న 3500 బ్రాందీ షాపుల్లో ఎక్కడైనా, ఎప్పుడైనా ఎక్సైజ్ అధికారులు ఈ 16 నెలల కాలంలో ఒక్కసారైనా తనిఖీ చేశారా ? నిబంధనల ప్రకారం అమ్ముతున్నారా ? లేదా? నకిలీ మద్యం బ్రందీ షాపుల్లోకి వస్తుందా ? లేదా? గోవా వంటి రాష్ట్రాల నుంచి మద్యం తీసుకొచ్చి అమ్ముతున్నారా లేదా ? అన్నది ఒక్కసారైన తనిఖీ చేశారా? రాష్ట్రంలో 24 గంటలు బెల్టుషాపులు నడుస్తున్నాయి. అర్ధరాత్రి 12 వరకు బ్రాందీషాపులు నడుస్తున్నాయి. ఉదయాన్నే కాఫీ తాగాలనుకునేవాళ్లు ఉదయం 6 గంటలకు పాలు వచ్చేవరకు వేచి చూడాలి. కానీ చంద్రబాబు నాయుడి ఆదర్శవంతమైన పాలనలో ఉదయం 5 గంటలకే మద్యం తాగేవారికి మాత్రం బ్రాందీషాపులు అందుబాటులో దొరుకుతున్నాయి.ఎన్నికల ముందు చంద్రబాబు రాష్ట్రంలో జే బ్రాండ్ మద్యం తయారవుతుంది... ఇది తాగడం వల్ల ప్రాణాలు కోల్పోతున్నారు, నేను అధికారంలోకి వచ్చిన తర్వాత అమృతం అందిస్తానని, ధరలు తగ్గిస్తానని హామీ ఇచ్చాడు. ఇదేనా చంద్రబాబు నువ్వు ఇస్తానన్న అమృతం ? మొలకల చెరువులో తయారయ్యే ఈ ఎన్ బ్రాండ్ మద్యమేనా మీరిస్తానన్న విషయం చంద్రబాబు గారూ? ఈ మందు తాగితేనా రాష్ట్రంలో మా అక్కచెల్లెమ్మల మంగళసూత్రాలు గట్టిగా పదికాలాల పాటు ఉంటాయా?

**- ఊగిపోయిన పవన్ కళ్యాణ్ నీ ఆవేశం ఏమైంది?**

మీరు మరలా పత్తిగింజ మాటలు మాట్లాడుతారు. మీరు ఈ రాష్ట్రాన్ని ఎక్కడికి తీసుకుపోవాలనుకుంటున్నారు ? రాష్ట్రాన్ని శ్మశానంగా మార్చాలనుకుంటున్నారా ? మీ ఎన్ బ్రాండ్ నకిలీ మద్యం అమ్మి రాష్ట్రాన్ని శవాల గుట్ట చేయాలనుకుంటున్నారా? శవాలమీద పైసలు ఏరుకోవాలనుకుంటున్నారా? ఆ రోజు ఊగిపోయి మాట్లాడిన వాళ్ల ఆవేశం ఇవాళ ఏమైంది. చంద్రబాబు నాయుడు ఇచ్చిన ప్యాకేజీ డబ్బులతో నీ ఆవేశాన్ని చల్లబర్చుకున్నావా పవన్ కళ్యాణ్ ? మొలకల చెరువులో జాతీయరహదారి పక్కనే మూడు రకాల భారీ మిషన్లతో దాబాలో నకిలీ మద్యాన్ని తయారు చేసే కర్మాగారం ప్రారంభిస్తే.. 16 నెలలైనా ఎక్సైజ్ అధికారులకు కనిపించడం లేదంటే... ఇది నమ్మశక్యంగా ఉందా? కంపచెట్లలో పేకాట ఆడితే నాలుగైదు రోజుల్లోనే పట్టుకుంటున్న పోలీసులు... వాళ్లమీద దాడి చేసి పట్టుకుని పోలీసులు పెడతారు. అలాంటిది ఇంత పెద్ద ఎత్తున నకిలీ మద్యం తయారు చేస్తే తెలయకుండా ఉంటుందా? ఇందులో ప్రభుత్వంలో ఉన్న పెద్దలకు, బ్రాందీ షాపుల యజమానులకు, ప్రభుత్వ అధికారులందరికీ భాగం ఉంది. పాలకులు తయారు చేస్తున్నా మిన్నకుండిపోయిన ప్రభుత్వ అధికారులదా? తయారు చేస్తున్న యజమానులదా? ఎవరిది తప్పు. రాష్ట్రంలో 75 వేల నుంచి 1లక్ష బెల్టుషాపులున్నాయి. ప్రతి సందులోనూ మద్యం ఏరులై పారుతుంటే.. మీరు మాత్రం సభలు పెట్టి సూపర్ హిట్ అంటూ సంబరాలు చేసుకుంటున్నారు. ప్రతి బ్రాందీ షాపు నుంచి పోలీసులుకు, ఎక్సైజ్ అధికారులు నెలకు రూ.1లక్ష మామూళ్లు అందుకుంటున్నారు. వారి దగ్గర నుంచి అమరావతిలో చినబాబుకు మామూళ్లు అందుతున్నాయి. పెదబాబుకు ఏకంగా డిస్టలరీల నుంచి 3-4 శాతం కమిషన్ అందుతుంటే వీళ్లు పత్తిగింజ కబుర్లు చెబుతున్నారు.

**- వైయస్.జగన్ ప్రభుత్వంలో పారదర్శకంగా....**

వీళ్ల అక్రమాలను గట్టిగా ప్రశ్నిస్తే... వాళ్లను జైలు పాలు చేస్తారు. ప్రజలే ఆలోచన చేయాలి. వైయస్.జగన్ హయాంలో ప్రైవేటు షాపుల్లో మద్యం అమ్మకాలను నిలిపివేసి... ప్రభుత్వమే విక్రయించింది. ప్రభుత్వం నకిలీ మద్యం అమ్ముతుందా? బ్రాందీలో నీళ్లు కలిపి అమ్ముతుందా? నిర్ణీత సమయం దాటి ప్రభుత్వం అమ్ముతుందా? ఇవేవీ వైయస్.జగన్ హయాంలో లేకుండా... ఇంత పక్కాగా కల్తీలేని మద్యాన్ని, ఎమ్మార్పీ ధరల ప్రకారం, బెల్టుషాపులు లేకుండా మద్యం అమ్మకాలు జరిగాయి. అలాంటి పరిస్థితి వైయస్.జగన్ ప్రభుత్వ హయాంలో ఉంటే.. ఎన్ బ్రాండ్స్ పేరుతో నకిలీ మద్యాన్ని రాష్ట్రం ఏరులై పారిస్తూ... తన అక్రమాలు ఎక్కడ బయటపడతాయోనని... లేని లిక్కర్ స్కామ్ పేరుతో వైయస్ఆర్‌సీపీ నాయకులను అక్రమ అరెస్టులు చేసి జైళ్లకు పంపి పబ్బం గడుపుకున్న దుర్మార్గమైన ప్రభుత్వం చంద్రబాబుది. ఉదయం 6 గంటలకు కాఫీ కోసం పాలు ఈ రాష్ట్రంలో దొరకడం లేదు కానీ.. అదే ఉదయం 5 గంటలకే బెల్టుషాపుల్లో మద్యం మాత్రం విచ్చలవిడిగా దొరుకుంది.

**- ఇప్పుడెందుకు హెలీకాప్టర్లలో వెళ్లలేదు...**

ఈ దాబాలో 16 నెలలుగా బహిరంగంగా నకిలీ మద్యం తయారు చేసే పెద్దవాళ్లను వదిలేసి... తమిళనాడు, ఒడిషాల నుంచి వచ్చిన కూలీలను ముద్దాయిలుగా అరెస్టు చేశారు. అమాయకులైన కూలీలు ఇంత పెద్ద దందా నడపగలుగుతారా? వాళ్లే నడిపితే 16 నిమిషాల్లో పోలీసులు పట్టుకోగలరు. ఇంత పెద్ద దందా నడిపింది టీడీపీ నేత సురేంద్రనాయుడు మాత్రమే కాదు ఆ పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు అంతా వాళ్లే. సూత్రధారులను మాత్రం తప్పించి.. అమాయకులను అరెస్టు చేశారు. తంబళ్లపల్లెలో ఫైళ్లు కాలకపోయినా... మేమే ఫైళ్లు కాల్చామని చెప్పి.. డీఐజీలను ఐజీలను ఆఘమేఘాలమీద హెలీకాప్టర్ లలో మదనపల్లెలో దించిన చంద్రబాబునాయుడూ... నకిలీ మద్యం తయారు చేస్తున్న మొలకల చెరువుకు డీఐజీలు, ఐజీలు, ఎక్సైజ్ అధికారులు హెలీకాప్టర్ లో ఎందుకు వెళ్లడం లేదు ? ఇంత పెద్ద ఎత్తున నకిలీ మద్యం దొరికితే ఎల్లో మీడియాలో కనీసం



వార్త కూడా లేదు. అదే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన వారిపై మాత్రం సంవత్సరాలు తరబడి బురద జల్లుతూ వార్తలు రాస్తారు. నకిలీ లిక్కర్ మాఫియా కట్టడికి ఎల్లో పత్రికలు పనిచేయవా? వారికి ఆ బాధ్యత లేదా? శవాల మీద పేలాలు ఏరుకుంటారా? పేదల ప్రాణాలతో కూడా ధనార్జన చేస్తారా? ఎక్సైజ్ అధికారులు మామూళ్ల మత్తులో మునిగి తేలుతున్నారు. వందల కోట్ల రూపాయల ధనార్జనలో నాయకులు ఉంటే.. ప్రజలు మాత్రం విషం తాగుతున్నారు. ఈ నకిలీ మద్యం తాగితే ప్రాణాలు కోల్పోవడం ఖాయం. రూ.99 లకే సుమో పేరుతో చంద్రబాబు ప్రభుత్వం విక్రయిస్తున్న మద్యం ఒట్టి స్పిరిట్.. ఆల్కాహాల్ కాదు. ఇది తాగితే లివర్ పాడై, ఆరోగ్యం పూర్తిగా క్షీణించి చనిపోవడం ఖాయం. ఈ ప్రభుత్వం విషాన్ని తాగిస్తుంది. ఈ కల్తీ మద్యాన్ని సేవించవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను. కనీసం క్యూ ఆర్ కోడ్ లేకుండా నకిలీ మద్యాన్ని నేరుగా లిక్కర్ షాపుల్లో అమ్మకాలు చేస్తున్నారు. మొలకల చెరువులో ఇంత పెద్ద ఎత్తున నకిలీ మద్యం పట్టుబడితే.. ప్రభుత్వం ఉలుకూ పలుకూ లేకుండా వ్యవహరిస్తోంది. పట్టుబడ్డ చోట నకిలీ మద్యం విక్రయించగా.. అక్కడ ఏకంగా రూ.1.75 కోట్ల నుంచి రూ. 2 కోట్ల విలువైన సరుకు ఉంది. అంటే అక్కడ రోజుకు కనీసం రూ.2 కోట్ల నుంచి రూ.3 కోట్ల నకిలీ మద్యం తయారవుతుందంటే.. నెలకు రూ. 100 కోట్ల నకిలీ సరుకు తయారవుతుంది. అంటే గడిచిన 15 నెలలుగా ఇక్కడ నుంచే దాదాపు రూ.1500 కోట్ల నకిలీ మద్యాన్ని ఏ యే బ్రాందీ షాపులకు విక్రయించారన్న దానిమీద ఈ ప్రభుత్వం ఎందుకు విచారణ చేయడం లేదు? ఇంత పెద్ద నేరం జరిగితే, 9 మంది కూలీల మీద కేసు పెట్ట మమ అనిపిస్తారా? కూలీలను ముద్దాయిలను చేసి, సూత్రధారులను వదిలిపెడతారా? ఇంత పెద్ద కర్మాగారానికి పెట్టుబడి ఎవరు పెట్టారన్నది ప్రభుత్వమే విచారణ చేసి ప్రజలకు కచ్చితంగా సమాధానం చెప్పాలి. ఈ మద్యం అంతా ఏఏ ఊళ్లలో ఏ ఏ మద్యం దుకాణాలకు సరఫరా చేశారో విచారణ ఎందుకు చేయడం లేదు. ఏ మద్యం దుకాణాలకు ఈ నకిలీ సరుకు సరఫరా చేశారో ప్రజలకు తెలిస్తే వాళ్లు జాగ్రత్త పడే అవకాశం ఉంటుంది. కానీ ఎందుకు ఆ పని చేయడం లేదంటే... ఈ మొత్తం తతంగం వెనుకున్నది తెలుగుదేశం పార్టీయే. ప్రొద్దుటూరులో గాంధీ జయంతి రోజున కూడా విచ్చలవిడిగా మద్యం, మాంసం విక్రయాలు జరిగాయి. జాతర తరహాలో అమ్మకాలు సాగాయి.

**-నకిలీ మద్యం దందాలో అధికార పార్టీ పెద్దలు...**

లేని మద్యం కేసులో ఎక్కడ నుంచో డబ్బులు పెట్టెలతో తెచ్చి యాక్షన్ చేసిన ప్రభుత్వం.. ఇంత పెద్ద మొత్తంలో నకిలీ మద్యం తయారీకి పెట్టుబడి ఎక్కడ నుంచి వచ్చింది, అమ్మకాలు ద్వారా వచ్చిన డబ్బులు ఎవరి జేబుల్లోకి పోయింది అన్నది ఎందుకు భయటపెట్టడం లేదు ? అదే విధంగా నకిలీ మద్యం తయారీకి వాడే ముడిసరుకు ఎక్కడ నుంచి వచ్చిందన్న వివరాలు కూడా బయటపెట్టాలి. ఆ దిశగా ఎందుకు విచారణ చేయడం లేదు? ప్రజల ప్రాణాలను కాపాడే ప్రయత్నం ఎందుకు చేయడం లేదు ? అధికార పార్టీ అండదండలు, ఎక్సైజ్ అధికారులు సహకారం లేకుండా ఇంత భారీ స్థాయిలో నకిలీ మద్యం తయారీ సాధ్యమా? ప్రజలు అమాయకులు కాదు.. ఈ మొత్తం దందాలో ఉన్న అధికార పార్టీ పెద్దల వివరాలు కచ్చితంగా బయటపెట్టాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మరోవైపు కూటమి హయాంలో నకిలీ మద్యం పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. మొలకలచెరువులో జరిగిన నకిలీ మద్యం పై సరైన దర్యాప్తు జరుగుతుందన్న నమ్మకం లేక పోలీసులకు ఫిర్యాదు చేయడం లేదని.. డిజిటల్ బుక్ లో ఫిర్యాదు చేస్తున్నామని స్పష్టం చేశారు.

# ప్రజా సంక్షేమంపై రాజీపడేది లేదు

**విశాఖపట్నం:లక్ష్యం న్యూస్**

రాబోయే కాలంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై ఉద్యమిస్తామని వైయస్ఆర్‌సీపీ నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల వైయస్ఆర్‌సీపీ నేతల విస్తృతస్థాయి సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మండలిలో మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణపై చర్చించాలని పట్టుబట్టామని.. ప్రజా సంక్షేమమే తమ అజెండా అన్నారు. ప్రజా సంక్షేమంపై తాము రాజీపడేది లేదని స్పష్టం చేశారు."మెడికల్ కాలేజీల ఏర్పాటు పేదవారి వైద్యానికి సంబంధించినది. మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణను దుర్మార్గమైన చర్యగా భావిస్తున్నాం. పేదవాడి ఆరోగ్య విషయంలో రాజీపడం. కూటమి ప్రభుత్వానికి జగన్ ఫోబియా పట్టుకుంది. ఇంకా ఎన్ని రోజులు జగన్ పేరు చెబుతూ బతుకుతారు. కురుపాంలో 39 మంది విద్యార్థులు పచ్చ కామెర్లతో బాధపడుతున్నారు. అందులో ఇద్దరూ మరణించారు. కూటమి ప్రభుత్వానికి పర్యవేక్షణ కొరవడింది...అశోక్ గజపతిరాజు జెనెటిక్ ప్రాబ్లంతో బాధపడుతున్నారు ఆయనకు అహం ఎక్కువ. సింహాచలంలో ఆరుగురు భక్తులు మరణిస్తే కనీసం అశోక్ గజపతి రాజు పరామర్శించారా? ఆయన గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నేరాలు, హత్యలు హత్యాచారాలు పెరిగిపోయాయి. మా హయాంలో ఎన్ని నేరాలు జరిగాయి, ఏడాదిన్నరగా కూటమి పాలనలో ఎన్ని



జరిగాయో లెక్కేసుకోండి" అని బొత్స పేర్కొన్నారు.

## అంగరంగ వైభవంగా

# అమ్మవారి నిమజ్జనోత్సవం ఊరేగింపులు



**గుంటూరు అక్టోబర్ 5 లక్ష్యం ప్రతినిధి**

జిల్లాలోని పలు దేవాలయాల నుండి, మందిరాల నుండి శ్రీదేవి నవరాత్రి ఉత్సవ అమ్మవారి నిమజ్జన ఊరేగింపులు భక్తిశ్రద్ధలతో సాగుతున్నాయి. శనివారం, ఆదివారాల్లో జిల్లా వ్యాప్తంగా అమ్మవారి నిమజ్జనం ఊరేగింపులు, గ్రామోత్సవ కార్యక్రమాలు భక్త రంజికంగా సాగుతున్నాయి. శనివారం శ్రీ రాజా గారి తోట మహిళలోకువ ఆధ్వర్యంలో అమ్మవారి గ్రామోత్సవ ఊరేగింపు వైభవంగా సాగింది. అలాగే దేవాపురం 5వ లైన్ లోని అమ్మవారి నిమజ్జన ఊరేగింపు అంగరంగ వైభవంగా సాగింది. మేళ తాళాలు, భాజా భజంత్రీల మధ్య అమ్మవారి నిమజ్జన కార్యక్రమం రమణీయంగా సాగింది. పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారి దర్శనం చేసుకుని తారించారు .అలాగే రాజా గారి తోటలోని మహిళా లోకువ ఆధ్వర్యంలో జరిగిన అమ్మవారి నిమజ్జనా కార్యక్రమం భక్తిశ్రద్ధలతో సాగింది. కోలాటం నిర్వహించారు. భజన నిర్వహించారు .భవాని సునీల్, నిర్వాహకులు అన్నపూర్ణ ,ఆదిమూలశ్రీనివాస్, జ్యోతి ,భారతి,లక్ష్మి తదితరులు అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన, జ్యోతిర్లింగ పూజలు సాగించారు. లడ్డు వేలంపాట నిర్వహించారు. అలాగే దేవాపురం 5వ లైన్ లో గురు భవాని చౌడాల సుబ్బారావు ఆధ్వర్యంలో నేలం యాదగిరి, ఉత్సవ కమిటీ సభ్యులు వెంకట్, వీరాంజనేయరెడ్డి తదితరుల ఆధ్వర్యంలో శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాలు వైభవంగా ముగిశాయి. ఆదివారం దేవపురం నుండి అమ్మవారిని అలంకరించి ఊరేగింపుగా నిమజ్జన కార్యక్రమం సాగించారు. మేళ తాళాలు, మంగళ వాయిద్యాలు, భాజా భజంత్రీలు తో నిమజ్జన ఊరేగింపు వైభవంగా సాగింది. దేవాపురం, కోబాల్ట్ పేట, పండరీపురం, అశోక్ నగర్, లక్ష్మీపురం, కృష్ణ నగర,తాదితర ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారి నిమజ్జనం ఊరేగింపులో పాల్గొన్నారు.అమ్మవారి దర్శన భాగ్యంతో తారించారు. తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు వెంకట్ మాట్లాడారు .అమ్మవారి నిమజ్జన ఊరేగింపు ప్రాధాన్యతను విశిష్టతను వివరించారు .అలాగే శనివారం జరిగిన ఉత్సవాల్లో రాజా గారి తోట ఉత్సవ కమిటీ నిర్వాహకులు అన్నపూర్ణ ,భవాని మాట్లాడారు.అమ్మవారి ఉత్సవ ఊరేగింపు నిమజ్జన మహిమను వివరించారు.

# బీసీ సంక్షేమ సంఘానికి అభినందనలు తెలిపిన వివిధ పార్టీ నాయకులు






**నరసరావుపేట అక్టోబర్ 05 (లక్ష్యం న్యూస్)::**

పల్నాడు జిల్లా నరసరావుపేట పెద్ద చెరువులో ఇటీవల నూతనంగా ప్రారంభించబడిన బీసీ సంక్షేమ సంఘం కార్యాలయానికి సీనియర్ బీసీ నాయకులు, మాజీ కౌన్సిలర్ చల్లా శ్రీనివాసరావు, సీనియర్ బీసీ నాయకులు, సీనియర్ బిజెపి నాయకులు, మాజీ కౌన్సిలర్ వల్లపు కృపారావు, మరియు బిజెపి మైనార్టీ జిల్లా అధ్యక్షులు %ూఖ% జిలాని, బీసీ సంక్షేమ జిల్లా కార్యాలయమునకు విచ్చేసి, అభినందనలు తెలిపినారు, ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం కార్యవర్గం అతిథులుగా గా వచ్చిన బీసీ నాయకులకు, దుస్సాలవతో సత్కరించినారు, ఈ సందర్భంగా రాష్ట్ర అధికార ప్రతినిధి బాదుగున్నల శ్రీను మాట్లాడుతూ కార్యాలయానికి వచ్చిన సీనియర్ బీసీ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, బిజెపి నాయకులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు, రెండుసార్లు కాంగ్రెస్ పార్టీలో కౌన్సిలర్ గా గెలిచిన, విజేత బార్ అండ్ రెస్టారెంట్ అధినేత చల్ల శ్రీనివాసరావు కార్యాలయానికి రావడం చాలా సంతోషకరంగా ఉన్నదని, అలాగే సీనియర్ బిజెపి నాయకులు మరియు బీసీ నాయకులు, వల్లపు కృపారావు కౌన్సిలర్ గా మరియు అసెంబ్లీ కాంటెస్ట్ గా మరియు రైల్వే బోర్డు మెంబర్గా జాతీయ కౌన్సిల్ మెంబర్గా రెండోసారి కూడా జాతీయ కౌన్సిల్ మెంబర్గా ఎన్నికైన శుభ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘ కార్యావర్గం అభినందనలు తెలిపినారు, అలాగే మైనారిటీ పల్నాడు జిల్లా అధ్యక్షులుగా మా సోదరులు అమ్మ జిలాని, బిజెపి కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ ఈరోజు బీసీ కార్యాలయమునకు వచ్చి అభినందనలు తెలుపటం ఆనందదాయకంగా ఉన్నదని కొనియాడినారు, అలాగే ఏ రాజకీయ పార్టీలోనైనా బీసీలకు, ఉన్నతమైన పదవులు, ఉన్నతమైన స్థానం ఉన్నప్పుడే బీసీలు రాజకీయంగా ఎదుగుతారని పార్టీలకు అతీతంగా ఏ పార్టీలోనైనా బీసీలకు ఉన్నత పదవులు వచ్చినప్పుడు వారిని గౌరవించుకునే విధంగా బీసీ సంక్షేమ సంఘం ముందుకు వెళుతుందని కొనియాడినారు, ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నాగారపు గురు ఆంజనేయులు యువజన అధ్యక్షులు సుతారం విశ్వేశ్వరరావు యువజన నాయకులు ఫణిదంబుసుబాబు కార్యదర్శి అల్లూరి శేఖర్ బత్తుల రాజశేఖర్, దమ్మాటి మల్లికార్జున రావు, శేఖర్, తదితర బీసీ నాయకులు పాల్గొన్నారని రాష్ట్ర అధికార ప్రతినిధి ఏపీ బీసీ సంక్షేమ సంఘం బాదుగున్నల శ్రీను ప్రకటన ద్వారా తెలియజేశారు.

# అభివృద్ధి, సంక్షేమం చూసే పార్టీలోకి వలసలు

## వైసీపీని వీడి టీడీపీలోకి 50 కుటుంబాలు

### మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి






**దుర్గి : అక్టోబర్ 05 ఆదివారం (లక్ష్యం న్యూస్)**


కూటమి ప్రభుత్వం రాష్ట్రం చేపడుతున్న అభివృద్ధి, ప్రజలకు అందిస్తున్న సంక్షేమాన్ని చూసే వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఆ పార్టీని వీడి, పెద్దఎత్తున టీడీపీలోకి వలసలు వస్తున్నారని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం మండల పరిధిలోని ఓబులేసుని పల్లె గ్రామంలో వైసీపీకి చెందిన 50 కుటుంబాలు ఆ పార్టీని వీడి, ఎమ్మెల్యే జూలకంటి సమక్షం టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా పార్టీలోకి వస్తున్న వారి పార్టీ కండువా కప్పి, సాధరంగా పార్టీలోకి ఆహ్వానించారు ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో ప్రవేశపెడుతున్న అనేక బృహత్తర పథకాలు అన్నీ వర్గాల వారికి సంతృప్తిని ఇస్తున్నాయని.., త్వరలో మాచర్ల నియోజకవర్గంలో వైసీపీ ఖాళీ అవ్వడం ఖాయమని జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దళిత బహుజన సంక్రమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుక్కమూడి ప్రసాద్ కు

# గౌరవ డాక్టరేట్ అవార్డు






**దుర్గి : అక్టోబర్ 05 ఆదివారం ( లక్ష్యం న్యూస్)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం దుర్గి మండలం ముటుకూరు గ్రామ కాపరస్తుడైన దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కుక్కమూడి ప్రసాద్ అలియాస్ ప్రసాదరావు కు గౌరవ డాక్టరేట్ అవార్డు వచ్చిందని దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుక్కమూడి ప్రసాద్ పత్రిక విలేకరులకు ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం హైదరాబాదులోని రవీంద్రభారతిలో మినీ హాల్ నందు జరిగిన తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ మరియు ఐఎస్ఓ గుర్తింపు పొందిన అతిపెద్ద అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ దుగ్గిరాల గుంటూరు జిల్లా వారు పద్మభూషణ్ గుర్రం జాషువా స్మారక కళాపరిషత్ 37వ వార్షికోత్సవం మరియు మహాకవి గుర్రం జాషువా 130వ జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయనకు గౌరవ డాక్టరేట్ అవార్డు రావడం జరిగిందని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి ప్రముఖ సాహితి వేత్త పద్మశ్రీ కొలకలూరి ఇనాక్ మరియు అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ పెద్దిటి యోహాన్ చేతులు మీదుగా ఈ అవార్డు అందుకోవటం జరిగిందని ఆయన తెలియజేశారు. అవార్డుతోపాటు మెడల్, గౌరవ డాక్టరేట్ సర్టిఫికెట్ అందజేశారు ఈసందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ గత 18 సంవత్సరముల నుండి సామాజిక కార్యకర్తగా సమాజంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ పేద ప్రజలకు నేను అందిస్తున్న నా సేవలను గుర్తించి నాకు ఈ అవార్డు అందజేసినందుకు కొలకలూరి ఇనాక్, పెద్దిటి యోహాను లకు కృతజ్ఞతలు తెలియజేశారు. గౌరవ డాక్టరేట్ అవార్డు రావటం చాలా సంతోషంగా ఉందాని, సమాజంలో మరింత సేవలు అందించడానికి నాలో ఉత్సాహం కలిగించిందని ఆయన అన్నారు. ఈ అవార్డు రావడానికి సహకరించిన మిత్రులందరికీ ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

# భారతదేశ ప్రధాన తేదీలు, దినోత్సవాలు

- **ప్రశ్న:** స్వాతంత్ర్య దినోత్సవం ఎప్పుడు జరుపుకుంటారు?
సమాధానం: 15 ఆగస్టు న
- **ప్రశ్న:** గణతంత్ర దినోత్సవం ఎప్పుడు జరుపుకుంటారు?
సమాధానం: 26 జనవరి న
- **ప్రశ్న:** గాంధీ జయంతి ఎప్పుడు జరుపుకుంటారు?
సమాధానం: 2 అక్టోబర్ న
- **ప్రశ్న:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఎప్పుడు జరుపుకుంటారు?
సమాధానం: 8 మార్చి న
- **ప్రశ్న:** ఉపాధ్యాయ దినోత్సవం ఎప్పుడు జరుపుకుంటారు?
సమాధానం: 5 సెప్టెంబర్ న
- **ప్రశ్న:** బాలల దినోత్సవం ఎప్పుడు జరుపుకుంటారు?
సమాధానం: 14 నవంబర్ న
- **ప్రశ్న:** జాతీయ ఓటర్ల దినోత్సవం ఎప్పుడు?
సమాధానం: 25 జనవరి న
- **ప్రశ్న:** రాజ్యాంగ దినోత్సవం ఎప్పుడు జరుపుకుంటారు?
సమాధానం: 26 నవంబర్ న
- **ప్రశ్న:** ప్రపంచ పర్యావరణ దినోత్సవం ఎప్పుడు?
సమాధానం: 5 జూన్ న
- **ప్రశ్న:** అంతర్జాతీయ కార్మిక దినోత్సవం ఎప్పుడు?
సమాధానం: 1 మే న
- **ప్రశ్న:** ప్రపంచ ఆరోగ్య దినోత్సవం ఎప్పుడు?
సమాధానం: 7 ఏప్రిల్ న
- **ప్రశ్న:** భారతదేశంలో విజ్ఞాన దినోత్సవం ఎప్పుడు జరుపుకుంటారు?
సమాధానం: 28 ఫిబ్రవరి న
- **ప్రశ్న:** అమరవీరుల దినోత్సవం ఎప్పుడు జరుపుకుంటారు?
సమాధానం: 30 జనవరి న
- **ప్రశ్న:** అంతర్జాతీయ యోగా దినోత్సవం ఎప్పుడు?
సమాధానం: 21 జూన్ న
- **ప్రశ్న:** మానవ హక్కుల దినోత్సవం ఎప్పుడు జరుపుకుంటారు?
సమాధానం: 10 డిసెంబర్ న

## చత్రపతి శివాజీ మహారాజ్ దక్షిణ దిగ్విజయ యాత్ర

## ప్రారంభించిన కొత్త రామకృష్ణ



**అక్టోబర్ 5 : (లక్ష్యం)**

శ్రీ చత్రపతి శివాజీ తెలుగు నేలలో అడుగుపెట్టి 348 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దక్షిణ యాత్ర ప్రారంభించారు ఈ యాత్ర విజయవాడ నుంచి మంగళగిరి మీదుగా గుంటూరు సత్తెనపల్లి పిడుగురాళ్ల నర్సపేట త్రిపురాంతకం దోరణాలు శ్రీశైలంలో పూర్తి అవుతుంది. దానిలో భాగంగా సత్తెనపల్లిలో ఈ యాత్రను సత్తెనపల్లి శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాని ఆర్యవైశ్య యువజన సంఘం స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కొత్త రామకృష్ణ జండా ఊపి యాత్ర నీ ప్రారంభించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి చత్రపతి శివాజీ యూత్ సభ్యుడు ఫిరోజి మాట్లాడుతూ సత్తెనపల్లి ఈ యాత్రని ప్రారంభించే అవకాశం మాకు ఇచ్చిన సభ్యులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. కొత్త రామకృష్ణ మాట్లాడుతూ ఇంతటి సదవకాశాన్ని నా చేతుల మీదుగా ప్రారంభించటం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని హిందువులని ఏకతాటి మీద నిలిపిన ఏకైక వ్యక్తి చత్రపతి శివాజీ మహారాజ్ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పులహరి. ఫిరోజి , పులహరి బానోజీ, కులహరి వెంకోజీ చిన్న శివాజీ, పెద్ద శివాజీ, బద్రి నారాయణ గారు, రఘు, నరసింహ చార్యులు గారు, కళ్యాణ్, ప్రసాద్, పవన్, శ్రీకాంత్, పులహరి గోవిందరావు,

## ఏ రంగంలోనైనా నిబద్ధతతో పనిచేస్తే విజయం లభిస్తుంది

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీదేవి






**దెందులూరు, అక్టోబర్ 5 : (లక్ష్యం)**

కృషితో నాస్తి దుర్భిక్షం అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీదేవి అన్నారు. పట్టుదలతో చేసే ఏ ప్రయత్నం కూడా మంచి ఫలితాలను ఇస్తుందని ఆమె అన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని, ఖైదీల సంక్షేమ దినోత్సవం రోజు జిల్లా జైలు కోఆర్డినేటర్ గా పనిచేస్తున్న కొత్తపల్లి వినోద్ కుమారును ఆమె షీల్డ్ దుస్సాలువతో సత్కరించి అభినందించారు. ఖైదీల ప్రవర్తన మార్పుకు యోగ సాధన చేర్చడంతోపాటు, వారి ఆరోగ్య పరిరక్షణకై వైద్య పరీక్షలు చేయించి అవసరానికి మందులు పంపిణీ చేస్తున్న సేవలను గుర్తించి వినోద్ ను సత్కరించినట్లు ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా సబ్ జైల్ల అధికారి, ఏలూరు జిల్లా జైలు సూపర్డెంట్ సి హెచ్ ఆర్ వి స్వామి, జైలర్స్, ఇతర న్యాయవాదులు, వైద్యులు, జైలు సిబ్బంది ఉన్నారు. ఏపీ సాక్స్ ఉద్యోగిగా ఉత్తమ సేవలందించినందుకు ప్రధాన న్యాయమూర్తి నుండి ఉత్తమ ఉద్యోగ అవార్డు అందుకున్న కొత్తపల్లి వినోద్ కు అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు.

## పినకడిమి లో" ఆటో డ్రైవర్ల సేవలో "కార్యక్రమ సంబరాలు



**దెందులూరు, అక్టోబర్ 5:( లక్ష్యం)**

దెందులూరులో రెండవ రోజు "ఆటో డ్రైవర్ల సేవలో" కార్యక్రమం సంబరాలు – ఆదివారం పినకడమీ గ్రామంలో యువశక్తి ఆటో ఓనర్స్ అండ్ వర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన "థాంక్యూ" కార్యక్రమంలో ఆటో డ్రైవర్ సోదరులతో కలిసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని పేద, బడుగు, బలహీన, వర్గాలకు, శ్రామిక, కార్మిక సహా అన్ని రంగాలకు చెందిన ప్రతి ఒక్కరికి కూడా కూటమి ప్రభుత్వం అన్ని విధాల అండగా నిలిచి వారి అభివృద్ధి సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషి చేస్తుందని, రాష్ట్ర అభివృద్ధితో పాటు ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడే విధంగా కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ చిత్తశుద్ధితో కృషి చేసి అండగా నిలుస్తుందని ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే తెలిపారు. మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం ద్వారా ఉపాధి తగ్గిన గ్రామీణ ప్రాంతాల ఆటోడ్రైవర్లకు సైతం ప్రత్యామ్నాయ అవకాశాలు కల్పించి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

## తేజ రిపోర్టర్ కుమారుడు కృష్ణకు గంగమ్మ గుడిలో కేశఖండన



బిఎన్టీఆర్ జిల్లా నందిగామబినియోజకవర్గం కంచికచర్ల మండలం కీసరలో నివాసముంటున్న రిపోర్టర్ సూర్య తేజ కుమారుడు చిరంజీవి ఆదిత్య కృష్ణ కేశఖండన కార్యక్రమం ఆదివారం తెనాలి దగ్గర తాడిపోయిన పాలెం గ్రామంలో గంగమ్మ తల్లి గుడిలో ఘనంగా నిర్వహించారు. బిఈ కార్యక్రమానికి నందిగామ మీడియా మిత్రులు హాజరై షాబాన్ పాషా లక్ష్యం పేపర్,రమాదేవి చట్టం పేపర్,గాడిపర్తి సీతారాం వనిత tv,రాజు జూమ్ ఇన్ పేపర్ తలమాల అబిలాష్ 7 tv, ప్రవీణ్ ప్రజా దళం పేపర్,చిరంజీవి ఆదిత్యకృష్ణను దీవించారు.

# న్యాయమూర్తులు సమాజశ్రేయస్సులో

## భాగస్వాములు కావడం అభినందనీయం ప్రత్తిపాటి










**-ఉన్నతస్థానాల్లో ఉన్న వివిధ రంగాల ప్రముఖులు పీ-4లో భాగస్వాములై ముఖ్యమంత్రి సత్సంకల్పానికి తగిన సహాయసహాకారాలు అందించాలి.**

**చిలకలూరిపేట అక్టోబర్ 5 లక్ష్యం న్యూస్**

న్యాయాన్ని పరిరక్షించడమే గాక, న్యాయమూర్తులు సమాజశ్రేయస్సు కోసం, ప్రకృతి పరిరక్షణకోసం తమవంతు కృషిచేయడం స్వాగతించాల్సిన అంశమని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అభిప్రాయపడ్డారు. ఆదివారం బొప్పూడిలో దేవాదాయశాఖ ఆద్వర్యంలో హైకోర్ట్ న్యాయమూర్తి జస్టిస్ బీ.కృష్ణమోహన్ సమక్షంలో గ్రామంలోని వేంకటేశ్వర, చెన్నకేశవ స్వామి ఆలయాల దివ్యవనంలో జరిగిన నక్షత్ర వనమహోత్సవ ప్రారంభ కార్యక్రమంలో ప్రత్తిపాటి పాల్గొన్నారు. హైకోర్టు న్యాయమూర్తులు, జిల్లా కలెక్టర్, ఎస్పీ, వివిధ శాఖల అధికారులతో కలిసి మొక్కలు నాటిన అనంతరం ప్రత్తిపాటి మాట్లాడారు. బొప్పూడి గ్రామానికి చెందిన ఎందరో వ్యక్తులు వివిధ రంగాల్లో ఉన్నతస్థానాల్లో ఉండటం సంతోషకరమని, వారి సహకారంతో గ్రామం వేగంగా అభివృద్ధి చెందిందని, గ్రామాభివృద్ధికి తగిన సహాయ సహకారాలు అందించడానికి తనవంతు కృషి చేస్తున్నట్టు ప్రత్తిపాటి తెలిపారు. హైకోర్ట్ న్యాయమూర్తి గ్రామంలోని ఆలయాల అభివృద్ధికి విశేష కృషి చేశారన్నారు. కొండపైన ఉన్న ఆలయాలకు వెళ్లే రహదారిని మరింత అభివృద్ధి చేయాలని, అందుకు వారు సహకరించాలని ఈ సందర్భంగా ప్రత్తిపాటి విజ్ఞప్తి చేశారు. బొప్పూడికి చెందిన సంపన్నులు, ఎన్నారైలు, వివిధరంగాల్లో ఉన్న ప్రముఖులు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పీ-4 విజయవంతానికి తమ వంతు కృషి చేయాలని ప్రత్తిపాటి కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సత్సంకల్పమైన పేదరిక నిర్మూలనలో భాగస్వాములై తమతమ గ్రామాల్లోని పేదల అభ్యున్నతికి సహకరించాలన్నారు.

# కూటమి సారధ్యంలో సంక్షేమం పరుగులు

## ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



**వెల్దుర్తి : అక్టోబర్ 05 ఆదివారం ( లక్ష్యం న్యూస్)**

సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్రంలో సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వం పరుగులు పెట్టిస్తోందని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం మండలంలోని మండాది గ్రామంలో మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పల్లెపండుగ కార్యక్రమంలో భాగంగా మిని గోకులం షెడ్ కు ఎమ్మెల్యే భూమి పూజ చేసి, శాస్త్రోక్తంగా శంకుస్థాపన నిర్వహించారు. అభివృద్ధి, సంక్షేమమే కొలమానంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేయడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడిలో ప్రసాద్, పంచాయితీ ఏఈ పాశం శ్రీనివాసరెడ్డి, పంచాయతీ సెక్రటరి ప్రసాద్, ఏపీవో రేఖా జ్యోతి, టీడీపీ తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరి కుర్రి శివారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు గుజ్జుల పాపిరెడ్డి, చిన్నపురెడ్డి అంకిరెడ్డి, అన్నపురెడ్డి రామలింగారెడ్డి, మూల వెంకట చెన్నారెడ్డి, సుంకర కొండా, మూలంరెడ్డి రోశిరెడ్డి, గన్నవరపు గాలయ్య, దేశం లక్ష్మారెడ్డి, గన్నవరపు కేశవ తదితరులు పాల్గొన్నారు.

# కనకదుర్గమ్మ నిమజ్జనోత్సవం వైభవంగా

## పెద్దవడ్లపూడిలో మేళతాళాల మధ్య నిమజ్జన కార్యక్రమం



**మంగళగిరి అక్టోబర్ 05 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**

పెద్దవడ్లపూడి గ్రామంలో శనివారం శ్రీ కనకదుర్గమ్మ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నవరాత్రి నిమజ్జనోత్సవం భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. అమ్మవారిని పూలతో, అలంకరించిన ఊరేగింపులో భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. గ్రామ వీధులన్నీ అమ్మవారి జయజయధ్వానాలతో మార్మోగాయి. మేళతాళాలు, కనకతప్పట్ల సవ్వడులు వాతావరణాన్ని ఉత్సవమయం చేశాయి...ఈ సందర్భంగా మంగళగిరి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్‌చందు ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. . గ్రామ పెద్దలు, కమిటీ సభ్యులు నిమజ్జన ఏర్పాట్లను సమర్థంగా నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని "జై కనకదుర్గమ్మ" అంటూ భక్తి జ్వాలలు రగిలించారు. గ్రామ యువత సాంస్కృతిక కార్యక్రమాలతో ఉత్సవానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు..ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, అమ్మవారి ఆశీస్సులతో గ్రామానికి సుభిక్షం, శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.నిమజ్జనోత్సవం అనంతరం భక్తులు అమ్మవారి నామస్మరణతో ముగ్ధులయ్యారు.

# గంజాయి విక్రయదారుల అరెస్ట్ - విద్యార్థులే లక్ష్యంగా చేసుకొని

## గంజాయి ముఠా కార్యకలాపాలు

- ఆరుగురిని పట్టుకుని రెండు కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్న పోలీసులు
- విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించిన గ్రామీణ సీఐ వై శ్రీనివాసరావు ఎస్సై చిరుమామిళ్ల వెంకట్





**మంగళగిరి అక్టోబర్ 05 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**

గంజాయి విక్రయించిన వినియోగించిన చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు యువకులు విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిస కావద్దని, మాదకద్రవ్యాల మోజులో పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని వారు సూచించారు. యువకులు, విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని గంజాయి విక్రయ కార్యకలాపాలు సాగిస్తున్న ముఠాను మంగళగిరి గ్రామీణ పోలీసులు అరెస్టు చేశారు.. ఈ సందర్భంగా ఆరుగురు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి రెండు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటనపై గ్రామీణ పోలీస్‌స్టేషన్‌లో మారక ద్రవ్యాల నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ను ప్రారంభించారు. ఆదివారం మంగళగిరి గ్రామీణ పోలీస్ సర్కిల్ అధికారి కార్యాలయంలో ఈ మేరకు విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. మంగళగిరి గ్రామీణ సిఐ వై శ్రీనివాసరావు ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్ లు మీడియాతో మాట్లాడుతూ బేతపూడి గ్రామానికి చెందిన బేతపూడి చందు,, పెద్దవడ్లపూడికి చెందిన జొన్నలగడ్డ ఆనంద్, మంగళగిరి బాప్టిస్ట్ పేటకు చెందిన బుల్లా రవి, ఆత్మకూరు గ్రామానికి చెందిన కొండిటి తేజ మంగళగిరి టిప్పర్లబజార్‌కు చెందిన కంచర్ల చైతన్య, నిడమర్రు గ్రామానికి చెందిన దూరు లక్ష్మణరావు లు ఇంకా ఇద్దరు నిందితులు ు నవులూరు గ్రామానికి చెందిన సత్విక్, నిడమర్రుకు చెందిన నగేష్ పరారీలో ఉన్నారని సిఐవై శ్రీనివాసరావు, ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్ లో తెలిపారు... ఈ కేసులో పట్టుబడిన నిందితులు అందరూ 25 సంవత్సరాల లోపు యువకుల కావడం గమనార్హం అని వారు తెలిపారు. ప్రధాన నిందితులు విశాఖపట్నం జిల్లా పాడేరు కొండ ప్రాంతంలో గుర్తుతెలియని వ్యక్తుల వద్ద నుండి కిలోకు ఐదు వేల రూపాయల చొప్పున గంజాయిని కొనుగోలు చేసి, చిన్న చిన్న పొట్లాలుగా మార్చి ఒక్కొక్క పొట్లాను ఐదు వందల రూపాయలకు అమ్మేవారని వారు తెలిపారు. యువకులు, విద్యార్థులు వారికి ప్రధాన కొనుగోలుదారులని, వీరిని ఆకర్షించడానికి సామాజిక మాధ్యమాల ద్వారా పరిచయాలు పెంచుకున్నారని విచారణలో బయటపడినట్లు వారు తెలిపారు..తక్కువ సమయంలో డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో సదరు నిందితులు ఒకరికి ఒకరు పరస్పరం తోడ్పాటునిస్తూ గంజాయి కొనుగోలు, పొట్లాలు తయారు చేయడం, అమ్మకం వంటి పనులను పంచుకుని గంజాయి కార్యకలాపాలు కొనసాగించినట్లు వారు పేర్కొన్నారు.. ఇటీవల పాడేరు ప్రాంతం నుండి తెచ్చుకున్న రెండు కిలోల గంజాయిని మంగళగిరి అంతర్జాతీయ క్రీడా మైదానం సమీపంలో పంపిణీ చేయడానికి సిద్ధమవుతుండగా పోలీసులు అక్కడికి చేరుకుని వారిని అదుపులోకి తీసుకున్నట్లు వారు చెప్పారు. మధ్యవర్తుల సమక్షంలో గంజాయిని స్వాధీనం చేసుకుని, నిందితులను న్యాయస్థానం ముందు హాజరు పరచనున్నట్లు గ్రామీణ సియవై శ్రీనివాసరావు గ్రామీణ ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్ లు తెలిపారు. పరారీలో ఉన్న ఇద్దరిని కూడా త్వరలో పట్టుకుంటామని వారు స్పష్టం చేశారు. ఈ కేసు దర్యాప్తులో సీఐ,ఎస్ఐ లతోపాటు సిబ్బంది ఏఎస్ఐ రమేష్, హెడ్ కానిస్టేబుల్ అంకమ్మరావు, కానిస్టేబుల్ లు రాము, సాగర్ బాబు, పాల్గొని మెరుగైన పనితీరును ప్రదర్శించినట్లు అధికారులు తెలిపారు.

# విద్యాలయాలు ఉన్నతంగా తీర్చే పరిశ్రమలు

## మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి

**దుర్గి : అక్టోబర్ 05 ఆదివారం (లక్ష్యం న్యూస్)**



విద్యాలయాలు ఉన్నత విలువలు తీర్చే పరిశ్రమలని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి వివరించారు. ఆదివారం మండల పరిధిలోని ఆత్మకూరు సివారులోని బుగ్గవాగు చేపల కాలనీ వెళ్లే దారిలో కళ్లం అనీలారెడ్డి ఆధ్వర్యంలో అధునాతన హంగులతో రూపుదిద్దుకుంటున్న ఇంటర్నేషనల్ స్కూల్ నూతన నిర్మాణాలకు ఎమ్మెల్యే భూమిపూజ చేసి.., శంకుస్థాపన కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దుర్గి ఎంపీపీ యేచూరి శంకర్, మాచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ మధు, తెలుగు యువత రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరి కుర్రి శివారెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కళ్లం రామాంజిరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు రామకృష్ణ, గోపిరెడ్డి, పాపిరెడ్డి, రమేష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబు, డిప్యూటీ పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ల చిత్రపటాలకు పాలాభిషేకం.

## కొత్తపేటలో ఆటో డ్రైవర్ల సమక్షంలో రంగిశెట్టి నరేంద్ర ఆధ్వర్యంలో కార్యక్రమం

**మంగళగిరి అక్టోబర్ 05 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**



మంగళగిరి ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమంలో భాగంగా శనివారం ఆటో సోదరులకు రూ.15 వేలు నగదును జమ చేశారు. ఈ సందర్భంగా మంగళగిరి పట్టణంలోని కొత్తపేట 1,2 వార్డులలో ఆటో సోదరులతో కలిసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యా ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ బాబు ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. బాణసంచా కాల్చి మిఠాయిలు పంచి కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. కూటమి ప్రభుత్వానికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఆటో డ్రైవర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో 2 వ వార్డు మాజీ కౌన్సిలర్ రంగిశెట్టి నరేంద్ర (బాబి) శివాలయం ట్రస్ట్ బోర్డ్ మెంబర్ సుఖమంచి గిరీబాబు, టౌన్ కమిటీ మెంబర్ తాడిగిరి సుధీర్, 2 వ వార్డు అధ్యక్షులు కట్ట దుర్గాప్రసాద్ ప్రధాన కార్యదర్శి ఫణిదపు మల్లేశ్వరరావు 1వ వార్డు అధ్యక్షుడు సైనాదం శ్రీనివాసరావు పూజల శ్రీనివాసరావు పెద్దబ్బాయి మంగళగిరి శ్రీనివాసరావు బండారు రమేష్ కొనీశెట్టి దుర్గారావు సజ్జ సాయి కుమార్ రాగవరపు గోపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వమంటేనే సంక్షేమం

## ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



**కారంపూడి : అక్టోబర్ 05 ఆదివారం (లక్ష్యం న్యూస్)**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలం కేంద్రంలో వినుకొండ రోడ్డులోని యానాది కాలనీలో రెండు మిని గోకులాల షెడ్లకు భూమి పూజ చేసి, శాస్త్రోక్తంగా శంకుస్థాపన క్రతువును నిర్వహించారు. సేద్యానికి ఊతానిచ్చే పశుపోషణకు కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు పెద్దపీఠ వేస్తున్నాయి ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గంటా శ్రీనివాసరెడ్డి, ఏపీవో నాగేశ్వరరావు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పంగులూరి అంజయ్య, సర్పంచ్ సరస్వతి బాలు నాయక్, మండల పార్టీ అధ్యక్షులు గోళ్ల సురేష్ యాదవ్, పార్టీ సీనియర్ నాయకులు పంగులూరి పుల్లయ్య, ఉన్నం లక్ష్మీనారాయణ, చప్పిడి రాము, బొల్నేడి శ్రీనివాసరావు, మునిగోటి సత్యం, బొమ్మిన శేషగిరిరావు, బాలకృష్ణ, తండా మస్తాన్ జానీ తదితరులు పాల్గొన్నారు.

# గురవయ్య పార్థివ దేహానికి నివాళులర్పించిన

## మర్రి రాజశేఖర్.



**యడ్లపాడు అక్టోబర్ 5 లక్ష్యం న్యూస్**

మండలంలోని పుట్టకోట గ్రామం సీనియర్ నాయకులుపల్నాటిగురవయ్యస్వర్గస్తులైనారు. ఈ విషయం తెలుసుకొన్న శాసన మండలి సభ్యులు మర్రి రాజశేఖర్ వారి స్వగృహం వద్ద ఉన్న పార్థివ దేహానికి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించరు. వారి వెంట మానం సాంబయ్య, దుర్గారావు, మద్దూరి వీరారెడ్డి, మద్దూరి శ్రీనివాస్ రెడ్డి,కల్లూరి బుజ్జి, పల్నాటి వెంకటేశ్వర్లు, పల్నాటి తిరుపతిరావు తదితరులున్నారు.

# బొగ్గవరపు అంకమ్మరావు కుమార్తెను

## ఆశీర్వదించిన ప్రత్తిపాటి కుటుంబ సభ్యులు



**చిలకలూరిపేట అక్టోబర్ 5 లక్ష్యం న్యూస్**

పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త బొగ్గవరపు అంకమ్మరావు కుమార్తె నిశ్చితార్ధ వేడుకకు హాజరై ఆ నూతన జంటను మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు, వారి సతీమణి వెంకటకుమారి, వారి కుమార్తె డాక్టర్ స్వాతి ఆశీర్వదించరు. ఈ కార్యక్రమంలో దర్శి నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ కొమ్మినేని రేష్మ, డాక్టర్ తేళ్ళ హర్షిత విచ్చేసి నూతన జంటను ఆశీర్వదించారు.

# పలు శుభకార్యాలకు హాజరై శుభాకాంక్షలు తెలియజేసిన మర్రి రాజశేఖర్



**చిలకలూరిపేట అక్టోబర్ 5 లక్ష్యం న్యూస్**

నాదెండ్ల మండలం గణపవరం గ్రామ వాస్తవ్యులు సొలస నాగమల్లేశ్వరరావు నూతనంగా నిర్మించుకున్న స్వగృహానికి గృహ ప్రవేశ వేడుక జరుగుచుండగా, ఆ వేడుకలో శాసన మండల సభ్యులు మర్రి రాజశేఖర్ పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. చిలకలూరిపేట మండలం కట్టుబడి వారి పాలెం వాస్తవ్యులుముత్యాల వెంకటయ్య మనుమడి ( సందీప్ కుమార్ కుమారుడి) అన్నప్రాసన వేడుక వారిస్వగృహం వద్ద ఉన్న అంకమ్మ స్వామి దేవస్థానంనందుజరుగుచుండగాఆవేడుకకు శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ హాజరై చిన్నారి విశ్వక్ కుమార్ కిస్వీట్ తినిపించి,ఆశీర్వదించరు. ఈవేడుకలో వారి వెంటతిమ్మిశెట్టి కోటేశ్వరరావు,తిమ్మిశెట్టి సాంబశివరావు,ముత్యాల రామారావు,ముత్యాల వెంకయ్య, మాగం వెంకటేశ్వర్లు,తిమ్మిశెట్టి శ్రీనివాసరావు ,ఉప్పు వెంకటేశ్వర్లు, రామిశెట్టి సాంబశివరావు తదితరులున్నారు.

# సంతకాల సేకరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి




**గుంటూరు అక్టోబర్ 5 లక్ష్యం ప్రతినిధి**

ప్రధాని మోడీకి ఎలక్షన్ కమిషన్ దాసోహం అయిందని కేంద్ర కేంద్ర మాజీ మంత్రి జెడి సేలం, రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జ్ పాఠక్ వర్మ ఆరోపించారు. ఆదివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో కాంగ్రెస్ శ్రేణులతో విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శీలం ,పాఠక్ వర్మ మాట్లాడారు. బీహార్లో సుమారు 60 లక్షల ఓటర్లను జాబితా నుండి తొలగించేందుకు మోడీ ప్రణాళిక సిద్ధం చేస్తే ,ఎలక్షన్ కమిషన్ తందానా అంటూ తొలగించిందన్నారు .తమ నేత రాహుల్ గాంధీ పోరాట ఫలితంగా, న్యాయస్థానాల తీర్పులు ఫలితంగా ఎట్టకేలకు ఎలక్షన్ కమిషన్ కొంత దిగి వచ్చిందన్నారు. అయితే ఇప్పటికీ బీహార్ తో పాటు పలు రాష్ట్రాల్లో ఓటర్ల జాబితాను తనకు అనుకూలంగా మార్చుకునేందుకు ఈసీని అడ్డం పెట్టుకొని ప్రధాని మోడీ, హోం మంత్రి అమిత్ షా రాజకీయ లబ్ధి పొందారు అన్నారు. బీహార్లో మాత్రం ఓటర్ల జాబితా లో ఔక తవకలు కొనసాగుతూనే ఉన్నాయన్నారు. ఈ నేపథ్యంలో ఎలక్షన్ కమిషన్ చర్యలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా ముఖ్యంగా, ఆంధ్రప్రదేశ్లో ప్రజా సంతకాల సేకరణకు కాంగ్రెస్ పార్టీ శ్రీకారం చుట్టిందన్నారు. కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని విజయవంతం చేయాలని కాంగ్రెస్ శ్రేణులకు ,ప్రజలకు కేంద్ర మాజీ మంత్రి జేడీశీలం రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జి పాటక వర్మపిలుపునిచ్చారు.

# చట్ట విరుద్ధ కార్యకలాపాలపై నిఘా - డ్రోన్ ఎగురవేతతో పరిశీలన

## మంగళగిరి గ్రామీణ ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్



**మంగళగిరి అక్టోబర్ 05 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**

చట్ట విరుద్ధ కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు మంగళగిరి గ్రామీణ ఎస్సై చిరుమామిళ్ల వెంకట్ తెలిపారు. మంగళగిరి గ్రామీణ మండల పరిధిలోని ఎర్రబాలెం ఇండస్ట్రియల్ ఏరియాలో చట్ట విరుద్ధ కార్యకలాపాల నిర్మూలన చర్యల్లో భాగంగా పోలీసులు ఆదివారం డ్రోన్ సహాయంతో విస్తృత నిఘా నిర్వహించారు...అనుమానిత ప్రదేశాలను డ్రోన్ ద్వారా పరిశీలించి బహిరంగ మద్యపానం, గంజాయి సేవించడం, జూదం వంటి అక్రమ కార్యకలాపాలపై దృష్టి సారించారు. ఈ క్రమంలో ముగ్గురు వ్యక్తులు బహిరంగ ప్రదేశంలో మద్యం సేవిస్తూ కనిపించడంతో వారిని పట్టుకుని, వారిపై బహిరంగ మద్యపాన కేసులు నమోదు చేసినట్లు ఎస్సై వెంకట్ తెలిపారు. ప్రజా శాంతి భద్రతను కాపాడేందుకు, సమాజంలో చట్టపరమైన క్రమశిక్షణను నెలకొల్పేందుకు ఇలాంటి సాంకేతిక ఆధారిత నిఘా చర్యలు నిరంతరం కొనసాగుతాయని గ్రామీణ ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్ పేర్కొన్నారు.

# గిరిజన గురుకులాల్లో తాత్కాలిక ఉపాధ్యాయులకు న్యాయం చేయండి

- రెండు, మూడు దశాబ్దాలుగా పనిచేస్తున్న వీరి స్థానలో మెగా డీఎస్సీ ఎంపికైన వారికివొద్దు
- లోక్ జనశక్తి పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షులు జొన్నలగడ్డ విజయ్ కుమార్ డిమాండ్

**సత్తెనపల్లి,అక్టోబర్ 5(లక్ష్యం న్యూస్):**

గిరిజన గురుకుల ఆశ్రమ పాఠశాలల్లో రెండు, మూడు దశాబ్దాలుగా పనిచేస్తున్న తాత్కాలిక( అవుట్ సోర్సింగ్ ) ఉపాధ్యాయులను తొలగించకుండా న్యాయం చేయాలని లోక్ జనశక్తి పార్టీ(రామ్ విలాస్) పల్నాడు జిల్లా అధ్యక్షులు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. సత్తెనపల్లి పార్టీ జిల్లా కార్యాలయంలో బాధిత ఉపాధ్యాయులతో కలిసి ఆయన పాత్రికేయులతో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 164 పాఠశాలలో 1600 మంది ఉపాధ్యాయులు అవుట్ సోర్సింగ్ ద్వారా పనిచేస్తున్నారని, వారిని కాదని మెగా డీఎస్సీ లో ఎంపికైన వారికిచ్చి వీరికి అన్యాయం చేయొద్దని ఆయన పేర్కొన్నారు. వాస్తవానికి ఆశ్రమ పాఠశాలల్లో ఉపాధ్యాయుల భర్తీ



మాట్లాడుతున్న జొన్నలగడ్డ

చేయాలంటే ఆ పాఠశాల బైలా ప్రకారంగా ప్రత్యేక నోటిఫికేషన్ జారీ చేసి మాత్రమే భర్తీ చేయాల్సి ఉందన్నారు. తాత్కాలిక, అవుట్ సోర్సింగ్, రోజువారి వేతనాలు, థర్డ్ పార్టీ అవుట్ సోర్సింగ్ విధానంతో మూడు సంవత్సరాలు నిండిన వారికి ప్రభుత్వ ఉద్యోగాలతో సమానంగా వేతనాలు ఇవ్వాలని సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. అలా ఇవ్వని పక్షంలో ఆర్టికల్ 14, 15, 16 ఉల్లంఘన కిందే పరిగణించి ప్రభుత్వాలు వారి నుంచి ఆర్థిక దోపిడి చేస్తుందని భావించాల్సి వస్తుందని ధీరమ్ సింగ్ వర్సెస్ ఉత్తర ప్రదేశ్ కేసులో తీర్పు ఇచ్చిందని గుర్తు చేశారు. అయితే కూటమి ప్రభుత్వం గురుకుల పాఠశాల ద్వారా నోటిఫికేషన్ ఇవ్వకుండా, సుప్రీంకోర్టు తీర్పు రెండిటిని కాదని పని చేస్తున్న తాత్కాలిక ఉపాధ్యాయులను తొలగించి మెగా డీఎస్సీ లో ఎంపికైన వారితో భర్తీ చేయాలని చూడటం తగదన్నారు. గిరిజన శాఖ మంత్రి సంధ్యారాణి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు మరోసారి పరిశీలించి వారికి న్యాయం చేయాలని ఆయన కోరారు. ఈ విషయమే పార్టీ రాష్ట్ర అధ్యక్షులు చందోలు సత్యనారాయణ, పార్టీ జాతీయ అధ్యక్షులు, కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వన్ దృష్టికి తీసుకెళ్లి వారి సూచన మేరకు భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తామని ఆయన చెప్పారు. సమావేశంలో ఉపాధ్యాయులు చెమట నాగేశ్వరావు, మందడపు శ్రీనివాసరావు, పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అమెరికాలోని బోస్టన్ నగరంలో జరిగిన మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో

## టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోడెల శివరాం

**సత్తెనపల్లి,అక్టోబర్ 5(లక్ష్యం న్యూస్):**

అమెరికాలోని బోస్టన్ నగరంలో జరిగిన మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోడెల శివరాం ఎన్ఆర్ఐ టీడీపీ సభ్యులుమరియు గ్రేటర్ బోస్టన్ తెలుగు అసోసియేషన్ సభ్యులతో కలిసి పాల్గొని, ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో తెలుగు వెలుగు నందమూరి తారక రామారావు మరియు నవ్యాంధ్రప్రదేశ్ తొలి శాసన సభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు చిత్రపటాలకు ఘన నివాళులు అర్పించడం జరిగినది. ఈ సందర్భంగా డాక్టర్ శివరాం ప్రసంగిస్తూ... తెలుగు వల్లభుడు ఎన్టీఆర్ తెలుగు దేశం పార్టీ స్థాపించి మనందరికీ ఒక గుర్తింపు తీసుకొని వస్తే, మన ఉనికిని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లిన ఘనత గౌరవనీయులు మన ప్రియతమ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుదని ప్రతి రంగంలో తెలుగు వారిలో ఉన్న కష్టపడే తత్వానికి , క్రమశిక్షణకు ప్రపంచ స్థాయిలో గుర్తింపును తీసుకొని వచ్చి, మన వాళ్ళు ఎన్నో విజయాలు సాధించడంలో చంద్రబాబు పాత్ర అనంతం,అజరామరమని తెలిపారు. యువతకు స్ఫూర్తి నారా లోకేష్ ,మన తర్వాత వచ్చేతరాలు కూడా బాగుండాలనే సంకల్పంతో భావి తరాల భవిష్యత్తు కోసం రాష్ట్రంలో గూగుల్ డేటా సెంటర్ ను మన రాష్ట్రంలో ఏర్పాటుకు కృషి చేయడం ఆర్సెలర్, రిలయన్స్ ,మిట్టల్,బీపీసీల్ రిఫైనరీ , గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి మల్టీ నేషనల్ కంపెనీలను మన రాష్ట్రంలో ఏర్పాటు చేయించడానికి చేస్తున్న కృషి , రాబోవు తరాలకు ఒక స్ఫూర్తి దాయకం అవుతుందని తెలియజేస్తూ రాష్ట్ర అభివృద్ధి చరిత్రలో అది ఒక చరిత్రాత్మక ఘట్టం గా నిలిచి పోతుందని, కూటమి ప్రభుత్వం ప్రతి పేదవాడి కుటుంబాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలన్న సంకల్పంతో మన ప్రియతమ ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో ప్రేమతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పీ ఫోర్ గురించి తెలియజేస్తూ, ఈ కార్యక్రమం దేశానికే ఆదర్శంగా చరిత్రలో నిలిచిపోతుందని, ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవ్వాలని పిలుపునిచ్చారు. పుడితే కారణ జన్ముడు ఎన్టీఆర్ లాగా



అమెరికాలోని బోస్టన్ నగరంలో జరిగిన మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోడెల శివరాం

పుట్టాలి, పరిపాలన చేస్తే చంద్రబాబులాగా చేయాలిని తెలిపారు. విపత్కర సమయంలో ఎలా నిలబడి- కలబడి గెలవాలో లోకేష్ గారిని చూసి నేర్చుకోవాలని,నమ్మిన జనం కోసం నిలబడి పోరాటం చేయడంలో పల్నాటి పులి కోడెల గారిని చూసి నేర్చుకోవాలని,విదేశాల్లో వివిధ రంగాలలో స్థిరపడిన ప్రతి ఒక్కరు పీ ఫోర్ కార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యి, ప్రతి పేద కుటుంబాన్ని ఉన్నతమైన స్థాయికి తీసుకొని వెళ్ళాలన్న చంద్రబాబు కల సాకారం అయ్యేలా కృషి చేయాలని అభ్యర్థన చేశారు. సమావేశంలో పలువురు వక్తలు ప్రసంగిస్తూ..కోడెలకు, తమకి గల ఆత్మీయ అనుబంధాన్ని ఈ సందర్భంగా గుర్తు చూసుకొంటూ.. అభివృద్ధికి కేర్ ఆఫ్ అడ్రస్ డాక్టర్ కోడెల. సమస్యలు వచ్చినా, చివరికి ప్రాణాలు పోయినా పర్లేదు అంటూ పణంగా పెట్టి, 35 ఏళ్లు నమ్మిన ఒకే పార్టీ, ఒకే నాయకుడితో కలిసి పని చేసిన వ్యక్తి పల్నాటి పులి డాక్టర్ కోడెల శివప్రసాదరావు,వారిని మనం స్ఫూర్తిగా తీసుకోవాలి. ఆయన గుర్తుకు వస్తే మొదట గుర్తుకు వచ్చేది ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి, అ ఆసుపత్రి విషయంలో ఎన్టీఆర్ కోడెల పై ఉంచిన నమ్మకం కోసం,ఆసుపత్రి అభివృద్ధి కోసం కోడెల ఎన్నో వ్యయ ప్రయాసలకి ఓర్చి లక్షల మంది జీవితాలలో వెలుగులు నింపిన విషయం చరిత్రలో నిలిచిపోతుందని తెలిపారు.

**కోటప్పకొండ గుడిలో దీపం వెలిగినంత కాలం, అ గుడిలో గంట మ్రోగినంత కాలం కోడెల పేరు మారు మోగుతూనే ఉంటుందని తెలిపారు.**


ఎన్ని అవాంతరాలు వచ్చిన పార్టీ కోసం ఆయన నిలబడిన తీరు ఈ సందర్భంగా పలువురు ప్రస్తావిస్తూ కోడెల గారితో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గొంది శ్రీనివాస్ , అనిల్ పోట్లూరి , కృష్ణప్రసాద్ , సూర్య , రాఘవ , సురేష్ ,గోపి , చంద్ర , సతీష్ ,గౌతమ్ చంద్రు , సునీల్ , తారక్ ,వెంకట్ , బోపేష్,ఎన్ఆర్ఐ టీడీపీ సభ్యులు ,తెలుగు అసోసియేషన్ ఆఫ్ గ్రేటర్ బోస్టన్ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# శ్రీ వాసవి యువశక్తి ఆధ్వర్యంలో ఆర్యవైశ్య చలివేంద్ర సంఘ సభ్యులకు ఘన సన్మానం..

**సత్తెనపల్లి,అక్టోబర్ 5(లక్ష్యం న్యూస్):**

శ్రీ వాసవి యువశక్తి ఆధ్వర్యంలో ప్రతి నెల మొదటి ఆదివారం గో సేవలో భాగంగా, ఈ నెలలో ఈ రోజు మొదటి ఆదివారం కాబట్టి గో సేవ కార్యక్రమం నిర్వహించారు. తర్వాత ఆర్యవైశ్య చలివేంద్ర సంఘం సభ్యులందరిని ఘనంగా సన్మానించారు. శ్రీ వాసవి యువశక్తి సభ్యుడు కొల్లిపర నరసింహారావు మాట్లాడుతూ.. ప్రతి నెల మొదటి ఆదివారం గో సేవ నిర్వహిస్తామని తెలియజేశారు.

మరో సభ్యుడు జవ్వాజి సుబ్బారావు మాట్లాడుతూ..దేవీ నవరాత్రులు ఘనంగా నిర్వహించినందుకు చలివేంద్ర సంఘ సభ్యులందరిని ఘనంగా సన్మానించుకోవటం జరిగిందని తెలియజేశారు. ఈ సభాధ్యక్షుడు కొత్త రామకృష్ణ మాట్లాడుతూ శ్రీ వాసవి యువశక్తి సభ్యులందరూ చాలా ఆసక్తిగా ఉన్నారని సేవా కార్యక్రమాల్లో ముందు ఉంటారని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించి మంచి పేరుని తీసుకోని వస్తామని తెలియజేశారు. ఈ




శ్రీ వాసవి యువశక్తి ఆధ్వర్యంలో ఆర్యవైశ్య చలివేంద్ర సంఘ సభ్యులకు ఘన సన్మానం..

కార్యక్రమంలో ఆర్యవైశ్య చలివేంద్ర సంఘం అధ్యక్షుడు బచ్చు కొండలు, గో సంరక్షణ శాల అధ్యక్షుడు పెండ్యాల మల్లయ్య, కొల్లిపర హరికృష్ణ, చిలకల వాసు, వనమా నాగేశ్వరరావు, అయినవోలు వాసు, చలం, భవిరిశెట్టి రంజిత్, సుబ్రహ్మణ్యం, లఘుమవరపు రమేష్ బాబు, వీరందరిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి యువశక్తి సభ్యులు అనీలు, మోహన్, పుల్లారావు, రాధాకృష్ణ మొదలగు వారు పాల్గొన్నారు.

# పాతకాపుకే కమలం ..

**హైదరాబాద్, లక్ష్యం న్యూస్**

హైదరాబాద్ పరిధిలోని జూబ్లీహిల్స్ నియోజకవర్గం బై పోల్ కోసం అన్ని రాజకీయ పార్టీల కుస్తీ పడుతున్నాయి. కాషాయం పార్టీ సైతం కసరత్తు స్పీడప్ చేసింది. ఇప్పటికే కమిటీలు వేసి కాలనీల్లో బూత్ మీటింగ్స్ నడిపిస్తోంది. మానిటరింగ్ కమిటీతో పార్టీ చీఫ్ రాంచందర్ రావు ప్రత్యేక సమావేశం నిర్వహించి.. ప్రస్తుతం ప్రచార వ్యూహాలు, టికెట్ రేసులో ఉన్నవారి పేర్లపై చర్చించినట్లు తెలుస్తోంది. ఇంతకీ బీజేపీ లేటెస్ట్ జూబ్లీహిల్స్ రూట్ మ్యాప్ ఎంటో తెలుసుకుందాం. గ్రేటర్ హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నిక కోసం భారతీయ జనతా పార్టీ కసరత్తు ముమ్మరం చేసింది. పార్లమెంటు సభ్యులు రఘునందన్ రావు, ఎమ్మెల్యే పాయల్ శంకర్, గరికపాటి మోహన్ రావు, చింతల రామచంద్రా రెడ్డి, గౌతంరావులతో బై పోల్ కి మానిటరింగ్ కమిటీ వేసింది అధిష్టానం. నియోజకవర్గంలో ఎప్పటికప్పుడు పార్టీ తరుపు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. బూత్ లెవల్ కమిటీలను ఏర్పాటు చేసుకుని చాపకింద నీరులా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాషాయ దళం క్యాంపెయినింగ్ కొనసాగిస్తోంది. ఇప్పటి వరకు చేపట్టిన కార్యక్రమాలు, ఇక ముందు అనుసరించాల్సిన వ్యూహాలపై మానిటరింగ్ కమిటీతో రాష్ట్ర పార్టీ అధ్యక్షులు రాంచందర్ రావు అత్యవసర భేటి అయ్యారు. బూత్ లెవల్ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలతో పాటు కేంద్రప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజలతో మమేకమయ్యేలా కార్యక్రమా?ల చేపట్టాలని సూచించారు. జూబ్లీహిల్స్ ఓటర్ నాడీ తెలుసుకుని అందుకు తగ్గట్లు ప్రణాళికలు రచించుకుంటున్నారు. ముఖ్యంగా బీజేపీ తరపున అభ్యర్థి ఎవరన్నదానిపై పెద్ద ఎత్తున చర్చ కొనసాగుతోంది. టికెట్ కావాలంటూ ఇప్పటి వరకు రాష్ట్ర నాయకత్వానికి వచ్చిన వినతులపైనా చర్చించినట్లు తెలుస్తోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన హైదరాబాద్ జిల్లా పార్టీ అధ్యక్షులు లంకల దీపక్ రెడ్డి తనకే మళ్లీ అవకాశం ఉంటుందన్న గట్టి ధీమాతో ఉన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా అన్ని కార్యక్రమాలు నియోజకవర్గంలో ఆయనే చూసుకుంటున్నారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సపోర్ట్ తనకే ఉంటుందని, టికెట్ పక్కా లంకలకే అన్న ప్రచారం పెద్ద ఎత్తున సాగుతోంది. మరోవైపు జూబ్లీహిల్స్ బీజేపీ టికెట్ రేసులో లంకల దీపక్ రెడ్డి తర్వాత బలంగా వినిపిస్తున్న పేర్లు కీర్తి రెడ్డి, ఆకుల విజయ, వీరపనేని పద్మ. ఈ ముగ్గురు మహిళా కోటాలో తమకు అవకాశం ఇవ్వాలని అడుగుతున్నారు. కీర్తిరెడ్డి గతంలోనూ జూబ్లీహిల్స్ టికెట్ ఆశించారు. కిషన్ రెడ్డి అనుచర వర్గం కావడం, ఆర్థికంగా బలంగా ఉండటం, మహిళా కేటగిరీ ఆమెకి కలిసి వస్తుందని అనుకుంటున్నారు. ఇప్పటికే ఆమె తన మనసులోని మాట రాష్ట్ర నాయకత్వం ముందు పెట్టినట్లు తెలుస్తోంది. టికెట్ ఆశిస్తున్న మరో మహిళా నేత ఆకుల విజయ. రాష్ట్రంలో బీసీ చూట్టే రాజకీయం నడుస్తున్న వేళ జూబ్లీహిల్స్‌లో బీసీలకు అవకాశం ఇవ్వాలనే అంశాన్ని తెరపైకి తీసుకొచ్చారు. ఆకుల విజయ బీసీ మహిళ. గతంలో మహిళా మోర్చా అధ్యక్షురాలిగా పనిచేయడం, రాష్ట్ర నేతల్లో కొద్దిమంది మద్దతు ఉండటంతో టికెట్ ఇస్తారన్న ఆశలు పెట్టుకున్నారు. అధికార కాంగ్రెస్ బీసీని బరిలోకి దించాలని చూస్తోందని.. బీజేపీ నుంచి కూడా బీసీనైన తనకు సీటు ఇవ్వాలని విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తోంది. మరో బీజేపీ మహిళా నేత వీరపనేని పద్మ కూడా టికెట్ ఇస్తే పోటీ చేస్తానంటూ రిక్వెస్ట్ పెట్టుకున్నారు. మొత్తంగా ఓ వైపు జూబ్లీహిల్స్ లో గెలుపుకోసం వ్యూహాలు రచిస్తూ కార్యక్రమాలు నిర్వహిస్తున్న కమలం పార్టీ.. గెలుపు గుర్రంగా ఎవరిని బరిలోకి దించుతుందన్న ఆసక్తి కంటిన్యూ అవుతోంది..!

# 26 నుంచి చైనాకు విమాన సర్వీసులు

**న్యూఢిల్లీ, లక్ష్యం న్యూస్**

కోవిడ్-19 , గల్వాన్ లోయలో సైనికుల మధ్య జరిగిన ఘర్షణల కారణంగా ఐదేళ్లుగా నిలిచిపోయిన భారత్-చైనా విమాన సర్వీసులు పునఃప్రారంభం కానున్నాయి. అక్టోబరు 2న భారత విదేశాంగ శాఖ ఈ ఒప్పందాన్ని ప్రకటించింది. ఈ నెల 26 నుంచి విమాన సేవలు మొదలవుతాయి. ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టడంతో ద్వైపాక్షిక సంబంధాలు మెరుగుపడుతున్నాయి. పర్యాటకం, వాణిజ్యం, వ్యాపార భాగస్వామ్యాలను ప్రోత్సహించడమే లక్ష్యం. ఇండిగో కోల్‌కతా-గ్వాంగ్జౌ సర్వీసులను ప్రకటించింది.కరోనా వైరస్ వ్యాప్తి, గల్వాన్ లోయ ఘర్షణలతో భారత్, చైనాల మధ్య ఐదేళ్లుగా నిలిచిపోయిన విమాన సర్వీసులు.. పునఃప్రారంభం కానున్నాయి. ఇరు దేశాల మధ్య ఈ అంశంపై పలు దఫాలుగా చర్చలు జరిగాయి. తాజాగా డైరెక్ట్ విమానాల పునఃప్రారంభానికి ఇరు దేశాల మధ్య ఒప్పందం కుదిరినట్టు భారత విదేశాంగశాఖ అక్టోబరు 2న ప్రకటించింది. వింటర్ షెడ్యూల్‌ను దృష్టిలో ఉంచుకొని.. ఈ నెల చివర నాటికి వివిధ నగరాల మధ్య విమాన సర్వీసులు పునఃప్రారంభించేందుకు భారత్, చైనాలకు చెందిన ఎయిర్‌లైన్స్ ఏర్పాట్లు చేసుకుంటాయని పేర్కొంది. ఈ ఏడాది జనవరి నుంచి ఇరు దేశాల పౌరవిమానయాన అధికారుల మధ్య సాంకేతికస్థాయి చర్చలు జరిగినట్టు తెలిపింది. దీంతో అక్టోబరు 26 నుంచి విమాన సర్వీసులు ప్రారంభం కానున్నాయి.మధ్య సరిహద్దుల్లో ఐదేళ్ల నుంచి నెలకున్న ఉద్రిక్తతల నేపథ్యంలో విమాన సర్వీసులు కూడా నిలిచిపోయాయి. కానీ, ప్రధాని నరేంద్ర మోదీ- చైనా అధ్యక్షుడు షీ జిన్ పింగ్‌లు, ఇరు దేశాల విదేశాంగ శాఖ అధికారుల మధ్య జరిగిన భేటీల్లో దీనిపై ప్రధానంగా చర్చించారు.. గత కొద్ది నెలలుగా భారత్, చైనాల మధ్య ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టి పరిస్థితులు సాధారణ స్థితికి చేరుకోవడంతో ద్వైపాక్షిక సంబంధాలు క్రమంగా మెరుగుపడుతున్నాయి. ఆగస్టులో షాంఘై సహకార సంస్థ సదస్సు కోసం ప్రధాని చైనా వెళ్లినప్పుడు విమాన సేవల పునఃప్రారంభానికి సూత్రప్రాయంగా అంగీకరించాయి. తాజాగా, అవగాహనకు రావడంతో ఐదేళ్ల తర్వాత భారత్, చైనాల మధ్య నేరుగా విమాన సర్వీసులు మొదలుకానున్నాయి.ఇక, విదేశాంగ శాఖ ప్రకటన వెలువడిన కాసేపటికే చైనాకు విమాన సర్వీసుల పునఃప్రారంభంపై ప్రముఖ ఎయిర్‌లైన్స్ ఇండిగో ప్రకటన చేసింది. కోల్‌కతా నుంచి గ్వాంగ్జౌ మధ్య అక్టోబరు 26 నుంచి రోజూ నాన్-స్టాప్ సర్వీసులు నడుస్తాయని తెలిపింది. డీజీసీఏ నిబంధనలకు లోబడి ఢిల్లీ-గ్వాంగ్జౌ విమానాలను త్వరలోనే నడుపుతామని పేర్కొంది.ఇరు దేశాల మధ్య పర్యాటకాన్ని ప్రోత్సహించడానికి, సరిహద్దు వాణిజ్యం, వ్యూహాత్మక వ్యాపార భాగస్వామ్య మార్గాల పునఃస్థాపనలో భాగంగా ఇండిగో తన ఎయిర్‌బస్ ం320 నియో విమానాలను ఉపయోగిస్తుందని తెలిపింది. ఇరుదేశాల మధ్య డైరెక్ట్ విమాన సర్వీసులు నిలిచిపోవడంతో వ్యాపార, పర్యటక, విద్యా రంగాలపై తీవ్ర ప్రభావం చూపింది. దౌత్యపరమైన సంబంధాలు కొనసాగుతున్నప్పటికీ, ఇరు దేశాల మధ్య సంబంధాలు బెడిసికొట్టిన నేపథ్యంలో ఈ ప్రకటన ఉద్రిక్తతల తగ్గుముఖం పట్టడానికి సంకేతంగా భావిస్తున్నారు. అమెరికా-భారత్ వాణిజ్య చర్చలు, డొనాల్డ్ ట్రంప్ భారతదేశంపై 50 శాతం సుంకాలను విధించిన నేపథ్యంలో ఈ పరిణామం జరిగింది. ఎస్‌సీఓ భేటీ అనంతరం మోదీ, జిన్‌పింగ్ సమావేశమయ్యారు. ఆ తర్వాత రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, మోదీ, జిన్‌పింగ్‌లు కలిసి ఫోటోలు దిగారు. దీనిపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అక్కసువెళ్లగక్కడం గమనార్హం.

# రావిపూడి అనిల్ తో నవీన్ సినిమా ఫైట్

**హైదరాబాద్, లక్ష్యం న్యూస్**

ఒక సినిమా తీసి సక్సెస్ ని సాధించాలంటే చాలా కష్టంతో కూడుకున్న పని? ఎందుకంటే ఆ సినిమా కథ ఏ జానర్ కి చెందింది?ఆ సినిమాను ప్రేక్షకుడికి నచ్చేట్టుగా ఎలా చేయాలి అని దర్శకుడు అనునిత్యం మథనపడుతూ ఒక బెస్ట్ ప్రొడక్ట్ ఇవ్వడానికి తీవ్రమైన ప్రయత్నం చేస్తాడు. ఇక ఇలాంటి సందర్భంలోనే ప్రస్తుతం నవీన్ పోలిశెట్టి లాంటి యంగ్ హీరో సైతం ఒక బెస్ట్ సినిమాను ప్రేక్షకులకు అందించడానికి తీవ్రమైన ప్రయత్నం చేస్తున్నాడు. ఈయన సినిమా సినిమాకి మధ్య చాలా ఎక్కువ గ్యాప్ తీసుకుంటాడు. తక్కువ సినిమాలు చేసిన కూడా ప్రేక్షకుడికి నచ్చే సినిమాలు చేయాలనే ఆయన ముందుకు సాగుతున్నాడు. 'ఏజెంట్ సాయి శ్రీనివాస్ ఆత్రేయ', 'జాతి రత్నాలు', 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి' లాంటి సినిమాలతో మంచి గుర్తింపును సంపాదించుకున్నాడు. ఇప్పుడు 'అనగనగా ఒక రాజు' అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతున్నాడు. సంక్రాంతి కానుకగా జనవరి 14వ తేదీన ఈ సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు. ఇక ఇలాంటి క్రమంలోనే దసర పండుగను పురస్కరించుకొని అనగనగా ఒక రాజు సినిమాకు సంబంధించిన ప్రమోషన్స్ ని చేపట్టారు.నవీన్ పోలిశెట్టి గోదారి గట్టున నడుచుకుంటూ వెళ్తుంటే కొంతమంది ప్రేక్షకులు అతన్ని కలిసి ఏం బాబు ఇలా వెళు_న్నావు నీ ఫేస్ బ్రైట్ గా వెలిగిపోతుంది అని అడగగా, మన సినిమా గురించి మీకు తెలుసు కదా అని నవీన్ పోలిశెట్టి అడుగుతాడు. వాళ్లు మాకెందుకు తెలియదు 'అనగనగా ఒక రాజు' అంటూ సినిమా టైటిల్ ని చెప్పేసారు. సినిమా కోసం మేమంతా వెయిట్ చేస్తున్నామంటూ వాళ్ళు చెప్పిన మాటలతో ఇంప్రెస్ అయిన నవీన్ పోలిశెట్టి వాళ్ళందరికి టికెట్లను ఫ్రీగా ఇస్తున్నాను అంటూ ప్రకటించారు.దాంతో తన సినిమాని చాలా డిఫరెంట్ వేలో ప్రజెంట్ చేస్తున్నాడంటూ అలాగే ప్రమోషన్స్ భారీ లెవెల్లో చేస్తున్నాడు అంటూ సోషల్ మీడియాలో కొన్ని కథనలైతే వెలువడుతున్నాయి. ఇక ఇంతకుముందు అనిల్ రావిపూడి లాంటి దర్శకుడు సైతం 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాకు భారీగా ప్రమోషన్స్ చేపట్టి సినిమాను జనాల్లోకి తీసుకెళ్లి సూపర్ సక్సెస్ ని సాధించాడు.ఇప్పుడు ఈ సినిమాని సైతం ప్రేక్షకుల్లోకి తీసుకెళ్లడానికి విపరీతమైన ప్రయత్నాలు చేస్తున్నాడు. ఇక ఈ క్రమంలోనే నవీన్ పోలిశెట్టి లాంటి యంగ్ హీరో సైతం అనిల్ రావిపూడి కి గట్టిపోటీ ఇస్తు ప్రమోషన్స్ చేపట్టడం అనేది నిజంగా చాలా గొప్ప విషయం అంటూ చాలా మంది సినిమా మేధావులు సైతం వాళ్ళ అభిప్రాయాలను తెలియజేస్తుండటం విశేషం?

# ఓజీ సినిమా నాకు మళ్ళీ సినిమా చేయాలనే బలాన్ని ఇచ్చింది

## చిత్ర విజయోత్సవ వేడుకలో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్

**లక్ష్యం న్యూస్**

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఓజాస్ గంభీరగా గర్జించిన చిత్రం 'ఓజీ'. సుజీత్ దర్శకత్వంలో డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై డీవీవీ దానయ్య, కళ్యాణ్ దాసరి ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఈ సినిమా, భారీ అంచనాల నడుమ సెప్టెంబర్ 25న థియేటర్లలో అడుగుపెట్టింది. తెలుగు రాష్ట్రాల్లో సెప్టెంబర్ 24 రాత్రి నుంచే ప్రత్యేక షోలు ప్రదర్శించబడ్డాయి. మొదటి షో నుంచే అన్ని వర్గాల ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన లభించింది. ముఖ్యంగా పవన్ కళ్యాణ్ ను మునుపెన్నడూ చూడని విధంగా దర్శకుడు సుజీత్ చూపించిన తీరుకి అభిమానులు ఫిదా అయ్యారు. పవన్ కళ్యాణ్ స్క్రీన్ ప్రజెన్స్, సుజీత్ దర్శకత్వ ప్రతిభ, తమన్ అద్భుతమైన నేపథ్య సంగీతం, రవి కె చంద్రన్, మనోజ్ పరమహంసల కట్టిపడేసే కెమెరా పనితనం కలిసి.. 'ఓజీ'ని హాలీవుడ్ స్థాయి చిత్రంగా నిలిపాయి. ఓజీ చిత్రం పవన్ కళ్యాణ్ అభిమానులతో పాటు, ప్రేక్షకుల మెప్పు పొందుతూ భారీ వసూళ్ళతో దూసుకుపోతోంది. మొదటి వారాంతంలోనే ప్రపంచవ్యాప్తంగా రూ.252 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసిన ఓజీ.. పవన్ కళ్యాణ్ కెరీర్ లో అత్యధిక వసూళ్ళు రాబట్టిన చిత్రంగా నిలవడమే కాకకుండా, తెలుగు సినీ చరిత్రలో సరికొత్త రికార్డులను నమోదు చేస్తోంది. ఈ నేపథ్యంలో బుధవారం సాయంత్రం హైదరాబాద్ లోని ట్రైడెంట్ హోటల్ లో చిత్ర విజయోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు. పవన్ కళ్యాణ్ తో పాటు, చిత్ర బృందమంతా హాజరై విజయానందాన్ని పంచుకున్నారు. ఈ వేడుకలో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. "ముందుగా ఇక్కడకి వచ్చిన మీడియా వాళ్ళకి, అభిమానులకి, స్నేహితులకి, సోదర సోదరీమణులు అందరికీ ఓజీ యూనిట్ తరుపున నా హృదయపూర్వక నమస్కారాలు. ఓజీ సినిమా అనేది మా అందరికి చాలా చక్కటి అనుభూతి. చాలా అరుదుగా సినిమాలు హిట్ అవుతూ ఉంటాయి, గ్రేట్ కలెక్షన్స్ వస్తుంటాయి. కానీ, ఒక సెలబ్రేషన్ లాగా ఒక సినిమా రిలీజ్ అవ్వడం చాలా తక్కువ సార్లు జరుగుతూ ఉంటుంది. అలాంటి అవకాశం మాకు లభించినందుకు చాలా ఆనందంగా ఉంది. అలాంటి ఒక సినిమా సుజిత్ గారు ద్వారా నాకు రావడం. దానికి తమన్ జీవం పోయడం, రవి కె చంద్రన్ గారు ఫోటోగ్రఫ, ఇమ్రాన్ హష్మీ గారు, ప్రియాంక మోహన్ గారు, అర్జున్ దాస్, శ్రియా రెడ్డి, డీవీవీ దానయ్య గారు ఇలా ఈ సినిమా గొప్పగా రావడానికి కారణమైన అందరికీ కూడా నా హృదయ పూర్వక ధన్యవాదాలు. ఒక సినిమా కథని రాయడం, చెప్పడం చాలా ఈజీ.. కానీ రాసిన కథను తెర మీదకు అలాగే తీసుకురావడం చాలా కష్టం. ఎందుకు అంటే డైరెక్టర్ దగ్గర నుంచి లైట్ మ్యాన్ వరుకు అందరూ కలిసి కట్టుగా పని చెయ్యాలి. అది ఓజీ విషయంలో జరిగింది. మీకు ఒక విషయం చెప్పాలి. అసలు ఇప్పటి వరుకు ఓజీ స్టోరీ ఏంటో నాకు తెలీదు. త్రివిక్రమ్ గారు నేను మాట్లాడుకుంటున్నపుడు సుజిత్ టాపిక్ వచ్చింది. అలా ఓజీ స్టోరీ వినడానికి ఆయనని కలవడం జరిగింది. అప్పుడు ఆయన ఏం చెప్పాడు అంటే, మీరు ఒక కత్తి పట్టుకుని జపానీస్ డ్రెస్ లో ఉంటారు. గన్స్ ఉంటాయి, మీరు ఒక గ్యాంగ్ స్టర్. ఇలాగే చెప్పాడు కథ, నాకు ఏం అర్థం కాలేదు. కానీ సుజిత్ నాకు ఇచ్చిన పేపర్స్ ను మా అబ్బాయి అకీరా నందన్ చదువుతూ చాలా ఆనందం పడుతూ ఉండేవాడు. అప్పుడు అనిపించింది, ఈ తరం వాళ్ళకి అర్థం అయ్యే కథే ఓజీ సినిమా అని. కొన్ని సార్లు సుజిత్ లో నన్ను నేను చూసుకుంటా. ఎందుకు అంటే కొన్ని సార్లు మనం చెప్పాలి అనుకున్నది చెప్పలేకపోవచ్చు, కానీ చేసి చూపించగలం అని నేను బాగా నమ్ముతా. అది సుజిత్ లో నాకు కనిపించింది. అందుకే సుజిత్ కి నేను ఒక మాట ఇచ్చాను. ఓజీ సీక్వెల్ గానీ, ప్రీక్వెల్ గానీ మనం చేస్తున్నాం అని. ఒక ఫ్లాప్ సినిమా ఎంత నిరుత్సాహ పరుస్తుందో నాకు







తెలుసు. కానీ ఓజీ సినిమా నాకు మళ్లీ సినిమా చేయాలి అనే బలాన్ని ఇచ్చింది. కాబట్టి నాకు ఉన్న సమయం లో ఓజి యూనివర్స్ కంటిన్యూ చెయ్యాలి అనుకుంటున్నాను. ముఖ్యంగా తమన్ ఇచ్చిన సంగీతం నన్ను తమ్ముడు సినిమా రోజులకి తీసుకువెళ్లింది. అలాగే అర్జున్ దాస్ అతని చూసినపుడు నేను చాలా ఫీల్ అవుతాను అలాంటి గొంతు నాకు లేదు అని. ఓజీ యూనివర్స్ లో భాగం అయిన ప్రతి ఒకరికి నా హృదయపూర్వక ధన్యవాదాలు." అన్నారు. చిత్ర దర్శకుడు సుజీత్ మాట్లాడుతూ.. "పవన్ కళ్యాణ్ గారితో ఒక సినిమా చేస్తాను అని నేను ఎప్పుడు అనుకోలేదు. ఒక కథ కూడా రాసుకోలేదు ఆయన కోసం. కానీ ప్రకృతి ఎంత బలమైంది అంటే నన్ను తీసుకువచ్చి పవన్ గారితో సినిమా చేసేలాగా చేసింది. త్రివిక్రమ్ గారి వల్ల ఈ అవకాశం రావడం నాకు సంతోషంగా ఉంది. ఆయనే వచ్చి నువ్వు పవన్ గారితో ఒక సినిమా చేస్తే బాగుంటుంది అని చెప్పడం నాకు ఎంతో ఆనందాన్ని ఇచ్చింది. తర్వాత డీవీవీ దానయ్య గారిని కలవడం జరిగింది. ఆయన చెప్పిన ఒకే ఒక్క మాట సినిమా ఎలా అయినా హిట్ అవ్వాలి దానికి నీకు ఏం కావాలి. నేను పవన్ కళ్యాణ్ గారికి నా బ్యానర్ లో ఒక హిట్ ఇవ్వాలి అనేసరికి.. నా నోటి నుంచి మాట రాలేదు. అంత సపోర్ట్ చేశారు సినిమా పూర్తి అయ్యేవరుకు. ఇంకా సినిమా బ్యాక్ బోన్ అనిపంచుకుంటున్న తమన్ అన్న సినిమాకే కాదు నాకు కూడా ఒక బ్యాక్ బోన్ లా నుంచున్నాడు సినిమా పూర్తి అయ్యేవరుకు. మిగతా తారాగణం అంతా కూడా సినిమాకి చాలా సపోర్టివ్ గా ఉన్నారు. రవి కె చంద్రన్ గారికి ముందు స్టోరీ చెప్పడానికి వెళ్ళినపుడు 6 గంటలు తీసుకున్న సినిమా ఇలా ఉంటుంది అని చెప్పడానికి. అప్పుడు ఆయన నిజంగా ఈ సినిమా పవన్ గారు ఒప్పుకున్నారా అని అడిగారు. తర్వాత రోజు సెకండ్ హాఫ్ చెప్పే సరికి. ఓకే అదిరిపోయింది ఫస్ట్ హాఫ్ సంగతి మనం చూసుకుందాం అని ఆయన ఇచ్చిన సపోర్ట్ ఎప్పటికీ మర్చిపోలేను థాంక్యూ సో మచ్ సార్. పవన్ కళ్యాణ్ గారితో సినిమా చేస్తునంత సేపు ఆయనని ఒక విషయం అడగడానికి ధైర్యం సరిపోలేదు. ఎలా ఐతే ఒక రోజు ముంబై లో షూటింగ్ జరుగుతున్నప్పుడు టీమ్ మొత్తంతో అడిగించిన తర్వాత నేను అడిగా. సార్ ఈ సినిమా హిట్ అయితే ఇంకొక సినిమా చేద్దాం సార్ అని. అప్పుడు ఆయన ఇచ్చిన సమాధానం వల్లే ఈరోజు ఓజీ యూనివర్స్ స్టార్ట్ అయ్యింది. థాంక్యూ సార్." అన్నారు. చిత్ర నిర్మాత డీవీవీ దానయ్య మాట్లాడుతూ.. "నేను ఈ సినిమా చేయడానికి ముఖ్యకారణం, దర్శకుడు త్రివిక్రమ్ గారు. ఆయన వల్లే ఈ సినిమా చెయ్యగలిగాను. అలాగే పవన్ కళ్యాణ్ గారు ఈ సినిమా కోసం చాలా కష్టపడి, అలాగే ఇష్టపడి మరీ ఈ సినిమాని చేశారు. అద్భుతంగా నటించారు. సుజిత్ కూడా ఈ సినిమా కోసం చాలా కష్టపడ్డాడు. సోదరుడు తమన్ కూడా బాగా కష్టపడి చేశాడు. రవి కె చంద్రన్ గారు, అర్జున్ దాస్ గారు, శ్రియా రెడ్డి గారు, ప్రియాంక మోహన్ గారు, సాంకేతిక నిపుణులు అందరూ కూడా బాగా కష్టపడి చేశారు. ఇంతటి ఘన విజయాన్ని ఇచ్చినందుకు అందరికి నా ధన్యవాదాలు." అన్నారు. సంగీత దర్శకుడు తమన్ మాట్లాడుతూ.. "ఓజీ సినిమా మా అందరికీ ఒక మిరాకిల్ లాంటిది. సుజీత్, నాతో సహా అందరూ ఎంతో భయంతో, బాధ్యతతో ఈ సినిమా చేశారు. పగలు రాత్రి అనే తేడా లేకుండా టీమ్ కష్టపడి పని చేశారు. ఓజీ సినిమా ప్రయాణాన్ని ఎప్పటికీ మరిచిపోలేను. ప్రజా నాయకుడిగా పవన్ కళ్యాణ్ గారికి ఉన్న ఇమేజ్ ను, ఆయన అభిమానుల్లో ఉన్న అంచనాలను దృష్టిలో పెట్టుకొని సుజీత్, నేను ఎంతో బాధ్యతగా పని చేశాం. ఇది మా విజయం కాదు, పవన్ కళ్యాణ్ గారి అభిమానుల విజయం." అన్నారు. కథానాయిక ప్రియాంక అరుళ్ మోహన్ మాట్లాడుతూ.. "ఓజీ ని ఇంత పెద్ద హిట్ చేసినందుకు చాలా థాంక్స్. నేను ఇప్పటి వరుకు చాలా సినిమాలు చేశాను కానీ, నాకు ఓజీలో కన్మణి పాత్రకి వచ్చినంత మద్దతు, ప్రోత్సాహం ఏ సినిమాకి రాలేదు.నిజంగా తెలుగు ప్రేక్షకులను ఎప్పటికీ గుర్తు పెట్టుకుంటాను. కన్మణి లాంటి పాత్ర నాకు ఇచ్చినందుకు దర్శకుడు సుజీత్ గారికి కృతజ్ఞతలు. భవిష్యత్ లో నేను ఎన్ని సినిమాలు చేసినా కన్మణి పాత్ర మాత్రం నాకు ఎప్పుడూ ప్రత్యేకంగానే ఉంటుంది. అలాగే తమన్ సంగీతం గురించి నేను ముందే చెప్పాను.. థియేటర్స్ మొత్తం ఒక మ్యూజిక్ కాన్సర్ట్ లాగా మారతాయి అని. ఇప్పుడు అదే జరుగుతుంది. నిజంగా ఒక ట్రాన్స్ లో లోకి తీసుకెళ్ళే సంగీతం అందించారు. దానయ్య గారి బ్యానర్ లో రెండో సినిమా చేయడం నాకు చాలా సంతోషం గా ఉంది. ఇలాంటి సూపర్ హిట్స్ ఇచ్చినందుకు దానయ్య గారిని ఎప్పటికీ గుర్తు పెట్టుకుంటాను. పవన్ కళ్యాణ్ గారికి నేను మామూలుగానే మీకు పెద్ద ఫ్యాన్ ని. ఇప్పుడు ఆయనతో కలిసి పని చేసిన తర్వాత ఇంకా పెద్ద ఫ్యాన్ అయిపోయాను. మాటల్లో చెప్పలేనంత సంతోషంగా ఉంది." అన్నారు. ప్రముఖ నిర్మాత దిల్ రాజు గారు మాట్లాడుతూ.. "పవన్ కళ్యాణ్ గారి అభిమానులు అందరికీ దసరా శుభాకాంక్షలు. ఓజీ సినిమా ప్రకటించినప్పటి నుండి మంచి అంచనాలు ఏర్పడేలా చేశాడు సుజీత్. ముఖ్యంగా పవన్ కళ్యాణ్ గారి ఫస్ట్ లుక్ విడుదలైనప్పుడు.. కళ్యాణ్ గారిని మనం ఎలా చూడాలి అనుకుంటున్నామో, అలాంటి లుక్ లో చూసినప్పటి నుంచి సినిమా ఎప్పుడెప్పుడు విడుదలవుతుందా అని తెలుగు ప్రేక్షకులంతా ఆత్రుతగా ఎదురు చూశారు. సెప్టెంబర్ 24 రాత్రి సుదర్శన్ థియేటర్ లోనే నేను కూడా సినిమా చూడటం జరిగింది. కళ్యాణ్ గారి క్రేజ్ ఎలా ఉంటుందో నాకు తొలిప్రేమ సినిమా నుంచి తెలుసు. ఐతే ఇలాంటి ఒక సినిమాని రాసి, కళ్యాణ్ గారికి చెప్పి ఒప్పించినందుకు సుజిత్ కి చాలా థాంక్స్. అలాగే, ఇలాంటి ఒక బ్లాక్ బస్టర్ ఆల్బమ్ కళ్యాణ్ గారికి ఇచ్చినందుకు తమన్ కి కూడా చాలా థాంక్స్. చివరిగా ఒక్క మాట.. పవన్ కళ్యాణ్ గారు ఎంత బిజీ గా ఉన్నా ఏడాదికి ఒకసారి ఓజీ లాంటి సినిమా ఇస్తే సంతోషిస్తాం." అన్నారు. ఈ వేడుకలో నటీనటులు శ్రియా రెడ్డి, అర్జున్ దాస్, వెంకట్, ఛాయాగ్రాహకుడు రవి కె చంద్రన్, కళా దర్శకుడు ఏఎస్ ప్రకాష్ తదితరులు పాల్గొని 'ఓజీ' సినిమా ఘన విజయం సాధించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

# వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మంగనూరి కొండారెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన డాక్టర్ మొండితోక జగన్మోహనరావు గారు



**ఎన్టీఆర్ జిల్లా / నందిగామ :**

పార్టీ సీనియర్ నాయకులు మంగునూరి కొండారెడ్డి గారి పుట్టినరోజు సందర్భంగా నందిగామ మాజీ శాసనసభ్యులు డాక్టర్ జగన్మోహనరావు గారు పార్టీ నాయకుల తో కలిసి వారి నివాసానికి వెళ్లి కేక్ కట్ చేయించి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు.

# డాక్టర్ ఎన్టీటిపీఎస్ అధికారుల దుర్మాగ చర్య...!!




**మైలవరం ఎన్టీఆర్ జిల్లా. లక్ష్యం న్యూస్**

ప్లాంట్ అధికారుల స్వార్థ ప్రయోజనాలకు ప్రజల ప్రాణాలు బలి...!!
బూడిద రవాణ నిలిచిపోవడం తో కృష్ణా నదిలోకి బూడిద నీరు వదిలిన అధికారులు...!!
కృష్ణా నది నీటిని తాగుతున్న లక్షలాది మంది ప్రజానీకం...!!
తాగు నీటిని కలుషితం చేస్తున్న అధికారులు... ప్రజలకు ఏదైనా వ్యాదులు వస్తే పూర్తి బాధ్యత యాజమాన్యానిదే...!!
ఈ నిర్లక్ష్య, నిరంకుశ వైఖరికి చరమ గీతం పాడాలి....
దుర్మార్గులు డాక్టర్ ఎన్టీ టి పీ ఎస్ అధికారులు..

# ఆంధ్రప్రదేశ్‌లో కూడా 42% బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్

## ఎపిసిసి ఓబీసీ కాంగ్రెస్ రాష్ట్ర చైర్మన్ శొంఠి నాగరాజు




**లక్ష్యం న్యూస్:**తెలంగాణ రాష్ట్ర గవర్నర్ గారు తెలంగాణ రాష్ట్రంలో బీసీ వర్గాలకు 42% రిజర్వేషన్లు ప్రకటించిన చారిత్రాత్మక నిర్ణయాన్ని నేను హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నాను. ఈ నిర్ణయం బీసీ వర్గాల సాంఘిక, ఆర్థిక, రాజకీయ అభివృద్ధికి దిశానిర్దేశం చేస్తుంది. ఇదే విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా బీసీ వర్గాలకు 42% రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలని నేను డిమాండ్ చేస్తున్నాను. బీసీలు రాష్ట్ర అభివృద్ధిలో కీలక భాగం అయినప్పటికీ, వారి జనాభా శాతానికి తగిన రిజర్వేషన్లు ఇవ్వకపోవడం తీవ్రమైన అన్యాయం. ఎన్నికల ముందు NDA ప్రభుత్వం మరియు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు బీసీ వర్గాలకు రిజర్వేషన్లు అమలు చేస్తామని, బీసీ అట్రాసిటీ చట్టం తీసుకొస్తామని ప్రజలకు ప్రమాణం చేశారు. కానీ ఎన్నికలు పూర్తయ్యాక ఈ రెండు హామీలపై పూర్తిగా మౌనం వహిస్తున్నారు. ఇది బీసీ వర్గాల విశ్వాసాన్ని ద్రోహం చేసినట్టే. ప్రజలకు ఇచ్చిన హామీలను గౌరవించకపోవడం ప్రజాస్వామ్యానికి అవమానం. పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి గారి నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ బీసీల న్యాయమైన హక్కుల కోసం పోరాటం కొనసాగిస్తుంది. బీసీలకు 42% రిజర్వేషన్లు, బీసీ అట్రాసిటీ చట్టం అమలు జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ ఆందోళనాత్మకంగా నిలబడుతుంది.బీసీలకు సమాన హక్కులు, సమాన అవకాశాలు ఇవ్వడం ప్రభుత్వం యొక్క రాజ్యాంగబద్ధమైన బాధ్యత. బీసీలతో మోసం చేసే ప్రభుత్వం, వారి ఓట్లతో అధికారంలోకి వచ్చి మౌనంగా ఉండే నాయకత్వం ప్రజల చేత ఖచ్చితంగా తిరస్కరించబడుతుంది. బీసీల హక్కు - ప్రజాస్వామ్య హక్కు! బీసీ రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ పోరాటం ఆగదు

# భారీ వర్షాలు కారణంగా మృతి చెందిన కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలిచింది

## రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు చేతులు మీదుగా రూ.8 లక్షల చెక్కు పంపిణీ

**పలాస: అక్టోబరు 5 లక్ష్యం న్యూస్**

శ్రీకాకుళం జిల్లా మందస మండలం సవర చిన్న టుబ్బూరు గ్రామంలో మట్టి గోడ కూలి వృద్ధ దంపతులు మృతి చెందడంతో వారి కుంటుంబానికి కూటమి ప్రభుత్వం అండగా నిలిచింది.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రూ.4 లక్షలు చొప్పున పరిహారం ప్రకటించారు.ఈ మేరకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గారు, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు,పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష, జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ మహేశ్వర్ రెడ్డి,చేతుల మీదుగా మృతిని కుటుంబ సభ్యులకు రూ. 8 లక్షల చెక్కును పంపిణీ చేశారు.కార్యక్రమంలో స్థానిక తెలుగు దేశం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏపీకి వాయుగుండం

**విశాఖపట్టణం, లక్ష్యం న్యూస్**

ఏపీకి భారీ వర్ష సూచన. బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో ఏపీవ్యాప్తంగా వర్షాలు పడే అవకాశం ఉంది. ఇప్పటికే రాయలసీమలో వర్షాలు దంచి కొడుతున్నాయి. తాజాగా ఈ వాయుగుండం ప్రభావంతో ఉత్తరాంధ్రలో అతి భారీ వర్షాలు పడనున్నట్లు ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ప్రకటించింది. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో తాజాగా అల్పపీడనం ఏర్పడింది. ఇది తీవ్ర వాయుగుండంగా బలపడింది. ఈ తెల్లవారుజామున 6 గంటల సమయానికి విశాఖకు 300, ఒడిస్సా లోని గోపాల్పూర్ కు 310, పారాదీప్ నకు 400 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది. గంటకు పది కిలోమీటర్ల వేగంతో ఇది తీరం వైపు కదులుతోంది. నేటి రాత్రికి గోపాల్ పూర్– పారాదీప్ మధ్య తీరం దాటే అవకాశం ఉంది. ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిస్సా తీరాల మధ్య దాటి అవకాశం ఉన్నట్లు ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ చెబుతోంది.వాయుగుండం ప్రభావంతో ఉత్తరాంధ్రలో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడతాయి. ప్రధానంగా శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయి. కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ చెబుతోంది. కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు వర్షపాతం నమోదు కానుంది. మిగతా జిల్లాల్లో మాత్రం తేలికపాటి వానలు కొనసాగనున్నాయి.వాయుగుండం తీరం దాటే క్రమంలో భారీ ఈదురుగాలులు కొనసాగనున్నాయి. గంటకు 45 నుంచి 65 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ చెబుతోంది. శనివారం వరకు మత్స్యకారులు చేపల వేట కోసం వెళ్లకూడదని అధికారులు సూచించారు. మరోవైపు చాలా జిల్లాల్లో పిడుగుల వాన పడే అవకాశం ఉందని.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరికలు జారీచేస్తోంది. ప్రధానంగా అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, కాకినాడ జిల్లాల్లో పిడుగులు పడే ప్రమాదం ఉందని హెచ్చరిస్తోంది. కాగా వాయుగుండం ప్రభావంతో ఉత్తరాంధ్రలో కుండపోతగా వర్షం పడుతోంది. ఈ రాత్రికి వాయుగుండం తీరం దాటనుండడంతో విస్తారంగా వర్షాలు కురిసే ఛాన్స్ కనిపిస్తోంది.

# బెంగళూరు దాటని జగన్

**కడప, లక్ష్యం న్యూస్**

వచ్చే ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీదే విజయం అని జగన్మోహన్ రెడ్డి భావిస్తున్నారు. కానీ ఆయన క్షేత్రస్థాయిలో చేస్తున్న ప్రయత్నాలలో చాలా రకాల లోపాలు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా ఆయన రాష్ట్రంలో ఉండడం లేదు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓడిపోయింది మొదలు ఆయన ఎక్కువగా బెంగళూరుకు పరిమితం అవుతున్నారు. అక్కడ నుంచి తాడేపల్లి కి రాకపోకలు సాగిస్తున్నారు. ప్రారంభంలో వారంలో నాలుగు రోజులు పాటు తాడేపల్లిలో ఉండేవారు. అయితే అది క్రమేపి రెండు రోజులకు పడిపోయింది. ఒక్కోసారి తాడేపల్లి కి కనిపించకుండా కూడా మానేశారు. అయితే గతంలో ఇదే జగన్మోహన్ రెడ్డి అండ్ వైసీపీ శిబిరం చంద్రబాబుపై తరచూ ఒక ఆరోపణ చేసేది. చంద్రబాబుతో పాటు లోకేష్ హైదరాబాదులో ఉండి మాట్లాడుతున్నారని ఆరోపించేవారు. ఇప్పుడు అదే పని జగన్మోహన్ రెడ్డి చేస్తున్నారు. అయితే టిడిపి కూటమి నేతలు ప్రశ్నించడం లేదు కానీ.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులే దీనిపై ఎక్కువగా ప్రశ్నల వర్షం కురిపిస్తున్నాయి.వారం రోజుల కిందట జగన్మోహన్ రెడ్డి డిజిటల్ బుక్ప్రారంభించారు. ఎక్కడైనా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు కూటమి నుంచి ఇబ్బందులు ఎదురైతే.. డిజిటల్ బుక్ లో వివరాలు నమోదు చేసుకోవాలని.. అధికారంలోకి వస్తే వారందరినీ సప్త సముద్రాలు అవతల ఉన్న తెచ్చి చర్యలు తీసుకుంటామని జగన్మోహన్ రెడ్డి పార్టీ శ్రేణులకు భరోసా ఇచ్చారు. అయితే ఆ డిజిటల్ బుక్ ను తెరిచి పార్టీ కార్యకర్తలకు చూపించి బెంగళూరు వెళ్ళిపోయారు. తరువాత ఆ డిజిటల్ బుక్ వ్యవహారం అనేది ఏంటి? ఎలా తీసుకెళ్లాలి? అనేది మాత్రం వివరించే ప్రయత్నం చేయలేదు. అసలు ఈ వారం బెంగళూరు నుంచి తాడేపల్లి కి రాలేదు. అటు నుంచి అటే యూరప్ పర్యటనకు వెళ్లనున్నారు జగన్మోహన్ రెడ్డి దంపతులు. అంటే మరో నెల రోజుల పాటు జగన్మోహన్ రెడ్డి అందుబాటులో ఉండరన్నమాట.అధికారంలో ఉన్నప్పుడు తాడేపల్లి విడిచి బయటకు వెళ్లేవారు కాదు జగన్మోహన్ రెడ్డి. బెంగళూరు ముఖం కూడా చూసేవారు కాదు. కానీ ఇప్పుడు బెంగళూరును పట్టుకొని వేలాడుతున్నారు. అక్కడే ఎలహంక ప్యాలెస్ లో ఎక్కువగా విడిది చేస్తున్నారు. అప్పట్లో అధికారంలో ఉన్నప్పుడు జిల్లాల పర్యటన కూడా చేసేవారు కాదు. ప్రతిపక్షంలోకి వచ్చాక చేస్తామని చెప్పారు. కానీ తాడేపల్లికి వచ్చి ప్రెస్ మీట్ లు పెడుతున్నారు. చంద్రబాబును తిట్టడానికి పరిమితం అవుతున్నారు. ప్రజల మధ్యకు వచ్చి వారి సమస్యలను ప్రస్తావించే సాహసం చేయడం లేదు. ఆ పరిస్థితి కూడా కనిపించడం లేదు. జగన్మోహన్ రెడ్డి ఈ తరహా ప్రదర్శన, దూకుడుతో కూటమిని అడ్డుకోలేరని విశ్లేషకులు సైతం అభిప్రాయపడుతున్నారు.

# 11 వేల పోలీస్ ఉద్యోగాల భర్తీకి కసరత్తు

**అమరావతి, లక్ష్యం న్యూస్**

ఆంధ్రప్రదేశ్‌లో నిరుద్యోగులకు పోలీసు శాఖ మరో గుడ్ న్యూస్ చెప్పనుంది. రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న పోలీసు ఉద్యోగాల భర్తీకి ఆ శాఖ కసరత్తు ప్రారంభించింది. సివిల్, ఆర్మ్డ్ రిజర్వ్, ఏపీఎస్పీ, స్పెషల్ ఆర్మ్డ్ రిజర్వ్‌సీపీఎల్, పీటీఓ, కమ్యూనికేషన్స్‌లో ఉన్న ఉద్యోగాలు ఫిల్ చేయాలని భావిస్తోంది. దీనికి సంబంధించిన వివరాలను ప్రభుత్వానికి పంపించారు డీజీపీ. ప్రభుత్వం నుంచి అనుమతి రాగానే ఈ ఉద్యోగాలను భర్తీ చేయడానికి నోటిఫికేషన్లు రిలీజ్ చేయనున్నారు. సివిల్ పోలీస్ ఫోర్స్‌లో 315 ఎస్సైలు, 3580 సివిల్ కానిస్టేబుల్, 96 ఆర్ఎస్ఐ పోస్టులు,2520 ఏపీఎస్పీ కానిస్టేబుళ్ల భర్తీకి అనుమతి ఇవ్వాలని డీజీపీ కార్యాలయం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ప్రభుత్వం నుంచి అనుమతి వచ్చిన వెంటనే ఏపీ స్టేట్‌లెవల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ ద్వారా ఈ ఉద్యోగాలను భర్తీకి నోటిఫికేషన్ ఇస్తారు. ఇంకా వివరణాత్మకంగా చూస్తే...

| పోస్టు పేరు | ఖాళీల సంఖ్య |
|---|---|
| ఎస్ఐ(సివిల్) | 182 |
| రిజర్వ్ ఎస్ఐ(ఏఆర్) | 116 |
| రిజర్వ్ ఎస్ఐ(ఎస్ఏఆర్–సీపీఎల్) | 18 |
| రిజర్వ్ ఎస్(ఐఏపీఎస్పీ) | 53 |
| ఎస్ఐ(కమ్యూనికేషన్) | 61 |
| ఎస్ఐ(పీటీఓ) | 14 |
| సివిల్ పోలీస్ కానిస్టేబుల్ఉద్యోగాలు | 3622 |
| ఏఆర్ పోలీస్ కానిస్టేబుల్ | 2000 |
| ఏపీఎస్పీ పోలీస్ కానిస్టేబుల్(డ్రైవర్) | 198 |
| పోలీస్ కానిస్టేబుల్(కమ్యూనికేషన్) | 298 |

ఈ ఏడాది ఆగస్టు 31వ తేదీవరకు వివిధ విభాగాల్లో గుర్తించిన ఖాళీలను మాత్రమే పంపించారు. నేరస్తులు కొత్త కొత్త విధానాల్లో క్రైం చేస్తున్నారు. సైబర్ క్రైం పెరిగిపోతోంది. రాష్ట్రంలో శాంతి భద్రతలను కట్టుదిట్టం చేయాలంటే సిబ్బంది అవసరం అని పోలీసు శాఖ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ ఉద్యోగాల భర్తీకి వీలైనంత త్వరగా అనుమతి ఇచ్చి నోటిఫికేషన్ ఇచ్చేందుకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలని సూచించింది.

# తీరం దాటిన తీవ్రవాయుగుండం

**విశాఖపట్నం లక్ష్యం న్యూస్**

బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం ఒడిశా గోపాల్ పూర్ సమీపంలో తీరం దాటింది. ఉత్తర వాయువ్య దిశగా కదులుతూ బలహీనపడుతోంది. తీరం దాటిన కోస్తా జిల్లాలపై వాయుగుండం ప్రభావం కొనసాగనుంది. శుక్రవారం ఉత్తర కోస్తా జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరికలు అధికారులు జారీ చేసారు. విజయనగరం, మన్యం, శ్రీకాకుళం జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసారు.

# మన్యం జిల్లాలో ప్రకృతి బీభత్సం

**విశాఖ లక్ష్యం న్యూస్**

పార్వతీపురం మన్యం జిల్లాలో ఈదురుగాలులు బీభత్సం సృష్టించాయి. ఒడిశా–ఆంధ్ర సరిహద్దుల్లోని కొఠియా గ్రామాల్లో మొక్కజొన్న పంట నేలకొరిగాయి. విజయనగరం జిల్లా గజపతినగరం మండలంలో వరద బీభత్సంకొనసాగుతోంది. చంపావతి నది పొంగి ప్రవహిస్తుంది. పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి.

# దేశవ్యాప్తంగా పెరుగుతున్న ఫ్లూ కేసులు

హైదరాబాద్ , లక్ష్యం న్యూస్

దేశవ్యాప్తంగా ఊ3౭2 ఫ్లూ కేసులు వేగంగా పెరుగుతున్నాయి. ఇది సాధారణ ఫ్లూ లాగా అనిపించే ఒక రకమైన ఇన్‌ఫ్లూఎంజా వైరస్, కానీ దాని లక్షణాలు ఎక్కువ కాలం ఉంటాయి. ఈ వైరస్ బారిన పడిన వ్యక్తులు అధిక జ్వరం, నిరంతర దగ్గు, గొంతు నొప్పి, శరీర నొప్పులు వంటి లక్షణాలను అనుభవిస్తారని వైద్యులు అంటున్నారు. ఇది చాలా సందర్భాలలో తగ్గినా, కొంతమంది వ్యక్తులకు ఇది మరింత ప్రమాదకరం కావచ్చని హెచ్చరిస్తున్నారు.ఎవరికి ఎక్కువ ప్రమాదం ఉంటుందంటే ఫ్లూ బలహీనమైన రోగనిరోధక వ్యవస్థ ఉన్నవారిని ప్రభావితం చేస్తుంది.

## జనసేన పార్టీలో కీలక మార్పులు

# నాగబాబు పదవి రామ్ తాళ్లూరికి

**విజయవాడ, లక్ష్యం న్యూస్**

జనసేన పార్టీ వ్యవహారాలను చూసే బాధ్యతలను రామ్ తాళ్లూరి కి అప్పగిస్తూ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ నిర్ణయం తీసుకున్నారు. రామ్ తాళ్లూరి ఇక నుంచి పార్టీ సంస్థాగత అభివృద్ధి కార్యక్రమాలను ప్రధాన కార్యదర్శి హోదాలో నిర్వహిస్తారని పవన్ కల్యాణ్ ప్రకటించారు. జనసేన పార్టీలో ప్రస్తుత ప్రధాన కార్యదర్శిగా రామ్ తాళ్లూరిని నియమించినట్లు అయింది. ఆయన పార్టీ అంతర్గత అంశాలను చూసుకుంటారని ప్రకటించారు. ఇప్పటి వరకూ ప్రధాన కార్యదర్శిగా నాగబాబు చూస్తున్న వ్యవహారాలు మొత్తం ఇక నుంచి రామ్ తాళ్లూరి చూస్తారు. ఇప్పటికే జనసేన పార్టీ ఐటీ విభాగాన్ని రామ్ తాళ్లూరినే చూసుకుంటున్నారు. నాగబాబు బాధ్యతలు కూడా ఆయనకే ఇస్తూ పవన్ నిర్ణయం తీసుకున్నారు. జనసేన పార్టీ స్థాపించినప్పటి నుండి ఆయన కలసి పని చేస్తున్నారు. తన నియామకంపై రామ్ తాళ్లూరి సంతోషం వ్యక్తం చేశారు. పవన్ ను మొదటిసారి కలిసిన రోజు నుంచి అదే ఉత్సాహం, ప్రజల కోసం అంకితభావం కొనసాగుతోందన్నారు. పార్టీ వ్యవహారాల కోసం నాగబాబు ఎక్కువ సమయం కేటాయించలేకపోవడం .. ఎమ్మెల్సీగా ఎన్నిక కావడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా జనసేన వర్గాలు చెబుతున్నాయి. తెలంగాణలో జనసేన పార్టీ విస్తరణించాలని పవన్ కల్యాణ్ ఆలోచిస్తున్నారు. ఈ నియామకం అందుకు ఉపయోగపడుతుందని అనుకుంటున్నారు. రామ్ తాళ్లూరి ఖమ్మంజిల్లాకు చెందిన ఎన్నారై. సినిమాలు కూడా నిర్మించారు. పవన్ కల్యాణ్‌కు అత్యంత సన్నిహితులుగా గుర్తింపు పొందారు. రామ్ తాళ్లూరి అమెరికాలో లీడ్ ఐటీ కార్ప్ , ఫ్లై జోన్ ట్రాంపోలిన్ పార్క్, రామ్ ఇన్నోవేషన్స్ (రియల్ ఎస్టేట్) వంటి వ్యాపారాలను నడుపుతున్నారు. సినిమా రంగంలో రాఖీ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సినిమాలు నిర్మించారు.

### పిఠాపురం జనసేనలో మర్రెడ్డి శ్రీనివాసరావు మార్పు తప్పదా?

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తోన్న పిఠాపురం నియోజకవర్గంలో జనసేన ఇంచార్జ్ ఎవ్వరు అనేదానిపై పెద్ద డౌట్ వ్యక్తం అవుతోంది.. ఎందుకంటే పిఠాపురం జనసేన పార్టీ ఇంచార్జ్‌గా వ్యవహరిస్తోన్న మర్రెడ్డి శ్రీనివాసరావును ఆ బాధ్యతల నుంచి తప్పిస్తున్నారన్న ప్రచారం స్థానికంగా జోరుగా సాగడమే దీనికి ప్రధాన కారణంగా కనిపిస్తోంది.. స్థానికంగా ఆయనపై పార్టీలో ఉన్న అసంతృప్తే ఆయన పెద్దగా చురుగ్గా ఉండడం లేదన్న వాదన కూడా వినిపిస్తోంది.. అయితే ఆయనకు పార్టీ అధినేత నుంచి పుష్కలంగా ఆశీస్సులు ఉండడం, ఆయనపై అధిష్టానానికి సానుకూలత ఉండడంతో ఆయన ముందుండి పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.. అయితే గత కొంత కాలంగా ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్‌పై వస్తున్న పుకార్ల ఈనేపథ్యంలోనే ఇటీవల నియోజకవర్గంలో పర్యటించిన జనసేన ముఖ్యనేత, ఎమ్మెల్సీ హరిప్రసాద్ విలేకరులు అడిగిన ప్రశ్నకు షాకింగ్ సమాధానం ఇచ్చారు. పిఠాపురం నియోజకవర్గంలో జనసేన పార్టీలో ముందునుంచి అన్నీతామే వ్యవహరించిన వారిని పక్కన పెట్టారని, కొత్తగా వైసీపీలో నుంచి, ఇతర పార్టీల్లో నుంచి వచ్చిన వారిని పార్టీలో ప్రాముఖ్యత ఇస్తున్నారని ముందునుంచి కొంత మందిలో తీవ్ర అసంతృప్తి కనిపిస్తోంది. ఇది నియోజకవర్గంలో పలు సందర్భాల్లో బట్టబయల?ంది.. ఇది చేబ్రోలు సీతారామాలయంలోని జే గంట విషయంలో బయటపడింది. అయితే ఇటువంటి సందర్భాల్లో మంత్రి నాదెండ్ల మనోహర్, లేక ఎమ్మెల్సీ హరిప్రసాద్ ఇలా ఎవరో ఒక నేతలు వచ్చి సర్ది చెప్పడం పరిపాటిగా మారింది..ఇక్కడ విషయాలన్నీ జనసేనాని దృష్టికి వెళ్లడం లేదని, తమ గోడు ఎవ్వరికి చెప్పుకోవాలో తెలియడం లేదని చాలా మంది జనసేన పార్టీ నేతలే లోలోన మధనపడిన పరిస్థితులున్నాయని విశ్వసనీయంగా తెలుస్తోంది..దీనికి తోడు నియోజకవర్గ ఇంచార్జ్ స్థానికంగా లేకపోవడం, ఆయన ఏదైనా సమావేశాలుంటేనే హాజరయ్యే పరిస్థితి ఉండడం తమ ఇబ్బందులను ఎవ్వరికి చెప్పుకోవాలో అర్థంకాని పరిస్థితిని ఎదుర్కొంటున్నామని జనసేన నేతలు వాపోయిన పరిస్థితి కూడా కనిపించింది.. ఈనేపథ్యంలో జనసేన పార్టీ ఇంచార్జ్ మార్పు జరిగనుందా..? అందుకే నియోజకవర్గంలో ఈరకమైన వార్తలు హల్‌చల్ చేస్తున్నాయన్న గుసగుసలు వినిపిస్తున్నాయి.

## అమరావతికి హైస్పీడ్ కారిడార్..

# కోల్‌కతా–చెన్నై హైవేకి సమాంతరంగా నిర్మాణం

**విజయవాడ, లక్ష్యం న్యూస్**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రోడ్లు, మౌలిక వసతుల కల్పన, హైస్పీడ్ కారిడార్లపై ఫోకస్ చేసింది. ఎప్పటికప్పుడూ కేంద్ర ప్రభుత్వంతో వందే భారత్ రైళ్లు పెంచడం, బుల్లెట్ రైలు అవకాశాలపై చర్చలు జరుపుతూనే.. రాష్ట్రంలో వీలున్నచోట హైస్పీడ్ కారిడార్ల ఏర్పాటు కోసం కూటమి ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలో ఏపీకి మరో హైస్పీడ్ కారిడార్ రానుంది. కోల్‌కతా–చెన్నై జాతీయ రహదారి–16 ఏపీ మీదుగా వెళ్తుండగా.. దీనికి సమాంతరంగా ఒక కొత్త హైవే నిర్మించాలని కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ (మోర్త్) నిర్ణయం తీసుకుంది. పశ్చిమబెంగాల్‌లోని ఖరగ్‌పూర్ నుంచి ఏపీ మీదుగా తమిళనాడు రాజధాని చెన్నైకి గ్రీన్‌ఫీల్డ్ హైస్పీడ్ కారిడార్ నిర్మించేందుకు కేంద్రం సన్నాహాలు చేస్తోంది. ఈ ప్రాజెక్టు ఎలైన్‌మెంట్‌పై మోర్త్ ఇప్పటికే కసరత్తు మొదలుపెట్టింది. ఇందుకోసం సలహా సంస్థను ఎంపికచేసి, హైవే ఎలా నిర్మించాలనే దానిపై అధ్యయనం చేయించనుంది. ఇప్పటికే కోల్‌కతా–చెన్నై హైవేలో భాగంగా కత్తిపూడి–కాకినాడ నుంచి ఒంగోలు వరకు జాతీయ రహదారి 216 ఉంది. కేంద్రం తాజాగా కోల్‌కత్తా నుంచి చెన్నై మధ్య హైస్పీడ్ కారిడార్ ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుంది. ఈ కొత్త హైవే విశాఖపట్నం సిటీకి సమీపం నుంచి వెళ్లుంది. విజయవాడ సమీపంలో అమరావతి ఔటర్ రింగ్ రోడ్‌తో హైస్పీడ్ కారిడార్ కలపనున్నారు. తద్వారా గుంటూరు అవతల అదే ఔటర్ రింగ్ రోడ్ నుంచి మిగిలిన భాగం కొనసాగుతుంది. ఆ మార్గాన్ని చెన్నై వరకు నిర్మించకపోయినా, ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు మధ్య కోల్‌కతా–చెన్నై హైవేలో కలపాలని మోర్త్ ప్లాన్ చేసింది. దీన్ని పూర్తి స్థాయిలో చెన్నై వరకు కొనసాగిస్తేనే గ్రీన్‌ఫీల్డ్‌తో పాటు, యాక్సెస్ కంట్రోల్ హైవే నిర్మాణం జరుగుతుందని భావిస్తున్నారు. ప్రస్తుత కోల్‌కతా–చెన్నై హైవే మీద వాహనాల రద్దీ అధికంగా ఉంది. రోజురోజుకూ విపరీతంగా రద్దీ పెరుగుతుండటంతో ఈ హైవే అవసరం ఉంది. కానీ పూర్తి మార్గంలో ఆరు వరుసలు నిర్మించ లేదు. కొన్ని ప్రాంతాల్లో 4 లేన్లు మాత్రమే ఉన్నాయి. దాంతో వాహనాలు వేగంగా వెళ్లే అవకాశం లేదు. ఈ కారణంతో కోల్‌కతా– చెన్నై హైవేకి సమాంతరంగా మరొక హైస్పీడ్ కారిడార్ నిర్మాణం పూర్తయితే వాహనదారులకు భారీ ఊరట కలుగుతుంది. ఈ హైవే కొత్త ప్రాంతాల మీదుగా వెళ్లడంతో అవి అభివృద్ధి చెందేందుకు అవకాశాలుంటాయి. అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు 7 హైవేల మీదుగా వెళ్తుంది కనుక అభివృద్ధి జరిగేందుకు వీలుంటుంది. హైస్పీడ్ కారిడార్ అందుబాటులోకి వస్తే ఉత్తర, తూర్పు భారత్.. దక్షిణాది రాష్ట్రాలను అనుసంధానం చేస్తుందని మోర్త్ భావిస్తోంది. విజయవాడ, అమరావతి చుట్టు పక్కల ప్రాంతాలతో పాటు హైస్పీడ్ కారిడార్ వెళ్లే సమీపం ప్రాంతాల్లోనూ అభివృద్ధి జరుగుతుంది. కొత్త కంపెనీలు, పరిశ్రమలు వస్తాయి. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం అమరావతికి మరింత ప్రయోజనం చేకూర్చుతుంది. నెల రోజుల్లో ఈ హైస్పీడ్ కారిడార్‌పై స్పష్టత రానుంది. మోర్త్ ఉన్నతాధికారులు ప్రాజెక్టు ఎలైన్‌మెంట్ల తయారీని పరిశీలిస్తున్నారు. ఎలైన్‌మెంట్ మీద కసరత్తు పూర్తయితే ఖరగ్‌పూర్– చెన్నై హైస్పీడ్ కారిడార్ వెళ్లే రాష్ట్రాల ప్రభుత్వాలతో సమావేశమై, వారి పర్మిషన్, అభ్యంతరాలు స్వీకరించి తుది ఎలైన్‌మెంట్‌ను ఖరారు చేయనున్నారు. ప్రాజెక్టు వ్యయం, భూసేకరణ కీలకం కానున్నాయి.

# వైసీపీ యూ టర్న్



**గుంటూరు, లక్ష్యం న్యూస్**

ఆంధ్రప్రదేశ్ లో వచ్చే ఏడాది స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. అయితే వైసీపీ ఈ ఎన్నికల్లో పోటీ చేయాలని జగన్ దాదాపుగా నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయకపోతే తప్పుడు సంకేతాలు వెళతాయని, నేతలు కూడా గ్రామ, పట్టణ స్థాయిలో డీలా పడే అవకాశముందని జగన్ భావిస్తున్నారు. గెలుపోటములతో సంబంధం లేకుండా పోటీకి దిగితే ఖచ్చితంగా పార్టీ ఎదుగుదలకు అది కారణమవుతుందని వైఎస్ జగన్ భావిస్తున్నారు. అందుకే ఇటీవల జరిగిన నేతల సమావేశంలో బూత్ లెవెల్ కమిటీలు వేయాలని జగన్ ఆదేశించారు. బూత్ లెవెల్ కమిటీల నుంచి పార్టీని బలోపేతం చేసుకుని స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలన్న యోచనలోనే జగన్ ఉన్నారని తెలిసింది. పులివెందుల ఎంపీటీసీ ఉప ఎన్నిక చూసిన తర్వాత కొందరు నేతలు స్థానిక సంస్థల ఎన్నికలకు దూరంగా ఉండాలని జగన్ ఎదుట ప్రతిపాదన పెట్టారు. అయితే జగన్ మాత్రం ఇందుకు అంగీకరించలేదు. ఓటమికి భయపడి ఎన్నికల్లో పోటీ చేయకపోవడం కార్యకర్తల్లోనూ, గ్రామీణ నాయకత్వంలోనూ అసహనం ఏర్పడుతుందని జగన్ అంచనా వేశారు. స్థానిక సంస్థల్లో పోటీ చేయడం వల్ల రెండు ఉపయోగాలుంటాయని జగన్ అంచనా వేస్తున్నారు. ఎన్నికల్లో పోటీ చేయడం వల్ల క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం అవుతుంది. రెండు గ్రామ స్థాయిలో అధికార, విపక్ష వర్గాలుగా విడిపోయి వచ్చే ఎన్నికలకు తమకు అడ్వాంటేజీగా మారుతుందని జగన్ అంచనా వేస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో తలపడాల్సిందేనని జగన్ నేతలకు ఇప్పటికే సూత్రప్రాయంగా చెప్పారని తెలిసింది. నియోజకవర్గ ఇన్ ఛార్జులు కూడా తమ ప్రాంత పరిధిలోని పార్టీకి నమ్మకమైన నేతలకు, కార్యకర్తలకు పోటీ చేసే అవకాశం కల్పించాలని కూడా జగన్ ఆదేశాలు ఇచ్చినట్లు సమాచారం. వచ్చే ఏడాది మొదట్లోనే స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. అసలు పార్టీ పరిస్థితి గ్రామీణ ప్రాంతాల్లోనూ, పట్టణ ప్రాంతాల్లో అంచనా వేసుకోవడానికి కూడా ఈ ఎన్నికలు ఉపయోగపడతాయని జగన్ భావిస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు వచ్చే లోపు జిల్లా, నియోజకవర్గ, బూత్ లెవెల్ కమిటీలను ఏర్పాటు చేసే పనిలో ఉండాలని నేతలకు జగన్ ఆదేశించారట. ఈ ఎన్నికల తర్వాత పార్టీ ఏ కార్యక్రమం చేపట్టినా వెంటనే దానికి స్పందన భారీగా వచ్చే అవకాశముందన్న అంచనాల్లో వైసీపీ అధినేత జగన్ ఉన్నారు.

# 100 రూపాయలతో రిజిస్ట్రేషన్

**కాకినాడ లక్ష్యం న్యూస్**

ఏపీలో కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వారసత్వ భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియను మరింత సులభతరం చేసింది. అక్టోబర్ నుంచి గ్రామ సచివాలయాల్లోనే రిజిస్ట్రేషన్ చేసుకునేలా నిర్ణయం తీసుకుంది. పది లక్షల రూపాయల విలువ కలిగిన భూములకు 100 రూపాయలతో రిజిస్ట్రేషన్ చేసుకునే వేసులుబాటు కల్పించింది. అంతకుమించి అయితే వేయి రూపాయల రుసుము తీసుకోనుంది. గ్రామ సచివాలయాల్లోనే ఈ రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగనుంది. దీని ద్వారా ప్రజలకు మరింత సులువైన సేవలు అందించినట్టు అవుతుంది. దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న వారికి ఇది నిజంగా ఆనందించదగ్గ విషయమే.ప్రస్తుతం రాష్ట్రంలో భూమి కలిగిన పట్టాదారుల్లో లక్షలాదిమంది జీవించలేరు. కానీ వారి పేర్లతో ఇప్పటికీ పట్టాలు కొనసాగుతున్నాయి. ఇది భూ హక్కుదారులకు ఇబ్బందికరమే. వెబ్ లాండ్ రికార్డుల ప్రకారం రాష్ట్రంలో 85, 41,002 మంది పట్టాదారులు ఉన్నారు. వారిలో 3,91,405 మంది ఇప్పటికే మరణించారు. అంటే మొత్తం పట్టాదారుల్లో 4.58 శాతం మంది జీవించలేరు అన్నమాట. ఈ భూములు వారసుల స్వాధీనంలోనే ఉన్నా వారి పేర్లతో బదిలీ కాకపోవడంతో ఇబ్బందికర పరిస్థితులు ఎదురవుతున్నాయి. దీనిపై పెద్ద ఎత్తున ఫిర్యాదులు రావడంతో రాష్ట్ర ప్రభుత్వం స్పందించింది. భూ బదలాయింపులకు గాను తక్కువ రుసుముతో గ్రామ సచివాలయాల్లోనే రిజిస్ట్రేషన్ జరిగేలా చర్యలు చేపట్టింది. అక్టోబర్ నుంచి ఈ కొత్త విధానం అమలు కానుంది.వారసత్వ భూములను రిజిస్ట్రేషన్ చేయించుకోవాలంటే ఒక శాతం స్టాంప్ రుసుము చెల్లించాలి. దశాబ్దాలుగా తమ వద్ద ఉన్న భూములను మళ్లీ రుసుము కట్టాలన్న ఆవశ్యకత ఏంటని రైతులు ప్రశ్నిస్తున్నారు. అయితే అంత మొత్తంలో భరించలేని వారు ఉన్నారు. కుటుంబ సభ్యుల మధ్య వాటాల సమస్యలు తేలక పోవడం వల్ల రిజిస్ట్రేషన్లు ముందుకు సాగలేదు. భూమి బదలాయింపు కాకపోవడంతో చాలామందికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు దక్కడం లేదు. రైతు భరోసా వంటివి వర్తింపు కావడం లేదు. బ్యాంకు రుణాలు లభించడం లేదు. అవసరానికి భూమి విక్రయించేందుకు అవకాశం లేకుండా పోతోంది. అందుకే సీఎం చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ విధానం అమలయితే రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మందికి ప్రయోజనం కలగనుంది.అయితే సచివాలయాల్లో వారసత్వ ఆస్తుల రిజిస్ట్రేషన్కు అవకాశం కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. కానీ అక్కడ సిబ్బందికి శిక్షణ, కంప్యూటర్లు,

# గ్రామాల్లో ఎన్నికల సందడి

**హైదరాబాద్, లక్ష్యం న్యూస్**

ప్రాదేశిక ఎన్నికలు మహబూబా బాద్ జిల్లాలో రెండు దశల్లో నిర్వహించడానికి అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలతో గ్రా మాల్లో స్థానిక ఎన్నికల సందడి నెలకొంది. మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా 18 జెడ్పిటిసి స్థానాలు, 193 ఎంపీటీసీ స్థానాలకు రెండు దశల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికలు నిర్వహి స్తున్న నేపథ్యంలో జిల్లాలో ఉన్న అధికారులు, పోలీసు బందోబస్తు, ఇతర అవస రాల ప్రాతిపదికన నేపథ్యంలో రెండు విడుదల ఎన్నికలు నిర్వహించడానికి అధికారులు ఏర్పాట్లు చేశారు. మొదటి విడతలు 9 జడ్పిటిసి స్థానాలు, వాటి పరిధిలో ఉన్న 104 ఎంపీటీసీ స్థానాలకు, రెండవ విడత 9 జడ్పిటిసి స్థానాలు, వాటి పరిధిలో ఉన్న 89 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించడానికి చర్యలు చేపట్టారు.రెండు విడతల్లో జరిగే ఎన్నికలకు బందోబస్తు, సమస్యాత్మక ప్రాంతాల గుర్తింపు పూర్తి చేశారు. 18 జెడ్పిటిసి స్థానాలు, 193 ఎంపీటీసీ స్థానాలకు 1,066 పోలింగ్ కేంద్రాలను ఇప్పటికే ఖరారు చేశారు. మొత్తం 5,56,780 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించాల్సి ఉండగా, 24 మంది రిటర్నింగ్ అధికారులను, 22 మంది అసిస్టెంట్ రిటర్న్ అధికారులను నియమించారు.అలాగే 1,279 మంది పోలింగ్ అధికారులను, 5,858 పోలింగ్ సిబ్బందిని నియమించారు. నామినేషన్ల స్వీకరణకు క్లస్టర్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. 142 మంది ఆర్వో, ఏఆర్వోలను నియమించారు. 12 మంది జిల్లాస్థాయి అధికారులను నోడల్ అధికారులుగా నియమించి వివిధ విభాగాల పర్యవేక్షణ బాధ్యతలను అప్పగించారు. మొదటి ఎన్నికలు జరిగే మండలాలుబయ్యారం, చిన్న గూడూరు, దంతాలపల్లి, గార్ల, గూడూరు, మహబూబాబాద్, నరసింహాలపేట, పెద్ద వంగర, తొర్రూరు ఉన్నాయి. అక్టోబర్ 10 నుండి నామినేషన్ల స్వీకరణ, 23వ తేదీన ఉదయం 7 నుండి సాయంత్రం 5 వరకు పోలింగ్ నిర్వహిస్తారు.రెండో దశ ఎన్నికలు జరిగే మండలాలుడోర్నకల్, గంగారం, ఇనుగుర్తి, కేసముద్రం, కొత్తగూడ, కురవి, మరిపెడ, నెల్లికుదురు, సిరోలు మండలాలు. అక్టోబర్ 13 నుండి నామినేషన్ల స్వీకరణ, 27వ తేదీ ఉదయం 7 నుండి సాయంత్రం 5 వరకు పోలింగ్ నిర్వహిస్తారు.ఎన్నికలు నిర్వహిస్తారా? స్థానిక పోరుకు ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసినప్పటికీ ఎన్నికలు జరుగుతాయా లేదా అన్న అనుమానాలు సర్వత్ర వ్యక్తం అవుతున్నాయి. రిజర్వేషన్ల అమలులో న్యాయపరమైన చిక్కులు తొలగిపోతాయా, ఎన్నికలు నిర్వహిస్తారా లేదా అన్న అంశం ఈనెల 8న స్పష్టమయ్యే అవకాశాలు ఉన్నాయని, ఆ తరువాతే పోటీ వ్యవహారం చూద్దామని ఆలోచనలో వివిధ పార్టీల నాయకులు ఉన్నట్లు ప్రచారం సాగుతోంది.అయితే మరోవైపు ఇప్పటికే ప్రకటించిన రిజర్వేషన్ల ప్రకారం జడ్పిటిసి, ఎంపీటీసీ స్థానాలకు పోటీ చేయడానికి చాలామంది నేతలు సన్నాహాలు ప్రారంభించారు. అయితే చాలా చోట్ల తమకు అనుకూలంగా పోటీ చేయడానికి రిజర్వేషన్లు అనుకూలించకపోవడంతో నిరాశకు లోనవుతున్నారు.బీసీలకు పెద్దపీట

మహబూబాబాద్ జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కొత్తగా ప్రవేశపెట్టిన 42 శాతం బీసీల రిజర్వేషన్ల వల్ల ఈసారి జడ్పిటిసి, ఎంపీపీ స్థానాల్లో బీసీలకు పెద్దపీట లభించింది. 2019లో 16 ఎంపీపీ, 16 జెడ్పిటిసి స్థానాలు ఉండగా బీసీలకు ఎంపీపీ స్థానాల్లో ఒక్కటి కూడా కేటాయించలేదు.ఇప్పుడు జరగబోయే ఎన్నికల్లో ఆరు స్థానాలు కేటాయించారు. అలాగే 2019లో జరిగిన జెడ్పిటిసి ఎన్నికల్లో బీసీలకు ఒక్క స్థానం కూడా కేటాయించకపోగా ఇప్పుడు ఏడు స్థానాలను కేటాయించడంతో బిసి వర్గాల్లో హర్షం వ్యక్తం అవుతోంది.

# 20 ఏళ్లుగా ఆ గ్రామ ఉప సర్పంచే

**ఖమ్మం లక్ష్యం న్యూస్**

తెలంగాణ రాష్ట్రంలోని పలు షెడ్యూల్డ్ ఏరియాల్లో రిజర్వేషన్ల సమస్య కారణంగా గ్రామ సర్పంచ్ పదవులు ఖాళీగా ఉంటున్నాయి. ఖమ్మం జిల్లాలోని నూకలంపాడులో ఎస్టీలకు సర్పంచ్ స్థానం కేటాయించినా.. గ్రామంలో ఒక్క ఎస్టీ ఓటరు కూడా లేరు. దీనివల్ల గత నాలుగు టర్మ్‌లుగా ఉపసర్పంచ్‌కే సర్పంచ్ అధికారాలు అప్పగిస్తున్నారు. అదేవిధంగా నాగర్‌కర్నూల్ జిల్లాలోని అమ్రాబాద్ మండలంలో నాలుగు గ్రామాల్లో ఎస్టీ మహిళలకు రిజర్వ్ చేయగా, అభ్యర్థులు కరువయ్యారు. దీంతో ఈ గ్రామాల్లో అభివృద్ధి పనులు ఆగిపోయి, ప్రత్యేకాధికారి పాలన కొనసాగుతోంది.తెలంగాణ రాష్ట్రంలోని పలు షెడ్యూల్డ్ ఏరియాల్లో స్థానిక సంస్థల ఎన్నికలు విచిత్రమైన పరిస్థితులను సృష్టిస్తున్నాయి. రిజర్వేషన్లు కేటాయింపులో ఉన్న లోపాల కారణంగా కొన్ని గ్రామాలలో సర్పంచ్ పదవి ఖాళీగా ఉండిపోతోంది, ఫలితంగా ఆయా ప్రాంతాల అభివృద్ధి కుంటుపడుతోంది.ఖమ్మం జిల్లాలో విచిత్ర పరిస్థిత.. ఖమ్మం జిల్లా, ఏన్కూరు మండలం పరిధిలోని నూకలంపాడు గ్రామ పంచాయతీలో ఈ విచిత్రమైన పరిస్థితి దశాబ్దాలుగా కొనసాగుతోంది. మొత్తం 1,063 మంది ఓటర్లు ఉన్న ఈ గ్రామ పంచాయతీని షెడ్యూల్డ్ ఏరియాగా ప్రకటించారు. దీని ప్రకారం సర్పంచ్ స్థానంతో పాటు, మొత్తం ఎనిమిది వార్డుల్లో నాలుగు ఎస్టీలకు రిజర్వ్ చేశారు.దురదృష్టవశాత్తు నూకలంపాడు పల్లెలో ఒక్క ఎస్టీ ఓటరు కూడా లేరు. దీని కారణంగా 2004 నుంచి ఇప్పటివరకు సర్పంచ్ పదవితో పాటు ఎస్టీలకు కేటాయించిన నాలుగు వార్డులు ఖాళీగా ఉంటున్నాయి. గత నాలుగు టర్మ్‌ల ఎన్నికల్లోనూ ఇదే పరిస్థితి పునరావృతమైంది. ఈ క్రమంలో.. ఎన్నికలు జరిగిన జనరల్ వార్డుల్లో గెలిచిన సభ్యులలో ఒకరిని ఉపసర్పంచ్‌గా ఎన్నుకొని, ఆ ఉపసర్పంచ్‌కే సర్పంచ్ అధికారాలు అప్పగిస్తున్నారు. రాబోయే ఎన్నికల్లో కూడా ఇదే పద్ధతి కొనసాగనుంది.నాగర్‌కర్నూల్ జిల్లాలోని అమ్రాబాద్ మండలంలో కూడా పరిస్థితి ఇందుకు తగిన విధంగానే ఉంది. ఈ మండలంలోని కల్ములోనిపల్లి, ప్రశాంత్‌నగర్, వంగురోనిపల్లి, కుమ్మరోనిపల్లి అనే నాలుగు గ్రామ పంచాయతీల సర్పంచ్ స్థానాలను ఎస్టీ మహిళలకు రిజర్వ్ చేశారు. ఈ నాలుగు గ్రామాలలోనూ ఎస్టీ కుటుంబాలు లేకపోవడంతో, సర్పంచ్ అభ్యర్థులే కరువయ్యారు. గత ఎన్నికల్లోనూ ఇలాగే జరిగింది, ఫలితంగా ఐదేళ్లపాటు ఈ పల్లెలలో ప్రత్యేకాధికారి పాలనే కొనసాగింది. ఈసారైనా రిజర్వేషన్లు మారుతాయని ఆశించిన గ్రామస్తులకు మళ్లీ నిరాశే ఎదురైంది.

గ్రామాల అభివృద్ధికి ఆటంకం..

సర్పంచ్ ఎన్నికలు జరగకపోవడం వల్ల ఈ గ్రామాల్లో అభివృద్ధి పనులు పూర్తిగా నిలిచిపోతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజాప్రతినిధి లేకపోవడంతో ప్రభుత్వ నిధులు వినియోగించుకోలేని పరిస్థితి నెలకొంది. ఖమ్మం జిల్లాలోని రఘునాథపాలెం మండలంలో కూడా ఎన్.వి. బంజర (బీసీ మహిళ), రాములుతండా (బీసీ జనరల్) గ్రామాల్లో బీసీ ఓటర్లు లేకపోవడంతో, అక్కడ కూడా వార్డు సభ్యుల్లో ఒకరిని ఉపసర్పంచ్‌గా నియమించి, సర్పంచ్ బాధ్యతలను అప్పగించనున్నారు. స్థానిక అధికార యంత్రాంగం స్పందించి.. ఆయా ప్రాంతాల్లోని సామాజిక వర్గాల జనాభా ప్రకారం రిజర్వేషన్లను మార్పు చేయాలని

# సిండికేట్ గా వైన్స్ మాఫియా

**నిజామాబాద్, లక్ష్యం న్యూస్**

కొత్త వైన్ షాపుల ఏర్పాటుకు సర్కారు పచ్చ జెండా ఊపడంతో మద్యం వ్యాపారులు మద్యం దుకాణాలను దక్కించుకునేందుకు మళ్లీ రెడీ అవుతున్నారు. మద్యం షాపులను దక్కించుకునేందుకు దరఖాస్తుల సమయంలోనే సిండికేట్ గా వైన్స్ మాఫియా ఏకమవుతున్నారు. మద్యం మాఫియా డాన్లు రంగ ప్రవేశం చేసి చక్రం తిప్పుతున్నారు.ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో మద్యం సిండికేట్ వ్యాపారులు తమ ఆర్థిక పరిపుష్టి, పలుకుబడిన ఉపయోగించి లిక్కర్ దందాను పెంపొందించుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ మేరకు మద్యం మాఫియా వైన్ వ్యాపారులతో కలిసి రహస్యంగా భేరసారాలు కుదుర్చుకునే పనిలో నిమగ్నమయ్యాయి. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల వ్యాప్తంగా కామారెడ్డి, నిజామా బాద్, బోధన్ ఆర్మూర్,ఎల్లారెడ్డి, బాన్సువాడ, జుక్కల్ ప్రాంతాల్లో నడుస్తున్న వైన్ వ్యాపారాలను బేరీజు వేసుకుంటున్నారు.గడిచిన దినాల్లో ఏ ప్రాంతాల్లో అధికంగా క్రయవిక్రయాలు జరిగాయన్న విషయాన్ని పరిగణంలోకి తీసుకొని ఆయా ప్రాంతాల లో ఉన్న వైన్ షాపులపై మాఫియా దృష్టి పెడుతున్నారు. లిక్కర్ అధికంగా అమ్ముడుపోయే షాపులను చేజిక్కించుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఆయా షాపులు రిజర్వేషన్ ప్రకారంగా ఉంటే బినామీ పేర్లపై కూడా టెండర్ వేసి సాహసం చేసేందుకు సిద్ధ మవుతున్నారు.ఉమ్మడి జిల్లాలో గతంలో2023-2025 సంవత్సరానికి గాను మద్యం వ్యాపారులకు అధిక లాభార్జన జరిగింది. తిరిగి ప్రభుత్వం టెండర్ల కాలం ముగియడంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కొత్త వైన్ షాపులకు నోటిఫికేషన్ విడుదల చేసింది.26 సెప్టెంబర్ 2025 నుండి అక్టోబర్ 18వ తేదీ 2025 వరకు దరఖాస్తులు స్వీకరణ ప్రక్రియను చేపడుతున్నారు. తదుపరి అక్టోబర్ 23వ తేదీన డ్రా పద్ధతిలో మద్యం దుకాణాలు కేటాయింపు జరిపేందుకు ఎక్సైజ్ శాఖ చర్యలు చేపట్టనున్నారు.కొత్త దుకాణాలకు 2025 డిసెంబర్ 1 నుండి 2027 నవంబర్ 30 వరకు లైసెన్స్ కాల పరిమితిగా నిర్ధారించారు. అయితే గడిచిన టెండర్లలో టెండర్లు వేసే ప్రతి వ్యక్తి రెండు లక్షల రూపాయలు మాత్రమే చెల్లించే విధంగా చర్యలు తీసుకున్నారు. ఈ దఫా ఒక్కొక్కరికి మూడు లక్షల రూపాయలు పెంచుతూ టెండర్ల ప్రక్రియను కొనసాగిస్తున్నారు. కొత్తగా మద్యం దుకాణాల టెండర్ కు మూడు లక్షలుకొత్త మద్యం దుకాణాలకు టెండర్లు వేసేందుకు ఉత్సాహాన్ని చూపే వ్యాపారులు ఒక్కో వైన్ షాప్ కోసం టెండర్ ఫీజు రూ.3 లక్షలు చెల్లించే విధంగా నిర్ణయం తీసుకున్నారు. అట్టి డబ్బు తిరిగి చెల్లించే అవకాశం ఉండదు. టెండర్ల ప్రక్రియ అనంతరం 2025 డిసెంబర్ 1 న గౌడ సామాజిక వర్గానికి 15 శాతం, ఎస్సీలకు 10 శాతం, ఎస్టీలకు ఐదు శాతం కింద మద్యం దుకాణాలు కేటాయించే విధంగా ఎక్సైజ్ శాఖ అధికారులు ఏర్పాట్లు చేశారు.ఈ దఫా జరిగే టెండర్లలో పోటీ దార్ల సంఖ్య పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. లిక్కర్ దందాల కొనసాగుతున్న వారే కాకుండా, ఇతరులు కూడా వైన్ షాప్ ల కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం కనిపిస్తోంది. తమ తమ ఏరియాలలో వైన్ షాపులను దక్కించుకునేందుకు ఇతర వ్యాపారాలకు చెందిన వ్యక్తులు కూడా టెండర్లు దాఖలు చేసేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు.లిక్కర్ దందాలో లాభాలు ఎక్కువగా రావడంతో వైన్ వ్యాపారంలో కొనసాగేందుకు ఉత్సాహపడుతున్నారు. ఈ మేరకు వైన్ దందాలో ఉన్నవారితో పోటీపడేందుకు సైతం సిద్ధపడుతున్నారు. 2023-25 సంవత్సరానికి గాను క్రితం జరిగిన టెండర్లలో నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా 3579 మంది వైన్ షాపుల కోసం దరఖాస్తు చేసుకున్నారు. 2025- 27 కు సంబంధించి జరిగే టెండర్లలో పోటీదారుల సంఖ్య ఇంత పెరిగే అవకాశాలు స్పష్టమవుతున్నాయి.దఫా 5000 వరకు టెండర్లు నమోదు కానున్నట్టు తెలుస్తోంది. నిజామాబాద్ జిల్లాలో 102 వైన్ షాపులు నడుస్తున్నాయి. వీరి ద్వారా మరో వెయ్యికి పైగా షాపులు అనధికారికంగా( బ్లాక్ షాపులు) కొనసాగుతున్నాయి. ఈసారి లిక్కర్ వ్యాపారులతో కలిసి దందా చేసిన బ్లాక్ షాప్ మద్యం వ్యాపారులు కూడా టెండర్లలో పాల్గొనేందుకు సిద్ధహస్తులవుతున్నారు.రిజర్వేషన్ షాపులపై దృష్టి..ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో లిక్కర్ మాఫియా రిజర్వేషన్ షాపులపై కూడా దృష్టి సారించింది. గౌడ్స్, ఎస్ టి, ఎస్ సి వర్గాలకు వచ్చే షాపులను కైవసం చేసుకునేందుకు ఆయా వర్గాలకు చెందిన నిరుపేద వ్యక్తులతో టెండర్లు వేయించే ప్రయత్నం చేస్తున్నారు. వారి పేరిట షాపులను దక్కించుకొని దందాను నడుపుకునే ప్లాన్ వేస్తు న్నారు.వారికి నయానో భయానో అప్పచెప్పి వారి పేరిట వైన్ షాపును పొంది లిక్కర్ దందాల కొనసాగేందుకు అనుకూలమైన వ్యక్తుల కోసం ఏర్పాట్లు చేస్తున్నారు. గత రెండు రోజులుగా మద్యం సిండికేట్ మాఫియా రహస్య సమావేశాలు జరుగుతున్నట్లు సమాచారం. ప్రధానంగా ఎక్కువగా లిక్కర్ అమ్ముడుపోయే అడ్డాలపైనే దృష్టి పెడుతున్నారు. ఆ షాపులపై ఐదు నుండి 10 వరకు వేసేందుకు సైతం రంగం సిద్ధం చేస్తున్నారు.నిరుద్యోగులు సైతనీ..మద్యం సిండికేట్ మాఫియా నిరుద్యోగ యువకుల పేర్లతో టెండర్లలో భాగస్వాములను చేసే వాతావరణం కనిపిస్తోంది. వారి పేరిట కూడా షాపులను చేజిక్కించుకొని దందాను పెంపొందించుకునే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు వారిపై కూడా ఒకటికి మించి ఐదు వరకు టెండర్ ఫారాలను వేసేందుకు తగిన పైకాన్ని సిద్ధం చేసుకుంటున్నారు.ఉమ్మడి నిజామాబాద్,కామారెడ్డి జిల్లాలో ఈసారి జరిగే మద్యం టెండర్లలో మద్యం సిండికేట్ మాఫియా డాన్లు తమ ఉనికిని చాటుకొని పెద్ద మొత్తంలో షాపులను దక్కించుకోవడమే కాకుండా అధిక లాభాలను గడించేం దుకు ఉన్న అవకాశాలు అన్నింటిని వాడుకునేలా కసరత్తు చేస్తున్నారు. ఎక్సైజ్ అధికా రులు సైతం లిక్కర్ మాఫియా కు ఎక్కడెక్కడ ఏ షాపులు దక్కించుకుంటే లాభాలు అర్జించవచ్చు అని విషయాలను అందజేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.టెండర్ల ప్రక్రియలో ఎలాంటి మెలుకువలు పాటించా లో కూడా ఎక్సైజ్ అధికారులు తగు సూచనలు ఇస్తున్నట్లు సమాచారం. మరి ఈసారి లిక్కర్ టెండర్లు మాఫియా చేతుల్లోకి వెళ్ళిపోతాయా... కొత్తవారికి దక్కుతాయా.. లే దో. వేచి చూడాల్సిందే..

# ఈ కామర్స్ సంస్థలపై నిఘా

**ముంబై, లక్ష్యం న్యూస్**

ప్రభుత్వం ఇప్పుడు షాంపూ, పప్పులు, వెన్న, టూత్‌పేస్ట్ వంటి రోజువారీ వస్తువుల ధరలను నిశితంగా పరిశీలిస్తోంది. దీని కోసం, ఇ-కామర్స్ ప్లాట్‌ఫారమ్‌లను కూడా పరిశీలన పరిధిలోకి తీసుకువచ్చారు. ఊూ రేట్లలో కోత ప్రయోజనం వినియోగదారులకు పూర్తిగా, సరిగ్గా చేరేలా చూడడమే దీని లక్ష్యం.ఇటీవల అమలు చేసిన ఊూ కోత తర్వాత, దాదాపు 99% రోజువారీ వస్తువుల ధరలు తగ్గాలి. కొన్ని ఇ-కామర్స్ కంపెనీలు వినియోగదారులకు పూర్తి ప్రయోజనం చేకూర్చడం లేదని ఫిర్యాదులు వచ్చాయి. ప్రభుత్వం అనధికారికంగా అనేక ఇ-కామర్స్ ఆపరేటర్లకు ధరలలో పారదర్శకతను తీసుకురావాలని హెచ్చరించింది.ఆర్థికమంత్రిత్వ శాఖ సెంట్రల్ ఊూ అధికారులను 54 సాధారణ వస్తువుల ధరలపై నెలవారీ నివేదికలను సమర్పించాలని ఆదేశించింది. మొదటి నివేదికను మంగళవారం నాటికి సెంట్రల్ ఇన్‌డైరెక్ట్ టాక్సెస్ అండ్ కస్టమ్స్ బోర్డ్)కి సమర్పించాల్సి ఉంది. జాబితా చేసిన వస్తువులలో షాంపూ, టూత్‌పేస్ట్, వెన్న, టొమాటో కెచప్, జామ్, ఐస్‌క్రీం, ఏసీ , టీవీ, సిమెంట్, డయాగ్నస్టిక్ కిట్‌లు, థర్మామీటర్లు, క్రేయాన్‌లు మొదలైనవి ఉన్నాయి.అనేక ఇ-కామర్స్ ప్లాట్‌ఫారమ్‌లు ఊూ కోత తర్వాత ధరలలోని వ్యత్యాసాలను "సాంకేతిక లోపం" అని పేర్కొన్నాయి.

# సినిమా హబ్‌లో మల్టీప్లెక్స్‌ల హడావిడి..

**హైదరాబాద్, లక్ష్యం న్యూస్**

ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లో సినిమా లవర్స్‌కు శుభవార్త. దశాబ్దాలుగా సింగిల్ స్క్రీన్‌లకు కేంద్రమైన ఈ ప్రాంతంలో ఇప్పుడు రెండు అత్యాధునిక మల్టీప్లెక్స్‌లు రాబోతున్నాయి. ఓడియన్ మల్టీప్లెక్స్ (8 స్క్రీన్‌లు) అక్టోబర్ 24, 2025న.. ఆ తర్వాత సంక్రాంతి 2026కి ఏఎంబీ క్లాసిక్ (7 స్క్రీన్‌లు) ప్రారంభమవుతాయి. మహేష్ బాబు భాగస్వామ్యంతో వస్తున్న ఏఎంబీ క్లాసిక్, సుదర్శన్ థియేటర్ స్థానంలో రూపుదిద్దుకుంది. ఈ కొత్త మల్టీప్లెక్స్‌లతో ఆర్టీసీ క్రాస్‌రోడ్స్ ఇక 25 స్క్రీన్‌ల వినోద కేంద్రంగా మారుతుంది.మూవీ లవర్స్ కు ఇది శుభవార్త అనే చెప్పాలి. తెలుగు సినిమాకు ఎప్పుడూ గుండెకాయ లాంటి ఆర్టీసీ క్రాస్‌రోడ్స్ ప్రాంతం ఇప్పుడు కొత్తరూపు సంతరించుకుంటోంది. దశాబ్దాలుగా ఎన్నో బాక్సాఫీస్ రికార్డులకు వేదికైన ఈ ప్రాంతంలో.. మొన్నటి వరకు కేవలం పాత తరహా సింగిల్ స్క్రీన్ థియేటర్లు మాత్రమే ఉండేవి. కానీ.. ఇప్పుడు ఆ సంస్కృతి పూర్తిగా మారిపోతోంది. ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లో ఒకేసారి రెండు అత్యాధునిక మల్టీప్లెక్స్‌లు రాబోతున్నాయి.హైదరాబాద్‌లో సినిమా అంటే గుర్తొచ్చే సంధ్య, దేవి, సుదర్శన్ వంటి ఐకానిక్ థియేటర్లకు ఆర్టీసీ క్రాస్‌రోడ్స్ చాలా ప్రసిద్ధి చెందింది. ఈ ప్రాంతంలో సుమారు 18 థియేటర్లు ఉండేవి. వీకెండ్‌లో కొత్త సినిమాల సందడితో ఈ ప్రాంతమంతా కిటకిటలాడేది. ఇప్పుడు ఆ పాత జ్ఞాపకాలకు మల్టీప్లెక్స్ మెరుగులు దిద్దుతున్నారు.1. ఓడియన్ మల్టీప్లెక్స్ ప్రారంభంఒకప్పుడు ప్రసిద్ధి చెందిన ఓడియన్ సింగిల్ స్క్రీన్ థియేటర్ స్థానంలో.. ఇప్పుడు అత్యంత విలాసవంతమైన ఓడియన్ మల్టీప్లెక్స్ రూపుదిద్దుకుంది. ఇది అక్టోబర్ 24, 2025 న సినీ ప్రియుల కోసం తన తలుపులు తెరుస్తుంది. ఇందులో 8 స్క్రీన్‌లు ఉంటాయి. సినిమా చూసే అనుభవాన్ని పెంచడానికి అత్యాధునిక ప్రొజెక్షన్, సౌకర్యవంతమైన లగ్జరీ సీటింగ్‌ను ఏర్పాటు చేశారు. పార్కింగ్ ఇబ్బందులు లేకుండా మల్టీలెవల్ పార్కింగ్ సదుపాయం కల్పించారు. సినిమా హాల్‌తో పాటు, అందులోనే షాపింగ్ మాల్ కూడా ఉంది. దీంతో ప్రజలు ఒకేచోట సినిమాలు చూస్తూ, షాపింగ్ చేసుకునే అవకాశం లభిస్తుంది.2. సంక్రాంతికి ఏఎంబీ క్లాసిక్ ఓడియన్ ప్రారంభమైన వెంటనే.. సంక్రాంతి 2026 సందర్భంగా మరో భారీ మల్టీప్లెక్స్ రాబోతోంది. అదే.. ఏఎంబీ క్లాసిక్. ఇది పాత సుదర్శన్ 70ఓఓ థియేటర్ ఉన్న చోట నిర్మిస్తున్నారు. సూపర్‌స్టార్ మహేష్ బాబుకు హైదరాబాద్‌లో ఇది రెండవ మల్టీప్లెక్స్ వెంచర్ కావడం విశేషం. ఏఎంబీ క్లాసిక్‌లో మొత్తం 7 స్క్రీన్‌లు ఉంటాయి. ఈ మల్టీప్లెక్స్‌లో విడుదల కానున్న మొట్టమొదటి పెద్ద సినిమా 'ది రాజా సాబ్' అయ్యే అవకాశం ఉంది. పీవీఆర్, ఐనాక్స్ వంటి పెద్ద కంపెనీల పోటీని ఏఎంబీ క్లాసిక్ ఎలా ఎదుర్కొంటుందో అని సినీ అభిమానులు ఆసక్తిగా చూస్తున్నారు.ఈ రెండు మల్టీప్లెక్స్‌లు అందుబాటులోకి వస్తే.. ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని స్క్రీన్‌ల సంఖ్య 18 నుంచి 25కు పెరుగుతుంది. అయితే.. ఈ ప్రాంతంలోని కొంతమంది విద్యార్థులు, కోచింగ్ సెంటర్ల నిర్వాహకులు వీటి వల్ల ట్రాఫిక్ విపరీతంగా పెరిగే అవకాశం ఉందని.. ఇక్కడ భూమి ధరల పెరుగుదల వల్ల అద్దెలు ఎక్కువవుతాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మొత్తంమీద.. ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని ఈ మార్పు సినీ పరిశ్రమకు, ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని ఇవ్వనుంది.

# చార్మినార్ నీడలో గంజాయి బ్యాచ్ ఆగడాలు..

**హైదరాబాద్, లక్ష్యం న్యూస్**

హైదరాబాద్‌లో గంజాయి వినియోగం పెరిగిపోతోంది. ముఖ్యంగా పాతబస్తీ, చార్మినార్ ప్రాంతాల్లో దీని ప్రభావం తీవ్రమవుతోంది. ఈ ప్రాంతాలలో గంజాయి బ్యాచ్‌లు విచ్చలవిడిగా తిరుగుతూ అరాచకం సృష్టిస్తున్నారు. గంజా తాగి.. స్థానిక ప్రజలతో పాటు వ్యాపారులను బెదిరిస్తూ.. అన్యాయంగా డబ్బులు వసూలు చేస్తూ రెచ్చిపోతున్నారు.హైదరాబాద్‌లో గంజాయి వినియోగం పెరిగిపోతోంది. ముఖ్యంగా పాతబస్తీ, చార్మినార్ ప్రాంతాల్లో దీని ప్రభావం తీవ్రమవుతోంది. ఈ ప్రాంతాలలో గంజాయి బ్యాచ్‌లు విచ్చలవిడిగా తిరుగుతూ అరాచకం సృష్టిస్తున్నారు. స్థానిక ప్రజలతో పాటు వ్యాపారులను బెదిరిస్తూ.. అన్యాయంగా డబ్బులు వసూలు చేస్తూ.. రెచ్చిపోతున్నారు. ఈ బ్యాచ్‌లు తమకు మామూలు డబ్బులు ఇవ్వకపోతే దాడులు చేయడం, పదేపదే బెదిరించడం, రోజూ వచ్చి వసూళ్లకు పాల్పడటం సర్వసాధారణంగా మారింది. పాతబస్తీ, చార్మినార్ ప్రాంతాల్లో గంజాయి వినియోగం రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో అక్కడి ఫుట్‌పాత్ వ్యాపారులు, తోపుడు బండ్ల చిరు వ్యాపారులు.. ఈ గంజాయి బ్యాచ్‌ల ఆగడాలతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.రోజంతా కష్టపడి అమ్మితే వచ్చేది అంతంతమాత్రమే అని, దాన్ని కూడా గంజాయి బ్యాచ్ బెదిరించి లాక్కుంటున్నారని వ్యాపారులు వాపోతున్నారు. పోలీసులు స్పందించి రక్షించాలని కోరుతున్నారు. చార్మినార్ ప్రాంతం ప్రఖ్యాత పర్యాటక ప్రాంతం కావడంతో అక్కడికి వచ్చే పర్యాటకులు కూడా ఈ గంజాయి బ్యాచ్‌ల వేధింపులకు గురవుతున్నారు. వారి ఎదుటే రోడ్లపై గంజాయి బ్యాచ్‌లు రౌడీలుగా ప్రవర్తించడంతోపాటు.. పలు ప్రాంతాలను అడ్డాగా చేసుకుని.. వసూళ్ల కోసం గుంపులుగా కూర్చుంటున్నారు. దీంతో పర్యాటకులు భయంతో అక్కడ నిలబడలేకపోతున్నారు.ఇలాంటి వారితో చార్మినార్ పర్యాటక రంగం కూడా దెబ్బతింటోందన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఈ సంఘటనలు పర్యాటకులకు ఇబ్బంది కలిగించడమే కాకుండా చిరు వ్యాపారులకు కూడా నష్టం తెచ్చిపెడుతున్నాయి. ఇలాంటి ఘటనలు తరచూ జరగడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. స్థానిక పోలీసు అధికారులు, ప్రభుత్వ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. గంజాయి వినియోగాన్ని అరికట్టడంతో పాటు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలంటున్నారు.

# ఒకే దెబ్బకు రెండు...

## బీఆర్ఎస్ స్థానిక వ్యూహమిదే

**హైదరాబాద్, లక్ష్యం న్యూస్**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ తన సత్తాను చాటాలని యోచిస్తుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలను కైవసం చేసుకుని తమను తెలంగాణలో ఎవరూ తుడిచిపెట్టడానికి ప్రయత్నించలేరన్న బలమైన సంకేతాలను ఇవ్వనుంది. ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికలు పంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు జరగనున్నాయి. పంచాయతీ ఎన్నికలు పార్టీ గుర్తు లేకుండా జరుగుతాయి. అదే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు మాత్రం పార్టీ గుర్తుతోనే జరగనున్నాయి. దీంతో పల్లె, పట్టణ ప్రాంతాల్లో పార్టీ పరపతి ఏ మాత్రం తగ్గలేదని నిరూపించుకోవడానికి కేటీఆర్ సిద్ధమయ్యారు. పార్టీలో జరుగుతున్న పరిణామాలు కూడా ఫలితాలపై ప్రభావం చూపలేవన్నది జనానికి తెలియజేయాలని భావిస్తున్నారు. తన సోదరి కల్వకుంట్ల కవిత పార్టీ నేతలపై విమర్శలు చేయడంతో ఆమెను పార్టీ నుంచి సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. కవిత ప్రభావం ఈ ఎన్నికల్లో ఉండకుండా ఉండేలా చూసుకోవాలని నేతలకు కేటీఆర్ ఇప్పటికే దిశానిర్దేశం చేశారు. పార్టీ అధినేత కేసీఆర్ ఈ ఎన్నికల ప్రచారానికి దూరంగా ఉండనున్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అంతా తానే అయి లోకల్ ఎన్నికలను ఎదుర్కొనాలని నిర్ణయించారు. ఈ మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపిక దగ్గర నుంచి ప్రచారం వరకూ నేతలను సమన్వయం చేసుకుంటూ వెళతానని, పార్టీ కోసం గత రెండేళ్లుగా పార్టీ కోసం బాగా పనిచేస్తున్న వారికి స్థానిక సంస్థల ఎన్నికల్లో టిక్కెట్లు ఇవ్వాలని నేతలను ఆదేశించారు.మరొకవైపు కాంగ్రెస్ ప్రభుత్వం గత రెండేళ్లుగా అవలంబిస్తున్న తీరును ప్రజల్లోకి తీసుకెళ్లి బీఆర్ఎస్ కు అనుకూలంగా మారేలా నేతలు వ్యవహరించాలని కేటీఆర్ ఆదేశించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కంటే కొన్ని సీట్లు అత్యధికంగా గెలిచి ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకత ఏంటో చెప్పాలని కేటీఆర్ నేతలకు సూచించారు. తాను జిల్లాల వారీగా పర్యటిస్తానని, మరికొన్ని జిల్లాల్లో హరీశ్ రావు కూడా పర్యటించి ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారని చెప్పారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు చేసిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిన తీరుపై బాకీ కార్డును కేటీఆర్ విడుదల చేశారు. ఈ బాకీ కార్డు ప్రతి ఇంటికి చేరేలా చూడాలని కేటీఆర్ నిర్ణయించారు. స్థానిక సంస్థల ఎన్నికలతో ఇటు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అటు కవితను దెబ్బతీసి పార్టీ క్షేత్ర స్థాయిలో బలంగా ఉందన్న విషయాన్ని తెలియజెప్పేలా వ్యవహరించాలని కేటీఆర్ నేతలకు దిశానిర్దేశం చేశారు

Printed,Published and owned by CHALLA MADHUSUDHANA RAO,and Printed at VEERENDRA GRAPHICSD.NO.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001. Guntur Dist, A.P. and Published at D.No.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001, Guntur Dist, A.P. R.N.I. No. APTEL/2013/48712 Editor : CHALLA MADHUSUDHANA RAO